


పల్లవీ ఇంటర్నేషనల్
ఇద్దరూ ఇద్దరే
దర్శకత్వం
వి. మధుసూదనరావు
నిర్మాతలు
ఎస్. వెంకటరత్నం
కె. ముఖర్జీ
alparia
లక్ష్మీ ఫిలింస్

వ్యవస్థాపకులు

కీ॥ శే॥ వి. వి. రాఘవయ్యగారికి


స్మృత్యాంజలి



1928—1971

కాలం పరుగెత్తటం లేదు నిజానికి
కరిగి పోతోంది!
కాకపోతే,
మీరు మాకు దూరమై అప్పుడే అయిదేళ్ళు!
మిమ్మల్ని, మీ ఆశయాల్ని మరువము మేము
మీ క్రమశిక్షణా, కార్యదీక్షా, సహృదయతా,
మాకు ఆదర్శాలుగా నిలబడి
మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నాయి.

—స్టాఫ్ మెంబర్లు



బంగారు పతకం
రాజశ్రీ
నిర్మాతలు: మెర్ల నారాయణమూర్తి,
అల్లు అరవింద్ B.Sc.,
నవయుగ

జ్యోతి

ఏప్రిల్ 1976

సంపుటి 14
సంచిక 3

సచిత్ర మాసపత్రిక

సంస్థాపకులు
కీ శే వి వి రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
శ్రీమతి వి లీలావతి రాఘవయ్య

సహకార సంపాదకుడు వేమూరి సత్యనారాయణ

విషయసూచిక

ముఖచిత్రం అంజలీపిక్చర్స్ కంబైన్ మహాకవిక్షేత్రయ్య లో అక్కినేని నాగేశ్వరరావు
(కలర్ ట్రాన్స్‌పరెన్సీ 'తెలుగుతెర' సౌజన్యంతో)

జ్యోతి 40/1 మూసాసేట్ స్ట్రీట్ టి నగర్ మద్రాసు 600017

తొలిమాట

పాఠకులకు జ్యోతి ఉగాది శుభాకాంక్షలందిస్తోంది

కొత్త సంవత్సరం ప్రారంభమవుతున్న శుభ సమయంలో— ఈ సంచికతో ప్రారంభిస్తున్న కొత్త సీరియల్ సత్యం శివం సుందరం ను పాఠకులకు మా నూతన సంవత్సర కానుకగా అందిస్తున్నాము

సత్యం శివం సుందరం రచయిత్రి ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి గురించి మేమేదేనా చెప్పబోవడం అవివేకమే అవుతుంది అత్యంత ప్రసిద్ధిగాంచిన ఈ రచయిత్రి జ్యోతి పాఠకులకు అందిస్తున్న సత్యం శివం సుందరం గురించి మాత్రం రెండు మాటలు

ప్రేమ బహురూపిణి నిజమైన ప్రేమ ప్రతిఫలాన్ని కోరదు స్వార్థరాహిత్యమైన ప్రేమ దైవానికి ప్రతిరూపం ఆ ప్రేమైక హృదయం మూర్తిత్రయ నిలయం

వె. రాఘవయ్య

సౌకర్యాల ఎథులల చైతన్య ఎథుల

ఆంధ్రప్రదేశ్‌లో 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ఎంతో సమర్థవంతంగా, చురుగ్గా అమలు జరుగుతోంది నిత్యావసర వస్తువుల సేకరణ, వాటి పంపిణీ బాగా ఎక్కువయ్యాయి 1974-75లో మున్నెన్నడూ లేనంతగా 8 83 లక్షల టన్నుల ధాన్యం సేకరణ జరిగింది ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 19,200 చౌక ధరల దుకాణాలు వున్నాయి నిత్యావసర వస్తువుల ధరలు ఇప్పుడు అదుపులో ఉన్నాయి

భూసంస్కరణల చట్టం రాష్ట్రంలో పటిష్ఠంగా అమల్లో ఉంది బంజర్ల పంపిణీ క్రింద మొత్తం 18 లక్షల ఎకరాలు పంపిణీ అయ్యాయి ప్రభుత్వ స్థలాలను అక్రమంగా ఆక్రమించిన దాదాపు 80 వేలకు పైగా ఆక్రమణదారులను ఆ స్థలాలనుండి ప్రభుత్వం ఖాళీ చేయించింది

1975 ఏప్రిల్ 1వ తేదీనుంచి తెలంగాణా ప్రాంతంలో హైదరాబాదు కౌలుదార్ల రక్షణ చట్టం, వ్యవసాయ భూముల చట్టం క్రింద 81,872 మంది కౌలుదార్లకు రక్షణ కల్పించి, 3,99,2 ఎకరాలపై వారికి యాజమాన్యపు హక్కును బదలాయింపు చేయడం జరిగింది

స్వంత ఇళ్లు లేని బలహీన వర్గాలవారికి ఇళ్ల నిర్మించుకునేందుకు ఒక్కొక్క కుటుంబానికి పల్లపు భూముల్లో అయితే 3 సెంట్లు మించకుండానూ, మెట్టభూముల్లో అయితే 5 సెంట్లు మించకుండానూ ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేస్తోంది సుమారు రూ 10 కోట్ల విలువ మేరకు స్థలాలను సేకరించి 3 లక్షల కుటుంబాలకు పంపిణీ చేయాలని ప్రభుత్వ సంకల్పం ఇప్పటికే 2 70 లక్షల పట్టాలు పంపిణీ అయ్యాయి

భూవసతి లేని వ్యవసాయ కూలీలు ప్రైవేటు స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నట్టయితే, వారికి ఆ ఇళ్ల స్థలాలపై యాజమాన్యపు హక్కు కల్పిస్తూ ప్రభుత్వం ఒక ఆర్డినెన్సు జారీ చేసింది

గ్రామీణ ఋణాలపై మారిటోరియం విధించబడింది దీనికి ప్రత్యామ్నాయంగా పరపతి సౌకర్యం కల్పించే ఉద్దేశంతో సహకార పరపతి విధానాన్ని ప్రభుత్వం పటిష్ఠవంతం చేసింది గత ఏడాది ఖరీఫ్ పంట కాలంలో రూ 35 కోట్లు మాత్రమే తక్కువ కాల వ్యవధి ఋణాలక్రింద పంపిణీ చేయగా ఈ ఏడాది ఖరీఫ్ పంటకాలంలో రూ 52 కోట్లు పంపిణీ అయ్యాయి

1975 ఏప్రిల్ 1 నుంచి సన్నకారు రైతులకు, అంతగా లాభసాటికాని వ్యవసాయం గల రైతులకు వ్యవసాయ పనులకోసం మొత్తం 4,10,582 మందికి రూ 38 కోట్లూ, పాడిపశువులు, గొర్రెలు మొదలైనవాటి కోసం మొత్తం 36,220 మందికి రూ 5 కోట్లూ పంపిణీ చేశారు

చిన్నచిన్న వృత్తి పనివారు 35,374 మందికి స్వయం ఉపాధి పథకాలను చేపట్టే నిమిత్తం రూ 5 కోట్లు ఋణాలు పంపిణీ చేశారు

1975 డిసెంబరులో వ్యవసాయదారుల కనీస వేతనాలను ప్రభుత్వం హెచ్చించింది ఈ హెచ్చింపు ఆడ, మగ కూలీలు ఇద్దరికీ సమానంగా వర్తిస్తుంది

డైరెకర్, సమాచార పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

FREE! ఉచితం.

పాప క్షమాపణ ఉచితం

ఒకనాడు ఒక పేదపిల్ల రాణిగారి పూలతోటలోనికి ధైర్యముగా అడుగుపెట్టి తోటమాలితో డబ్బు తీసుకొని గులాబీలను రెంటిని తన వ్యాధిగ్రస్తురాలైన తల్లి కోసం ఇవ్వమని వేడుకొంది. రాణిగారి తోటలోని పూలు అమ్మే అధికారం తోటమాలికి లేదు అందుకే ఇక్కడ అమ్మకానికి పూలు లేవు వెళ్ళమన్నాడు పాపం ఆ పిల్ల చిన్నబోయిన ముఖంతో వెనక్కి తిరిగింది నిరాశగా తోటలోవున్న రాణిగారు ఇదంతా చూసి నిరాశతో వెళ్తున్న ఆ పిల్లని పిల్చి ఇక్కడ పూలు అమ్మకానికి కాదుగాని, రాణిగారు తల్చుకొంటే వీటిని బహుమానంగా ఇవ్వగలరని తన గంపలోని శ్రేష్ఠమైన పూలలో కొన్ని తీసి ఇస్తూ, ఇవి నీ తల్లికి బహుమానం. ధర ఇవ్వక్కరలేదని పూలతోపాటు నా ప్రేమనుకూడ నీ తల్లికి అందచేయి అని పలికింది.

ప్రియ పాఠకుల్లారా, పాప క్షమాపణకూడ ధర చెల్లించి ఎవరూ కొనలేరు. చేసిన పాపానికి ప్రాయశ్చిత్తముగా ఇంత ధనం హుండీలో గుమ్మరించినంత మాత్రాన పేదలకు దానంచేసి, ధర్మసత్రాలు కట్టించినంతమాత్రాన దేవుడు సంతోషించి పాప క్షమాపణ చేయడానికి దేవుడు లంచగొండి కాడు ఉచితంగా పాప క్షమాపణ చేయుటకు సిద్ధంగా వున్నాడు. పశ్చాత్తాపంతో పాప మార్గములను విడిచి ఆయన చెంతకు వచ్చేవారందరికి ఈ పాప క్షమాపణ ఉచితం దీనిని విశ్వసించి ఆ ప్రభువును అంగీకరిస్తే క్షమాపణతోపాటు, ఈ లోకములో కాపుదల, పరలోకములో నిత్య జీవం.

—చదలవాడ చంద్రమతీదేవి

ఉత్తరాలు

మార్చినెల జ్యోతి నవలాను బంధం ఒక నవల కాదు చెప్పాలంటే అది ఒక సత్యదర్పణం పార్కులో ప్రేమాయణా లకు, వీధుల్లో విలాసాలకు పరిమితమై సంఘానికి ఏ నీతి బోధించని చెత్తనవలలు తెలుగు నవలాలోకంలో కోకొల్లలుగ వచ్చిపడుతున్న ఈ రోజుల్లో నాలుగిళ్ళ లోగిలి నిజంగా ప్రయోగాత్మకం వాస్తవా నికి సన్నిహితంగా సాగి కూడ ఎక్కడ విసుగు కల్పించక పచ్చి నిజాలను నాలు గిళ్ళలో నలభై మన స్తత్వాలు గల పాత్ర లలో పలికించిన పవని నిర్మల ప్రభావతి గారు అభినందనీయులు ఎన్నొ పాత్రలను ఒక్క త్రాటిపై నిలిపి ఏ రెండు పాత్రల నడుమ వ్యత్యాసం చూపక చివరంటా సాగించి ముగింపు పలికిన ఈ "నాలుగిళ్ళ లోగిలి" మీరన్నట్లు ఒక నవలకాదు నేటి సమాజపు డైరీ

—నెల్లూరు దేవేంద్రప్రసాద్, నెల్లూరు

"ప్రేమ బంధం" వర్ణ చిత్రాలతో 'జ్యోతి' ఆకర్షణీయంగా ఉంది కథలలో పరువుకోసం, కళ్ళు (మినీ కథ) చాలా బాగున్నాయి 'నాలుగ్గిళ్ళలోగిలి నవలలో వ్యత్యాసం ఉంది కాని, కొంత 'బోర్'గా ఉంది గాంధారి కొడుకులు శీర్షికద్వారా సి వి రమణగారి వర్ణనతో మంచికథలు చదువుచున్నాము భవానిగారి 'బిస' మినీ కథలో "వెయిట్ మిషన్" గురించి హాస్యాస్పదంగా వ్రాసారు ఎందుకంటే, అటువంటి మిషన్‌ని మేము చూడలేదు ఎండలు తీవ్రంగా ఉన్నాయి వాటిపై 'కార్టూన్స్' వేయండి

—యస్ రమేష్‌బాబు
మద్రాసు-17

మినీ కథలు "కళ్ళు" "బిస" చాల బాగున్నాయి ప్రభావతిగారి నవల "నాలుగిళ్ళ లోగిలి" ఏకబిగిన చదివించేదిగా ఉండి ఈనెల "జ్యోతి"వెలను పెంచింది ముద్రణ విషయంలో మీరు తీసుకుంటున్న శ్రద్ధ ప్రశంసనీయం

—గుండాల వెంకటేశ్వరరావు
భువనేశ్వర్

మార్చినెల 'జ్యోతి నవలానుబంధం 'నాలుగిళ్ళ లోగిలి' ఆశించినంతగా లేక పోవటంతో చాలా నిరుత్సాహ పడ్డాం ఎంతో గొప్పగా ఈ నవలను గురించి ముందుగా కలలు కన్నాం కాని చదివాక ఈ నవల ఇంత నీరసంగా వుంటుంది అని ఎప్పుడూ అనుకోలేదు ఇంతవరకు 'జ్యోతి అందించిన నవలల్లో మరీ ఇంత "టఫ్"గా వున్న నవల ఇదేనేమో

రచయిత్రికి రచనానుభవమూ, సంఘ పరిశీలనా దృక్పథమూ బాగానే వున్నాయి అని తప్పకుండా ఒప్పుకుంటాం కాని, ఎటొచ్చీ, కథకు సరియైన ప్లాటును ఎన్నుకోలేక పోయారు

ముఖ్యంగా మార్చినెల జ్యోతిలో నవలానుబంధం ఒక్కటి తప్పిస్తే 'జ్యోతి' లోని ప్రతి 'పేజీ లోనూ ఏదో ఒక క్రొత్త ఆకర్షణ తొంగి చూసింది ముఖ్యంగా సినిమా స్టిల్స్ మొదటి పేజీ మొదలు చివరి పేజీ వరకూ ఎక్కడోచోట కంట పడటమూ, వాటి క్రింది వ్యాఖ్యానాలనూ చదువుతుంటే "జ్యోతి" ఈ ఒక్క నెలలోనే ఎంతగా ఎదిగిపోయింది అన్పించింది

ఇంతవరకూ మీరు నవలానుబంధం శీర్షికను ప్రచురించిన నవలలు అన్నీగూడ ఆడవాళ్ళవే ఎందుకని? మగవారిరచనలను స్వీకరించరా?

—కొంగర ఉమామహేశ్వరరావు
తెనాలి

[నవలానుబంధంలో ప్రచురించబడిన 'రామచిలక' రచయిత అవసరాల రామకృష్ణారావు, 'శరతల్పం' రచయిత దాశరథి రంగాచార్య స్త్రీలనుకొంటున్నారా మీరు? —ఎడిటర్]

"శోభన్, వాణిశ్రీ"ల ముఖచిత్రంతో వెలువడిన "జ్యోతి" అత్యంత రమణీయముగా ఉన్నది "బిస" మినీ కథ చిక్కని హాస్యాన్ని ఛలోక్తిగా చిలకరించింది "క్లార్కోక్రసీ" కథలో లంచానికి గల బలం (ఆఫీసరు కౌండిన్యుయొక్క) రికమెండేషన్‌కు కూడ లేదని నజరానా సేకరణాగ్రగణ్యుడైన క్లర్క్ ప్రసాద్ తన క్లార్కోక్రసీద్వారా రావుకి ఋజువు చేసి చూపాడు రమణగారి "విలాస దాసులు"

సంస్మరణ



శ్రీమతి అందే కృష్ణవేణి, **M. A.**

జననం : 30_1_51 మరణం : 20_3_75

'నిష్క్రమణతో అర్థం కోల్పోయిన

నా జీవితం—

నీ దివ్య స్మృతికే అంకితం!'

—డాక్టర్. అందే గోపాలకృష్ణమూర్తి

మిస్టర్ అందే రమణ్ రిషీ.

కథ బాగుంది. పవని నిర్మల ప్రభావతిగారి, "నాలుగిళ్ళలోగిలి" నవల సందేశాత్మక ముగా ఉన్నది. భక్తి, భక్తి అంటూ కర్తవ్యాన్ని మరచి పూజలుచేసే పార్వతివంటి మూర్ఖులకు చక్కని రీతిలో బుద్ధిని, తమ దురలవాట్లకు అడిక్ట్సగా మారి రోడ్డున పడే కమలా, హరనాథ్‌ల వంటి వారికి గుణపాఠాన్ని, విద్యాధికులమనే అహంతో అందని ఆశలకు అర్రులుచాపక, సూర్యం వలె కలిగిన దానితోనే కష్టించి, ఆత్మ తృప్తితో అహాన్ని రూపుమాపి, ఆర్తులను ఆదుకోవడములోనే విద్యకు సార్థకత చేకూరుతుందనే సందేశాన్ని, అందించిన ఈ నవల మిక్కిలి ప్రశంసనీయముగా ఉన్నది.

వి. మార్కరిజరెక్టర్
కాకినాడ.

'శోభన్ - వాణిశ్రీ' ముఖ చిత్రంతో వెలువడిన మా అభిమాన'జ్యోతి'(మార్చి) అత్యంత ఆకర్షణీయముగా నున్నది. ఎ. శ్యామలారాణిగారి 'జై మంగళా' సీరి యల్‌ను మంచి మూడ్‌లో సశేషం చేసి నారు. కార్టూన్స్ హైలైట్. 'కళ్ళు' 'బిస' మినీ కథలు విశేష ఆకర్షణీయముగా నున్నవి. "నేను ఒక మంచి వెధవను" కథ చాలా బాగున్నది.

—యస్. సాంబశివ దామోదర్
తెనాలి.

మార్చి '76 సంచికలో కార్టూనిస్టుల ఫోటో ప్రచురించారు. అందులో చివర ఉన్నది సుందర కేశవులు కాదు.'నాని'అనే కార్టూనిస్టు అనుకుంటాను.

—సుందరకేశవులు
చిత్తూరు.

ఎక్కువ మినీ కథలతో అందుకున్న మార్చి నెల జ్యోతిలో చక్కని భావపూరితమై, చిక్కని పదాలతో కూడిన "తర తరాల తరువు" కవిత మమ్ము ఆకట్టు కుంది. సి. వి. రమణగారి 'విలాస దాసులు' స్కెచ్‌కి జయదేవ్ వేసిన బొమ్మలు ముచ్చటగా వున్నాయి. నవలా ముద్రణ ఎక్సలెంట్!

—యామిజాల జగదీష్
—యర్రమిల్లి భగవతి
మద్రాస్ ★

'భారతదేశంలో ఓ భార్య'

పర్వతనేని గంగాధరరావు

''రాజీ ఈ రాత్రి నీవు ఎంత అందంగా ఉన్నావంటేనూ "

" "

"ఈ చీర ఎప్పుడు కొన్నావ్ రాజీ నీకు ఎంత అందంగా ఉందో నీది వెష్టు సెలెక్షను అనుకో "

" "

"పార్టీలో నిన్ను చూస్తూంటే ఎంత గర్వపడ్డానో నీ అందానికి ఈ సెంటు ఎప్పుడు కొన్నావ్ "

" "

"మాట్లాడవే రాజీ ఈరాత్రి నీవు ఆ చీర మార్చుకోవద్దు రాజీ డియర్ "

"మీరు కొంచెం బయటకు వెళతారూ "

"ప్లీజ్ ఆ చీర మార్చుకోవద్దు "

" "

"రాజీప్లీజ్ అలా ముభావంగాఉండద్దు మతి పోతూంది నిన్ను చూస్తూంటే నిజానికి చాలా అసూయగా ఉంది ఆ పార్టీలో రావుతో నీవు అంత సరదాగా మాట్లాడుతూంటే నా వళ్ళు మండిపోయింది అందరి కళ్ళూ నీమీదే ఉన్నాయి "

"తప్పా "

"తప్పని గాదు కాని "

మీరేగా చెప్పారు మన స్థాయికి మనలాంటి క్లాసు వాళ్ళతోనే స్నేహం చేయాలనీ సరదాగా పార్టీలలో ఉండాలనీ "

"ఇంత అందమైన రాత్రి నీలాంటి అందగత్తెలతో తగువు పెట్టుకోకూడదు "

"కొంచెం బయటకు వెళ్ళండి ఈ రోజు మీ ప్రవర్తన చాలా ఆశ్చర్యంగా ఉంది "

"ఆశ్చర్యంగానా ''

''కాదా బాబు పుట్టి మూడు సంవత్సరాలు అయ్యింది

"అంటే మూడు సంవత్సరాల తరువాత మీరు ఇలా మాట్లాడటం ఆశ్చర్యంగదూ పెళ్ళికి ముందు హాస్టలు చుట్టూ తిరిగే రోజుల్లో యిలాంటి మాటలే విన్నాను మళ్ళీ మూడు సంవత్సరాల తరువాత చిలుక పలుకు లనిపిస్తూంది ''

"ఏమిటి రాజీ రావుతో అలా ఉన్నావ్ నేనంటేనే నీకు '

"అంతా మీ అనుమానం నేను ఆ నాడు ఎలా ఉన్నానో ఈనాడూ అంతే మీకు గుర్తున్నదో లేదో ఒక నాడు మీ హైదరాబాద్ ప్రియురాలను గురించి అడిగాను భార్యగా నా బాధను చెప్పుకోబోయాను మీరు ఏమ

వేమన చెప్పని వేదం

మంచి చెప్పు-నీవు చెడ్డవాడవు,
వంచన చేయి - నీ పంచన చేరుతాం
నిజం చెప్పు - నువ్వు అబద్ధాలపుట్ట,
అబద్ధం చెప్పు - బుద్ధిగా వింటాం
ఉపకారం - అది మిరపకాయల కారం,
అపకారం - (చెయ్యడం) వరంగా భావిస్తాం
ఇదీ దర్మం అను - దండ ప్రయోగం తప్పదు,
అధర్మం - అమ్మమ్మ! దైవ సమానం
మర్యాద - మాకు అర్ధమే తెలియదు,
అవమానం - అన్న ప్రాసన నాడు అదే ముట్టాం
మాట నిలుపుకోడం - మా జన్మకే లేదు,
మాట తప్పడం - మా దైనందిన కార్యక్రమం
సోదర భావం, సోషలిజం - రాత్రొచ్చే కలలు,
యుద్ధాలు, కేపటిలిజం - అనునిత్యపు సత్యాలు
అమ్మ, నాన్న - అమ్మమ్మో ! వొద్దొద్దు,
కొత్త పెళ్ళాం - కట్టుకు తిరగమూ

—భాగవతుల నాగరాజు

న్నారో తెలుసా 'రాజీ ఈ నాటినుండీ నా విషయాలు నీకనవసరం, నీ యిష్టం నీది నా యిష్టంనాది, అసూయ ఆడవాళ్ళకు ఉగ్గుపాలతో వస్తుంది నీవు దాన్ని రుజువు చేసున్నావు నీకు బ్రతకటం చేత గానప్పుడు కనీసం మరొకరి ఆనందానికి అడ్డుపడగూడదనే జ్ఞానంకూడ నీకు లేదు ఎంత చదువుకుంటే ఏమి లాభం 'సంకు చితత్వం అనుభవించటం చేతగానప్పుడు నోరు మూసుకొని కూర్చోమన్నారు నా ఆనందానికి మీరు అడ్డు రానన్నారు అలా

ఎంతగానో జ్ఞానోపదేశం చేసిన మీరేనా యీనాడు యిలా మాట్లాడు తూంది అలాంటి విశాలహృదయులైన మీరేనా అసూయపడేది మీలాంటి నాగరికులకా సంకుచితత్వం ఆ నాటి నుండీ మనం బయట ప్రపంచానికి భార్యా భర్తలం కలసిమెలసీ పార్టీలకు వెళుతూనే ఉన్నాం అందరూ మనను ఎంతో ఆదర్శమైన దంపతులు అనుకొం టూనే ఉన్నారు ఏ హోదాకూ భంగం లేదు సమాజంలో మనకు గౌరవం పెరుగుతూనే ఉంది నల్గురి దృష్టిలో మనం నవనాగరికులం "

"ఏమిటి రాజీ గొడవ కోపం ముక్కున పెట్టుకుంటావు "

"మీలా దులుపుకు పోవటం, నటన [illegible]

గావద్దూ దయచేసి మీరు మీ గదికి వెళ్ళండి బాబు లేస్తాడు వాడివంట్లో బాగుండలేదు రే స్తే ఎవరో కొ త్తమనిషి గదిలోకి వచ్చా రని బెదిరిపోతాడు

రాజీ నీ ప్రవ ర్తనచాలా గమ్మ త్తుగా ఉంది

ఏమండీ తెలియక అడుగుతాను ఈ రోజు ఉదయమేగా మీరు హైదరాబాద్ నుండి వచ్చింది పది రోజులు ఉండొ చ్చాక కూడా అంత ఆకలిగా ఉందా అయితే అక్కడ ఉపవాసమేనా

ఏమిటి రాజీ నువు మాట్లాడేది

నేను ఏమీ అనలేదే ఏమీ తెలియ నట్లుగా మాట్లాడుతున్నారు మీ హైద రాబాద్ ప్రియురాలు మరొక ప్రియుడ్ని చూసుకుందా రేటు పెంచక పోయారా మరొక ఎట్ట దొరకలేదా పాపం

మీ బాధ నాకు అర్థం అయ్యింది మీరు ఒకదానికి వప్పుకుంటే

ఏమిటి చెప్పు

మీ పాత హైదరాబాద్ ప్రియురాలి విలువ నెలకు 1500 గదూ ఆమెపై మీకు మోజు పోయింది మోజు ఇప్పుడు ప్రస్తుతానికి నామీదే గదూ కాబట్టి నా వెల నెలకు రెండువేలు మీ మోజుతో పాటు రేటు పెరుగుతుంది

రాజీ హద్దుమీరి మాట్లాడు తున్నావు

హద్దుమీరానా కోపం ఎందుకు చెప్పండి ఎవరి యిష్టం వాళ్ళది ముందు గానే చెప్పానుగా అది నా కండిషను తరు వాత మీ యిష్టం బయటకు వెళ్ళండి బట్టలు మార్చుకోవాలి నిదురవస్తూంది

రాజీ నిన్ను నేను

నేను అలవాటు పడతా నేమోనని భయపడకండి మీరు ప్రతి నెలా ముందు గానే ఇవ్వాలి ఎప్పుడు ఇవ్వరో ఆ నాటి నుండీ బంద్ మీరు ఈ కండిషనుకు వప్పుకుంటే ఇప్పటినుండీ అమలు పర్చుకోవచ్చు మీ ఇష్టం

* * *

కన్నీళ్ళతో బయటకు వెళుతున్న భర్తను చూసిన రాజీ కళ్ళు నీళ్ళచెరువులే అయ్యాయి తప్పుదారిన పోతున్న భర్తను దారిలోకి తెచ్చుకునేందుకు తానంతనీచంగా మాట్లాడవలసి వచ్చినందుకు గుండెలు ఎండేసే బాధ ననుభవిస్తూ బిడ్డ పక్కన పడి భోరుమంటూ ఏడ్చేసింది రాజీ భారతదేశంలో భార్యగా బ్రతుకుతున్న ఓ స్త్రీ

ఉద్యోగ కల్పనా కేంద్రాల (విదిగా ఖాళీల ప్రకటన) చట్టం, 1959 ప్రకారం

1 ఉద్యోగ పరిస్థితికి సంబంధించిన త్రైమాసిక నివేదికను సకాలంలో పంపించాలి

2 మీకు సంబంధించిన ఉద్యోగ కల్పనా కేంద్రానికి మీ సంస్థలోని ఖాళీలను తెలియపరచాలి

3 ఉద్యోగ పరిస్థితికి సంబంధించిన ఏ సమాచారాన్నైనా అడిగినప్పుడు అందచేయాలి

చట్ట ప్రకారం నడుచుకుంటే శిక్షలుండవు!

వివరాలకు

మీ దగ్గర్లో వున్న ఉపాధి కల్పనా కేంద్రానికి వెళ్లి సంప్రదించండి

ఉపాధి కల్పన శిక్షణ డైరెక్టరు
ఆంధ్రప్రదేశ్ హైదరాబాదు


ఏప్రిల్ వినోదాలు
ఆపరేటర్! ఇవాళ ఎవరైనా ఫోన్ జేస్తే నే నూళ్లో లేను అని చెప్పేయ్!
మాదా కవళం తల్లే!!
నిన్న నాటకంలో మీరేం వేషం వేశారో నాకు బాగా తెలుసు గానీ- లోపలికి రండి - ఎవరన్నా జూస్తే అసయ్యం!!
రాధ నన్ను ప్రేమిస్తోందని రాసిందిరా!! ఇదే ఉత్తరం మరో రోజున వచ్చుంటే- నమ్మొచ్చు మరి!!
అర్థ రాత్రి ఇవ్వాళనంగా యాక్సిడెంటు జరిగింది!! కబురంపినా ఎవ్వరూ రారే!!

సీరియల్ ప్రారంభం

అరికెపూడి (కోడూరి) కౌసల్యాదేవి

సత్యం శివం సుందరం

"మమ్మీ! ఈ రోజు మా కాలేజీలో..."

"ఊ!" ఉరిమింది మీనాక్షి. "బియస్సీ ఫైనల్ చదువుతున్నావు. ఇంకా మేనర్స్ తెలియదు. భోజనాలవద్ద మాట్లాడకుండా త్వర త్వరగా ఫినిష్ చేయమని ఎన్నిసార్లు చెప్పాను ?"

"మరి నీతో వాళ్లు మాట్లాడే అవకాశం ఎల్లప్పుడూ కలుగుతుందా? చెప్పనీయరాదూ అదేమిటో!" శివరావు కలుగజేసుకున్నాడు.

భర్త ధోరణి బాగుండనట్లుగా మీనాక్షి అప్రసన్న వదనమే చెబుతూన్నది

"ఏమిటమ్మా, ఏమిటో చెప్పు సుందరీ! మీ అమ్మ ధోరణి మామూలేగా!" కుమార్తెను ఉద్దేశించి అన్నాడు శివరావు

తండ్రి మాటలు విన్నాక సుందరి చిన్నబోయిన ముఖం తిరిగి తేరుకొన్నది. తల్లివైపు బెదురు చూపులు చూస్తూనే తండ్రితో అన్నది "ఈ రోజు మా కాలేజీకి ఒక బీద అబ్బాయి వచ్చాడు ఎంత బాగా పాటలు పాడాడో మీరు వింటే కాని నమ్మరు "

"ఏడిసినట్టే వుంది" సుందరి మాటలు పూర్తి కాకుండానే చీత్కరిస్తూ లేచి వెళ్ళిపోయింది, భోజనం ముగించిన మీనాక్షి

పెద్దకూతురు ఉమ హేళనగా చూచింది చెల్లెలి కేసి "ఎవడో పేదవాడి విషయం పెద్ద ఘనంగా తెచ్చి, డైనింగ్ టేబుల్ దగ్గర ఏదో ఇంపార్టెంట్ టాపిక్‌గా చెప్పేంత ఖర్మేం పట్టింది నీకు? అమ్మ చెప్పినట్లు నీ కస్సలు మేనర్స్ తెలియవు. ఎటికసీ లేదు" అంటూ తాను నిష్క్రమించింది

సుందరి వంచిన తల ఎత్తలేదు మౌనంగా ఆమె అన్నం కెలుకుతూన్న తీరు చూచి బాధపడ్తూన్నదని గ్రహించాడు శివరావు

"సుందరీ!" ప్రేమాప్యాయతలు ఉట్టిపడే స్వరంతో పిల్చాడు సుందరి కనులు దీనంగా బాధగా చూస్తున్నాయి

"అంత గొప్ప పాటగాడామ్మా అతడు? పేరేమిటి?"

తండ్రి అలా అడగటంతో సుందరి దిగులంతా ఎగిరిపోయి కనులు మిల మిలా మెరియసాగాయి ఎంతో ఉత్సాహంగా చెప్పింది "ఆఁ డాడీ, ఏ ప్రఖ్యాత గాయకునికీ కూడ తీసిపోనంత బాగా పాడాడు "

"మీ కాలేజీకి ఎందుకొచ్చాడు?"

"ఏమో! పాపం డబ్బు చాలా అవసరంగా వుందనుకుంటాను చదువుకున్న వాడిలాగే వున్నాడు చూస్తే ఎవరి నుండీ ఉదారంగా ఏమీ తీసుకోననీ, తాను పాడగలననీ, పాటకు ఏర్పాటు చేసి, తనగానం విని ఎవరికి తోచినంత వారిని యిమ్మనమనీ మా స్టూడెంట్ లీడర్ని అడిగాడు "

"ఊఁ!"

"ఔను డాడీ, నేను మా కళాశాల సోషల్ సర్వీస్ లీగ్ లీడర్ని కదా, కాలేజి అవర్స్ తర్వాత ఒక సమావేశం ఏర్పాటు చేసి అతడి చేత పాడించాను అందరూ తమకు తోచింది యిచ్చారు లెక్చరర్స్ కూడ కొందరు ఏదో కొంత యిచ్చారు. రెండు వందలవరకూ వసూలైంది "

"అంతేనా, వెయ్యిమంది వున్న మీ కాలేజీలో ఒక గొప్ప గాయకుడికి సహాయం అంతేనా లభించింది?"

"స్టూడెంట్స్ దగ్గర అంతకంటె ఏముంటుంది డాడీ, ఎవరివ్వగలిగినది వారిచ్చారు."

"ఔనులే మనస్ఫూర్తిగా ఎవరివ్వగలిగినది వాళ్ళిచ్చారు. ప్రోగుచేసినదాంట్లో నుంచి కమిషన్ కొట్టేవాళ్ళు లేరు కనీసం ఇంతకూ నువ్వెంత యిచ్చావ్?"

అంతలో సుడిగాలిలాగా తిరిగి ప్రవేశించింది మీనాక్షి "ఏమిటింకా తండ్రీ కూతుళ్ళ మంత్రాంగం ఆ దారినపోయేవాడి గురించేనా, అవతల వంట మనిషి ఎంత సేపు కూర్చుంటాడు మీ కోసం."

"అదేం లేదే, నా భోజనం ఎప్పుడో అయిపోయిందే." ఖంగారుపడ్తూ లేచాడు శివరావు

అతడికి భార్య మాట వింటూనే అంత దడా, ఖంగారూ ఎందుకొస్తాయో అనే ప్రశ్నపై వారికేగాక సంతానానికి కూడా అర్థగాని విషయమే

సుందరి కూర్చున్న తావునుండి కదలకుండానే అన్నది "నువ్వొక చిన్న సహాయం చేయాలి మమ్మీ."

"ఏమిటది?" మీనాక్షి వదనంలోనూ కంఠంలోనూ కూడా అసహనం

"అతడి తల్లికి చాలా జబ్బుగా వుందట, వైద్యం కోసం ఈ డబ్బు చాలా అవసరమట "

"అయితే, ఏమైనా రెండెకరాలు ఉదారంగా వ్రాసి ఇవ్వనా? చాల్చాలుగానీ, యిక నీ రీడింగ్ రూమ్‌లోకి నడువు చదువు సంధ్యలు తగ్గినట్లున్నాయే నీకీ మధ్యన?"

"అబ్బ, అలా తీసిపారేయకు మమ్మీ, మీ లేడీస్ క్లబ్‌లో అతడి ప్రోగ్రాం ఏర్పాటుచేసి సాయం చెయ్యి మమ్మీ నీవు కాదనవనే నమ్మకంతో అతనికి చెప్పాను రేపు ఉదయమే రమ్మని మన ఇంటికి "

శివరావు కూడా కలుగజేసుకున్నాడు, "నిజం మీనా! మీ క్లబ్ మెంబర్సంతా

కూడా మహా ధనవంతులు నీవు వంద రూపాయల టిక్కెట్ ఏర్పాటు చేసినా కళ్ళు మూసుకు కొనేయగలవాళ్ళే అంతా ఒక బీదవానికి సాయం చేసిన పుణ్యమూ దక్కుతుంది నీకు, ఒక మంచి గాయకుని పరిచయం చేసి చక్కటి సంగీతం విన్పించిన ఘనతా దక్కుతుంది సాటి మెంబర్స్‌లో."

"ఔను మమ్మీ," ఆశగా చూడసాగింది సుందరి తల్లిదెస. మినాక్షి కఠిన వదనంలో మార్పులేదు కఠుకుగా అన్నది "ఇటువంటి తలకు మాసిన పనులు నా కల వాటు లేదు హేమా హేమీ లందరి ఎదుటా ఒక పేరు నామాలంటూ లేనివాడిని వెంటేసుకు వెళ్ళి తలఒంపులు తెచ్చుకోనా? చిన్నపిల్ల—దానికి బుద్ధి లేకపోతే మీకు లేదూ ఆమాత్రం జ్ఞానం?" అంతకంతకు స్థాయి హెచ్చుతూన్న ఆ కంఠంలో క్రోధం పర వళ్ళు త్రొక్కుతూన్నది

శివరావుకు భార్య మనస్తత్వం బాగా తెలుసు అందుకే ఇక తర్కించక మౌనం వహించాడు

సుందరి విస్తుపోతూ అన్నది: "ఇది అంత అవమానంగా భావించవలసిన పని ఎందుకైంది మమ్మీ? యుద్ధంలో మఱణించిన వీరుల వితంతువుల కొఱకు, బాంగ్లాదేశ శరణార్థుల కోసం—అంటూ ఎంతో చేస్తూన్న మీ క్లబ్బువారు కళ్ళెదుట దీనావస్థలో వున్న ఒక్క వ్యక్తికి ఏమీ చేయలేరూ?"

"సుందరీ!!!"

మీనాక్షి గర్జింపు విని సుందరితో పాటు ఆ గదిలోని బల్లలూ, కుర్చీలూ, గిన్నెలూ, పళ్ళెరాలూ అన్నీ అదరి పడినట్లైంది

"సుందరీ! నీవు చిన్న పిల్లవు నీకింకా లోకం తెలియదు నేనేదైనా చేశానంటే దానికెంతో అర్థం వుంటుంది అలాగే నేనేదైనా వద్దన్నానంటే దానికెన్నో కారణాలుంటాయి. అర్థం చేసుకోవటానికి ప్రయత్నించు కానీ, ఎదురు సవాళ్ళు వేయకు దీన జనోద్ధరణ, సంఘసేవ, దేశభక్తి అంటూ పడి చచ్చే వాళ్ళెవళ్ళూ ఈ దేశంలో యింతవఱకూ బాగుపడలేదు అవి మనవంటి వాళ్ళకి ఆరోగ్యప్రదంకాదు . పోయి చదువుకో ఇక "

విస్మయ వివశ అయిన సుందరి తేరుకొని నలువైపులా చూచేసరికి అక్కడ మౌనంగా గదినీ గిన్నెలనూ శుభ్రపరచుతూన్న వంటమనిషి మినహా ఎవరూ కన్పించ లేదు

2

'అతడి కిచ్చిన మాటను ఏలా నిలుపుకొనగలను?' రేయి అంతా అదే సమస్యతో సతమతమై పోయిన సుందరిని తిరిగి ఉదయం కనులు తెరుస్తూనే అదే ప్రశ్న దొలిచి వేయసాగింది 'పాపం ఎంతో ఆశ చూపాను. ఇక్కడ ఏదో ఏర్పాటు జరుగుతుంది, తన కష్టం తీరుతుందనే ఆశతో నమ్మికతో వుంటాడు కదా!'

'మమ్మీని ఎలాగైనా ఒప్పించాలి.' అనుకుంటూ తల్లి గదివైపు కెళ్తూ హాలులో ఏవో కంఠాలు బిగ్గరగా విన్పించటంతో అటు మలలిన సుందరి నిలువునా నీళ్ళు గారిపోయింది.

సుందరి రమ్మని చెప్పిన ఆ యువకుడు దీనంగా నిలబడి వున్నాడు సిగ్గుపడుతూ. మీనాక్షి కోపంలో అతడిని నిరాశపర్చుతున్నది

"అమ్మాయిగారు రమ్మనారండి మీపై ఎంతో ఆశతో వచ్చాను మీరు దయచూపితే జన్మజన్మలకూ ఋణపడి వుంటాను"

"అబ్బాయ్! ఒకసారి మర్యాదగా చెప్తే వినే పద్ధతి లేదా నీకు? కాస్త రాగం తీయగల ప్రతి ఘటం గానసభలు చేయాలనే అత్యాశే? వెళ్ళిరా, జన్మజన్మలకూ కూడ ఎందుకు నాకు నీ గోల?"

ఇక సహించలేని సుందరి పరుగున వెళ్ళి తల్లి రెండు చేతులూ పట్టుకుని బ్రతిమాలసాగింది! "మమ్మీ, ప్లీజ్ మమ్మీ కొంచం ఆలోచించు మమ్మీ "

"నోరు మూసుకుని నీవు లోపలికి పో." కూతుర్ని విదిలించి పారేసి నౌఖరుకు ఆజ్ఞాపించింది మీనాక్షి "వీ డెవడో—బయటికి పంపించు వెంటనే అడ్డమైనవాళ్ళను లోపలికి తీసుకు రావద్దని ఎన్నిసార్లు చెప్పాను నీకు?"

అంతవరకూ ఆశ ఏదో మూల కొట్టుమిట్లాడుతూన్నందువల్ల ఇంకా ఇంకా ప్రాధేయపడుతూ నిలబడ్డ ఆ యువకుని ముఖం గంభీరంగా, తీక్షణంగా మారిపోయింది. "వెళ్తానులెండి గెంటించనవసరం లేదు నౌఖర్లచేత చాలా చాలా థ్యాంక్స్"


పోతూ పోతూ అతడు సుందరివేపు ఒక్కసారి చూచి నిష్క్రమించాడు

ఆ చూపులో—అతడి మనసులో ఏమున్నా లేకపోయినా సుందరికి మాత్రం ఎన్నో భావాలు స్ఫురించి సిగ్గుతో అవమానంతో కుంచించుకు పోయింది ఆమె అంతరంగం 'ఈమాత్రపు ప్రయోజకత్వానికి ఇంటికికూడా ఎందుకు రమ్మన్నావ్? ఇలా అవమానించటానికా?' అని అతడు కనులతోనే ప్రశ్నించినట్లుగా ఆమె ఊహించుకుని కృంగిపోయింది.

"ఎట్టగా బుట్టగా వుండి కుఱ్ఱాళ్ళని ఆకర్షించినట్లా, క్లబ్బులోని ఫార్వర్డ్ లేడీస్ నందర్నీ మెప్పించి వొప్పించటం?" నిరసనగా అంటూ లోనికి పోయింది మీనాక్షి

తల్లి తీరు తెన్నుల పట్లా, తీక్ష్ణ స్వభావాదుల ఎడలా ఏనాడూ కలుగనంత ఏహ్యాభావం, వెగటూ కలిగాయి ఆ క్షణంలో సుందరికి

'ఫార్వర్డ్ లేడీస్' అంటే ఎవరు? మమ్మీ అంత ఘనంగా, గౌరవంగా పేర్కొనే వారిలో ఎవరికీ దయ, మానవత్వం అనేవి లేవన్నమాట! వాళ్ళు భారీ ఎత్తున చేసే సంఘసేవా కార్యక్రమాలన్నీ కేవలం కీర్తి కాంక్షతో పేరు ప్రఖ్యాతులకోసం పడే పాట్లే నన్నమాట!



3

కెమిష్ట్రి లెబొరేటరీలో వున్న సుందరికి ప్యూన్ ఒక కబురు తెచ్చాడు, 'ఆమె కొఱకు ఎవరో వచ్చారు, అర్జంటుగా మాట్లాడా లంటున్నారు' అని

సుందరి మనసు ఆనంద వివశమై నాట్యమాడింది క్షణకాలం. 'ఇంకెవరు; అతడే అయ్యుంటాడు'

కాని అంతలోనే మనసు సిగ్గుతో బాధతో కుంచించుకు పోయింది 'అతడికి ఏలా ముఖం చూపేది? తన తల్లి అతడిని అవమానించినందుకుగానూ తనను కసిదీరా తిట్టిపోవడానికి వచ్చాడేమో'

'కానియ్ అలాగైనా మనస్సు భారం కొంత తగ్గుతుంది' తటపటాయిస్తూ అడుగులో అడుగు వేస్తూ వరండాలోకి నడచిన సుందరి, ఆ వచ్చిన వ్యక్తిని చూచి కనుబొమలు ముడిచింది కారణం తెలియక వచ్చిన మనిషి ఉమ చదువుపై శ్రద్ధలేని ఉమ ఇంటర్ ఫెయిలయి కళాశాలను ఏనాడో వదిలిపెట్టింది

"నిన్ను మమ్మీ వెంటనే రమ్మంది" అన్నది ఉమ

"ఎందుకు?"

"ఏమో వచ్చి మాట్లాడవచ్చుగా? కారు తెచ్చాను పద"

"నేను రానిప్పుడు కెమిష్ట్రి ప్రాక్టికల్స్ వున్నాయి, పోతే మళ్ళీ మళ్ళీ చేసుకోవడం కష్టం"

"అయితే రావన్నమాట!"

"రాలేను!" ఖండితంగా అన్నది సుందరి "వచ్చే వారం ప్రాక్టికల్ రికార్డ్సు సబ్‌మిట్ చేయాలి. లేకుంటే లెక్చరర్ నుంచి నాకు రిమార్కు వస్తుంది ఒక్కసారి వెనుకబడ్డా నంటే మళ్ళీ అందుకోలేను" మరి తర్కానికి అవకాశ మీయకుండా సుందరి లాబ్‌లోనికి వెళ్ళిపోయింది. ఉమ వెళ్ళిపోయింది 'మహా పొగరు—అదొక్కతే ఈ ప్రపంచంలో చదువుకుంటూన్నట్టు!' అని సణుక్కుంటూ

సాయంత్రం కళాశాల నుండి తిన్నగా ఇంటికి పో బుద్ధికాలేదు సుందరికి కబురంపగానే రానందుకు తల్లి ఒక యజ్ఞం చేస్తుందని ఆమెకు తెలుసు అందుకే తిన్నగా తండ్రివద్దకు వెళ్ళింది

స్థానికంగా పేరు ప్రఖ్యాతులు గల వాణిజ్య ప్రముఖులలో ఒకడు శివరావు

ఉద్యోగులంతా అప్పుడప్పుడే పనులు కట్టిపెట్టి ఆఫీసును వదిలే ప్రయత్నంలో వున్నారు.

"చిన్నమ్మాయిగారు!" అని నమస్కరిస్తూ గౌరవం ప్రకటించారు కొంతమంది.

"హల్లో సుందరీ! ఏమిటివాళ ఇటు వచ్చారు?" అని మనసారా పలుకరించారు మరి కొందరు.

ఆఫీసులోని చిన్నా పెద్దా ఉద్యోగు లందరికీ కూడ శివరావుపై వున్నంత గౌరవమూ వున్నది సుందరిపై.

"ఏమమ్మా? కాలేజీకి కారు పంపలేదా ఇవాళ? ఏదైనా హడావుడిలో వుండి మరచి పోయిందేమో మీ అమ్మ!"

తాను చూస్తున్న కాగితాలలో నుండి తలెత్తకుండానే కూతుర్ని పలకరించాడు శివరావు

"ఊఁ." తండ్రిని డిస్టర్బ్ చేయకుండా ఒక మేగజైన్ తీసుకు కూర్చుంది సుందరి


తండ్రి ఆ కాగితాలన్నీ చూచి సంతకాలు పెట్టి తెమిలి కాస్త తెరిపిగా తలెత్తడానికి గంటన్నర పట్టింది.

సెక్రటరి ఫైల్సన్నీ వాటి వాటి స్థానాలలో భద్రపరుస్తూ సుందరిని చిరు నవ్వుతోనే పలుకరిస్తూ "మే ఐ గో సర్?" అన్నది శివరావుతో

"ఓకే గుడ్‌నైట్!"

"మంచిపిల్ల పాపం. చాలా శ్రద్ధగా పని చేస్తుంది" సెక్రటరీ నిష్క్రమించిన దెసగానే చూస్తూ అన్నాడు "కొద్ది రోజుల్లో పెళ్ళై వెళ్ళిపోతోంది ఇంత బాగా పని చేసేవాళ్ళు దొరకడం కష్టమే ఈ రోజుల్లో" సవ్యంగా పనిచేసే వారిపై అతడికి విపరీతమైన అభిమానం

"ఎవ్వరూ దొరక్కపోతే నన్నే వేసుకోండి డాడీ, నేనూ బాగానే పనిచేస్తాను"



శ్రీ అన్నపూర్ణా సినీ ఎంటర్ ప్రైజెస్ నిర్మించిన 'జ్యోతి' చిత్రంలో కథానాయికగా జయసుధ అభినయ విన్యాసం చిత్రీకరణలో విలక్షణతగల చిత్రంగా నమ్మకం కల్గిస్తున్నవీ చిత్రం తాలూకు ఛాయాచిత్రాలు. ఉత్తమాభిరుచిగలిగి, నవ్యతను కాంక్షించే క్రాంతికుమార్ నిర్మించగా, యువదర్శకుడు కె. రాఘవేంద్రరావు చేతిలో రూపు దిద్దుకొన్న చిత్రమిది.

నవ్వుతూ అన్నది సుందరి

ఆ మాటలు వింటూనే శివరావు వదనం గంభీరంగా మారిపోయింది, చిరునగవు అంతరించి, "అటువంటి మాటలు హాస్యానికికూడా అనవద్దు తల్లీ, నీపై నేను చాలా ఆశలు పెట్టుకున్నాను "

"ఏం డాడీ' ఉద్యోగం తప్పు కాదుగా? గౌరవం కూడాను'"

"పద వెళ్దాం " కుమార్తెకు సూటి సమాధానం చెప్పకుండా అక్కడనుండి బయలుదేర దీశాడు

"ముఖ్యంగా చదువుకోవలసిన వేమైనా వున్నాయా? వుంటే నిన్నింటి దగ్గర డ్రాప్ చేసి నేను బీచ్ కి పోతాను ఇల్లంతా హడావుడిగా వుంటుంది మీ అమ్మ తన క్లబ్ వాళ్ళందరికీ ఎదో పార్టీ ఇస్తోందివాళ ఆ కోలాహలం నేను భరించలేను రాత్రి తొమ్మిది దాటాక వస్తాను "

కలవరపడుతూ అన్నది సుందరి "ఓ' అందుకేనన్నమాట నన్ను కాలేజీనుంచి వచ్చేయమని కబురంపింది నేనూ మీతోనే వస్తాను డాడీ' నాకూ ఆ హడావుడంతా నచ్చదు అదీగాక కాలేజీ వదలి రమ్మంటే రాలేదని అమ్మ కేకలు వేస్తుంది ఆ తిట్లన్నీ

నేను భరించలేను "

బరువుగా నవ్వుతూ వెనుక సీట్లో జేరబడ్డాడు.

తండ్రి ప్రక్కనే కూర్చున్న సుందరి మనసులో ఎన్నో ప్రశ్నలు, అనుమానాలు చెలరేగాయి తండ్రియొక్క ఆ బరువైన నవ్వు ఎప్పుడు చూచినా ఆమె విపరీతంగా బాధపడ్తుంది

ఇంతటి ఐశ్వర్యవంతుడైన తన తండ్రి సుఖంగా తృప్తిగా బ్రతకడం లేదని ఆమె ఏనాడో గ్రహించింది

శివరావు రెండు మూడు సార్లు కుమార్తెకు ఏదో చెప్పబోయి, మధ్యలో డ్రైవరు వుండడం వలన మౌనం వహించాడు

బీచ్ లో కూర్చున్న తర్వాత శివరావు అడిగాడు "సుందరీ! ఈ ఏడు తర్వాత ఇంకా చదువుతావా?"

విస్మయంగా చూచింది సుందరి "తప్పకుండా క్లాసు వస్తుంది డాడీ! ఎమ్మెస్సీలో జేరుతాను " ఉత్సాహంగా అన్నది, తండ్రికా సందేహం ఎందుకు కలిగిందో తెలియక

"ఎమ్మెస్సీ తర్వాత రిసెర్చ్. డాక్టరేట్ పట్టా పొందుతావ్ నీలో ఆ తెలివీ పట్టుదలా వున్నాయి నాకు తెల్సు ఆ తర్వాత? ఆ తర్వాత ఏదో ఉద్యోగం ఔనా?"

తండ్రి ఈ రోజు ఇంత ప్రత్యేకంగా ఎందుకు మాట్లాడుతున్నారో అర్థం చేసుకోలేని సుందరి మౌనంగా చూడసాగింది.

"పిచ్చిపిల్లా, నీ సంతోషం పాడు చేయడం నా అభిమతం కాదు " అభయహస్తమిస్తున్నట్లు ఆమె వీపు తడుతూ అన్నాడు, "కానీ చూడమ్మా ప్రాజ్ఞులైన బిడ్డలకు కొన్ని కొన్ని విషయాలు తగిన సమయంలోనే వివరంగా చెప్పడం మంచిదని నా అభిప్రాయం విని అర్థం చేసుకుంటావ్ కదూ?"

"చెప్పండి డాడీ!"


"బాధ పడవుగా? మనసు పాడు చేసుకోవుగా?"

నవ్వింది సుందరి "నిజంనుండీ, జీవిత సత్యాలనుండీ పారిపోవడం నా పద్ధతి కాదు డాడీ మీరేం చెప్పినా నాకు గౌరవమే "

కొలది నిముషాలు మౌనం వహించిన శివరావు హఠాత్తుగా తలెత్తి అన్నాడు "విద్యకూడా ఒక విధంగా విత్తంవంటిదే సుందరీ, నేటి ప్రపంచంలో లక్షణంగా బ్రతకడానికి చదువూ డబ్బూ రెండూ అవసరమే కాని ఈ రెండూ అవసరాన్ని మించి అధికంగా పోర్లిపోతూ వుండడంకూడా అనర్థమే!"

సుందరి కనులు ఆశ్చర్యంతో కదులాడాయి

"విస్తుపోవద్దు సుందరీ అర్థం చేసుకోడానికి ప్రయత్నించమ్మా, డబ్బు అవసరానికి తీసి వాడుకుంటాం అలాగే విద్యకూడా జీవితంలో అవసరం వస్తే ఆదుకుం



టుంది నిత్య జీవితంలో మామూలుగా తెలివిగా బ్రతకటానికి పనికి వస్తుంది. అంతే కానీ డిగ్రీలున్న అందరూ ఉద్యోగాలే చేయాలా? ఎవరి ఇంటిని వారు తీర్చి దిద్దుకోవడం ఉద్యోగం కాదా?"

తల వాల్చి ఇసుకలో గీతలు గీస్తూ మౌనంగా వింటూన్నది సుందరి

శివరావు తన మాటలను పొడిగించాడు "ఉద్యోగం స్త్రీకి ఏదో ఒరగబెడ్తుందనుకున్న రోజులు మంచులా మెల్లగా అంతరిస్తున్నాయి ఒక్క సమస్య స్థానే పది సమస్యలను చుట్టబెడుతూ, కనీసం రక్షణకూడా లేక అల్లల్లాడింప జేస్తూ కాకుల విసుర్లకూ వెకిలి చూపులకూ విసిగిపోయిన స్త్రీలు వివాహం చేసుకొని జీవితంలో స్థిరపడటానికి చూస్తున్నారు అంచేత ఈ మేడిపండు అసలు స్వరూపం నీవు గుర్తించ గలిగితే నేను సంతోషిస్తాను సుందరీ "

అర్ధమయ్యీ అర్ధం కాకుండా వున్నది సుందరికి "ఇదంతా ఎందుకివాళ ప్రత్యేకించి చెప్తున్నారు డాడీ?"

"ఏమీ లేదు అవకాశం కలిగింది గనుక విశదంగా నీకు చెప్తున్నాను అంతే. ఉద్యోగం అంటూ బాధ్యతపైన వేసుకున్న స్త్రీ మామూలు సంసార బాధ్యతలకు తోడు అదనంగా మరో భారాన్ని నెత్తికెత్తుకున్నదన్నమాట ఈ అదనపు భారంతో నేటి స్త్రీ నలిగి పోతున్నది సుందరీ నీ జీవితం అలా వుండకూడదు "

"మీ అభిప్రాయం వివరంగా చెప్పండి డాడీ, నేను అర్ధం చేసుకోగలను "

"చెప్తాను నువ్వు బాధ పడవద్దు ఇలా ఆరోగ్యంగా తిరిగినన్నాళ్ళు నిశ్చింతే

కానీ ఏమో, ఎప్పటికేదో చెప్పలేం అసలే బ్లడ్ ప్రషర్ రోగిని "

"అటువంటి మాటలైతే వినను డాడీ " కినుకగా అన్నది

నవ్వటానికి వ్యర్థప్రయత్నం చేస్తూ అన్నాడు శివరావు. "చెప్పనీ తల్లీ, దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి మగపిల్ల లెటూ లేరు ఇక ఉమ అక్షరాలా మీ అమ్మ అడుగు జాడలలోనే నడుస్తోంది చదువులేదు, షోకులూ తిరుగుళ్ళూ ఎక్కువ ఆ జీవితాలకు అర్థమేమిటో అటువంటి వారికే తెలియాలి ఇక నా ఆశలన్నీ నీమీదే తల్లీ "

తండ్రి స్వరంలోని విచారం సుందరిని కదలించి వేసింది

"చెప్పండి డాడీ నన్నేం చేయమంటారు"

"ఏమీ చేయవద్దు తల్లీ, కొంచం నన్నర్థం చేసుకొని నేను చెప్పినట్లు వింటే చాలు ఈ సంవత్సరంతో చదువు ఆపివెయ్యి. ఉమకూ నీకూ లక్షణమైన పెళ్ళిళ్ళు చేస్తే నేను బాధ్యతా విముక్తుణ్ణౌతాను నీ ఉద్దేశ్యం ఏమిటో, ఎటువంటి వ్యక్తిని నీవు అంగీకరిస్తావో నాకు తెలియనిదే మరి నేనెటువంటి ప్రయత్నాలూ చేయలేను కదా"

ధరణి కభిముఖమై వున్న సుందరి వదనంలో భావాలేమిటో శివరావు తెలుసుకో లేక పోయాడు

కొలది నిముషాల మౌనానంతరం బాధ వ్యక్తీకరించుతూన్న కంఠంతో అన్నాడు "ఇవన్నీ ఆడపిల్లలను తల్లి అడిగి తెల్సుకొని నచ్చజెప్పవలసిన విషయాలు మీ దురదృష్టమో నా ఖర్మో—మీకు తల్లి వుండీకూడ ఆమె కిటువంటి విషయాలు పట్టక నే నడగవలసి వస్తూన్నది తల్లీ "

సుందరి ముఖం మరింత పాలిపోయిందే కానీ ఆమె నోటినుండి ఒక్కమాట కూడ వెలువడలేదు

"సుందరీ" ఆప్యాయంగా అనునయంగా ఆమె చుబుకం పట్టి పైకెత్తిన శివ రావు జలపూర్ణమైన ఆమె నేత్రాలను చూచి కలవర పడ్డాడు. "ఏమిటమ్మా ఏమిటి చెప్పు"

"ఏమీ లేదు కానీ "


"మరి!"

"ఇంతమందిమి వుండగానే మీరు ఒంటరితనంతో బాధపడ్తుంటారు ఇక నేనూ, అక్కా వెళ్ళిపోతే "

"పిచ్చి పిల్లా ఇవి ప్రతి జీవితంలోనూ తప్పని క్షణాలూ, సంఘటనలూ" అంటూన్న శివరావు కనులుకూడా అశ్రుమయమైనాయి

"ఉమ అక్షరాల మీ అమ్మలాటిదే విలాసాలు సాగించే ధనవంతు డెవడైనా ఆనందంగా అంగికరిస్తుంది "

"డబ్బు మనకు లేకపోతే కదా డాడీ" నిర్లక్ష్యంగా అన్నది "ఈ డబ్బు



ప్రముఖ నటుడు రాజబాబు సమర్పిస్తున్న 'మనిషి రోడ్డున పడ్డాడు' చిత్రానికి తొలిపాట రికార్డింగ్ జరిగినప్పటి దృశ్యం. రాజబాబు, సంగీత దర్శకుడు శంకర్, గాయకుడు ఆనంద్, దర్శకుడు సి. వి. రమణ (ఈ పాటను అద్భుతరీతిని చిత్రీకరించే ఆలోచనా సార్!) చిత్రంలో ఉన్నారు.

మధ్యన మీరెంత సుఖపడ్తున్నారోకూడా నాకు తెల్సు డబ్బే సర్వం కాదు "

"సరిగా చెప్పావ్ నన్ను నువ్వు సరిగా అర్థం చేసుకున్నావ్ " సంతోషం ప్రకటించాడు శివరావ్ "డబ్బు ఖర్చు పెట్టడం, క్లబ్బులూ, గిబ్బులూ అని విలాసంగా తిరగడమే కానీ ఇంటినీ కుటుంబాన్నీ గురించిన ఆలోచనగానీ, భవిష్యత్తును గురించిన భయంగానీ లేదు మీ అమ్మకు అందుకే నేనూ నా ఆరోగ్యం చక్కగా వుండగానే మీ జీవితాలు స్థిరపడితే నాకు నిశ్చింత "

"మీ ఇష్టం డాడీ మా మంచిని గురించి మాకంటె మీకే బాగా తెల్సు "

"బంగారు తల్లివి' చెప్పిన మాట అర్థం చేసుకున్నావ్ నా గురించేం బెంగ వద్దు నీ దగ్గరే నేనుంటాను, తృప్తిగా నిన్నూ నీ బిడ్డలనూ చూస్తూ సరేనా?"

హాయిగా నవ్వేస్తూ ఆ వాతావరణపు బరువును కొంత తగ్గించాడు.

"అతడే నాన్నా!" కారెక్కబోతూ ఆగి, ఆనందంగా కుమార్తె చూపిన దెస చూచాడు శివరావు "ఎవరూ?" అంటూ

అక్కడ ఒక వ్యక్తి అతి శ్రావ్యంగా పాడ్తున్నాడు, చుట్టూ జనం మూగి ఆనందంగా పరవశమై వింటున్నారు

"పాటలు పాడే అతడు'" సుందరి వివరించింది

కొలది సేపు అక్కడే కారు దగ్గరే ఆగి శ్రద్ధగా విన్నారు

"నిజమే చాలా బాగా పాడ్తున్నాడు సుందరీ, ఇంకా నువ్వు చెప్తే ఏమో అనుకున్నాను కానీ రేడియోలో వినే పాటకూ ఇతడి పాటకూ తేడాయే తెలియడం లేదు నాకు " ప్రశంసా పూర్వకంగా అన్నాడు శివరావు.

ప్రముఖ గాయకులు పాడిన సినిమా పాటలను అతడు అలాగే పాడి శ్రోతలను

మెప్పించుతున్నాడు'

పాట ముగిసింది

హాయిగా విన్న జనం చెదిరిపోతున్నారు

కొద్దిమంది ధర్మాత్ములు ఏదో ఇచ్చారు.

జనమంతా నిష్క్రమించారు. కనుచీకటి పడ్తూన్నది. చేతిలో చేరిన పైకాన్ని లెఖ్ఖ పెట్టుకుంటూన్నాడు ఆ యువకుడు

"చూడబ్బాయ్!"

ఆ యువకుడు తలెత్తి చూస్తూనే అదరి పడ్డాడు సుందరిని గుర్తించి.

అతడి భయాన్ని అర్థం చేసుకున్నట్లు గంభీరంగా నవ్వాడు శివరావు

"మా నాన్నగారు " అన్నది సుందరి

అతడు మౌనంగా నమస్కరించాడు

"చాలా బాగా పాడ్తున్నావబ్బాయ్ నీ పేరేమిటి?" శివరావు అడిగాడు

అతడు సుందరినీ శివరావునూ మార్చి మార్చి చూడసాగాడే కానీ సమాధానం చెప్పలేదు

"మా నాన్నగారు చాలా మంచివారు మీకు ఉద్యోగంకూడా ఇస్తారు "

సుందరి మాటలకు అతడి నేత్రాలు ఆశతో మెరిసాయి మఱలా అంతలోనే అనుమానాస్పదంగా చూడసాగాయి

"దా, ఇలా కూర్చో " తాను ఇసుకలో కూర్చుంటూ అన్నాడు శివరావు. సుందరి తండ్రి ప్రక్కనే కూర్చున్నది

"నా పేరు సత్యమూర్తి బాబుగారూ " నెమ్మదిగా చెబుతూ శివరావు కెదురుగా కొద్ది దూరంలో ఆశీనుడైన ఆ యువకుని కనులలో ప్రపంచంలోని దైన్యమంతా మూర్తీభవించినట్లు కన్పిస్తూన్నది.

"ఏం చదువుకున్నావ్?"

ఆసక్తిగా చూస్తూన్న సుందరిని ఒక్కసారి చూచి, చూపులు త్రిప్పుకొంటూ సిగ్గిలుతూన్న స్వరంతో అన్నాడు' "ఎమ్మే ఫస్టు క్లాసులో పాసయ్యాను. ఏం లాభం' కన్న తల్లికి వైద్యం చేయించుకోలేని స్థితిలో వున్నాను "

"ఏమిటి జబ్బు?"

"కడుపులో అల్సర్ మూడు నెలలుగా డాక్టర్లు చెప్తూన్నారు. ఆపరేషన్ చేయనిదే తగ్గదని ఇప్పుడు బాగా ముదిరింది నెలలోగా ఆపరేషన్ జరిగి తీరాలి వైద్యానికి కాదు సరికదా మంచి ఆహారం ఇవ్వగల శక్తి కూడా నాకు లేదు." అంటూన్న సత్యమూర్తి కంఠం గాద్గదికమైంది

"విచారపడకు. అన్నీ సర్దుకుంటాయి రేపు మా ఆఫీసుకు రా అడ్రస్ ఇదిగో"

“సార్!” ఆనందాతిశయంతో కొంత తడవు మాటలు కరవైనాయి సత్యమూర్తికి “మీ మేలు మరువను సార్ భగవంతుడే మీ రూపంలో ”

“చూడు సత్యం నా కటువంటి మాటలు బాగుండవ్. రేపు తప్పకుండా ఆఫీసుకురా ”

“వస్తానండి నా సర్టిఫికేట్లవీ అన్నీ తీసుకొస్తాను ఆపై మీ దయ.”

“మంచిది ”

“చాలా కృతజ్ఞతలండీ ” సత్యమూర్తి సుందరి దెస తిరిగి అన్నాడు “ఆ రోజు కాలేజీలోకూడ మీరు చాలా సహాయం చేశారు ఆ డబ్బుతో మా అమ్మకు ఎక్స్‌రే తీయించాను తాత్కాలికంగా పని చేయటానికి కొన్ని మందులు కొన్నాను మళలా ఈనాడు నాన్నగారికి చెప్పి నా కొక దారి చూపుతున్నారు. నా అదృష్టంకొలదీ మా అమ్మ బ్రతికితే ఆ పుణ్యం మీదే ” చేయెత్తి నమస్కరిస్తూ వెళ్ళిపోతూన్న అతడినే తదేకంగా చూడసాగింది సుందరి.

“పాపం ఎంతదూరం వెళ్ళాలో యేమో మన కారులో ‘డ్రాప్’ చేయకూడదా డాడీ?”

“చేయవచ్చు కానీ అవసరం లేదు మరీ అంత మెత్తదనం పనికిరాదు సుందరీ కరుణామయ స్థితిలో వున్నాడు నేడు, కనుక వంగి వంగి సలాములు చేస్తు

న్నాడు అవసరం తీరిన పిమ్మట ఆదుకున్న వారినే అలుసు చేస్తాడో, కనికరంచూపిన వారికే గోతులు తీస్తాడో, ఏమి తెలుసు మనకు? మరీ మెత్తదనంకూడ పనికిరాదమ్మా లోకాన్ని అర్ధం చేసుకోవాలి "

4

"ఏమైంది తండ్రీ కూతుళ్ళకు?" అలంకరణను తీసివేస్తూన్న మీనాక్షి గర్జించినట్లే అడిగింది, అప్పుడే కారు దిగి లోనికి వస్తూన్న శివరావునూ సుందరినీ చూచి

సుందరి బెదురుగా తండ్రిదెస చూచింది

శివరావు సమాధాన మీయకుండా తన గదిదెస నడిచాడు

"ఎంత నిర్లక్ష్యం నా మాటలంటే?" డ్రెస్సింగ్ టేబుల్‌పై చేతికందిన వస్తువును నేలకు విసిరికొట్టింది మీనాక్షి తన ఆగ్రహపు స్థాయిని తెలియజేసేందుకు

శివరావు గది తలుపులు మూసుకున్నాయి

దుస్తులు మార్చుకుని ముఖం చేతులా కడుక్కుంటూన్న సుందరి సుడిగాలిలా వచ్చి ఎదురుగా తీక్ష్ణంగా నిలబడిన తల్లిని చూచి గజగజలాడుతూ నిలబడింది

"ఉమను పంపించాను కాలేజికి నిన్ను తీసుకు రమ్మని ఎందుకు రాలేదు?" గది ప్రతిధ్వనించింది ఆ స్వరానికి

"రానని ఖచ్చితంగా చెప్పింది మమ్మీ " వెనుకనుంచి ఉమ ఫిర్యాదు

"ఎందుకని??" మరో పిడుగు

"నాకు ప్రాక్టికల్ క్లాసెస్ వున్నాయి పరీక్షలు దగ్గర కొస్తున్నాయి," ధైర్యం కూడదీసుకుంటూ చెప్పింది సుందరి


"నోర్ముయ్ " నిప్పు కణాలు వర్షించుతూన్నట్లే వున్నాయి ఆ నేత్రాలు "ఎన్నిసార్లు చెప్పాను నీకు? కాలేజీ చదువు మనకొక "అట్రాక్షన్" అంతే, ఎంత చదివితే ఏమున్నది? వెధవ రెండు ముడొందల ఉద్యోగమేగా? మనకే మంత గతిలేక పోలేదు చదువుకొనే బ్రతకాలని లేదు చచ్చి పుచ్చినంత ఆస్తి " మీనాక్షి నోరు విప్పితే అతిశయమూ, అహంభావమే కొట్టవచ్చినట్లు కానవస్తాయి

"ప్లీజ్ మమ్మీ " మధ్యలోనే అన్నది సుందరి

"నువ్వు ఈ విషయాలన్నీ చాలాసార్లు విన్పించావు నాకు. నాకు చదువంటే చాలా యిష్టం మమ్మీ "

"షటప్ " గది గోడలు దద్దరిల్లాయి "నేను చెప్పింది అర్ధం చేసుకో అంతే ఎందుకొచ్చిన చదువిలివి ఏడ్వను? గొప్ప గొప్ప స్నేహితు లుండాలి, ఎంత ఎక్కువ మంది స్నేహితులుంటే అంత ఘనత ఎవరితో ఎలా ప్రవర్తించి మన గుప్పిటలో పెట్టుకోవాలో, హై సొసైటీలో ఎలా మసలుకోవాలో నేర్చుకో. మన క్లాస్ మనుషులకు అది ముఖ్యం!"

హుంకరిస్తూ నిష్క్రమించింది వచ్చినంత వేగంగానూ



నిట్టూర్చుతూ మేను వాల్చింది సుందరి, తండ్రి గదినుండి వినవస్తున్న వాద ప్రతివాదాలను వింటూ

మీనాక్షి తన మాట నెగ్గకపోతే ఎవ్వరినీ వదలిపెట్టదు భర్త అయినా సరే, నౌఖరైనా సరే సాధించి సాధించి వదలిపెడ్తుంది.

"ఇంతకూ ఏ సందర్భంలో నేమిటి నీవు విందు ఇచ్చినది?" శివరావు ప్రశ్న

"వస్తే తెలిసుండేది, ఇక ఇప్పుడెందుకు? ఎవరికిచ్చానో ఎందుకిచ్చానో?"

టెలిఫోన్ కాల్ రావడంతో ఆమె దూకుడుకు అడ్డుకట్టపడింది

పార్టీకి హాజరవ్వలేని ముఖ్యురాలెవరో క్షమార్పణలు అడుగుతోంది టెలిఫోన్‌లో

"ఆఁ ఆఁ నేనూ అదే అనుకున్నానండి—ఏదో తప్పించుకోలేని అవాంతరం రానిదే మీరు 'మిస్సు' కారు మా పార్టీ అని ఓహ్ చాలా ఘనంగా జరిగింది లెండి ఆ పంకజాక్షి ఎవరనుకున్నారూ? ఆ రామారావు భార్య—క్రితం వారం తను యిచ్చిన పార్టీయే మహా ఘనంగా వుందని విఱ్ఱవీగుతోంది లెండి ఆ షోగరంతా అణిచాను త్రాగేవాళ్ళకి హాట్ డ్రింక్స్ కూడా యిప్పించాను మూడు వేలు పైనే అయింది లెండి డబ్బుదేముందండీ నాకిదో లెఖ్ఖా? ఓ అరవై మంది వఱకూ వచ్చారు గెస్ట్ ఆఁ ఆఁ థాంక్స్ వచ్చే నెలలో ఇంతకంటె పెద్దపార్టీ ఇవ్వాలనుకుంటున్నాను అప్పుడు మాత్రం మీరు 'మిస్సు' కాకూడదు ఓకే"

టెలిఫోన్ చేతికి తీసుంటే త్వరగా వదిలిపెట్టే అలవాటు లేదు మీనాక్షికి, ఆమె అలవాట్లన్నీకూడ ప్రత్యేకమైనవే,

అంతా వింటూన్న సుందరి మనస్సు ఏమిటోగా అయిపోయింది కేవలం తన అంతస్తును చూపటానికి, డాబూ దర్పాలను సాటివారికి ప్రదర్శించి పొగడ్తలను పొంద

టానికీ మూడు గంటలలో మూడు వేలు ఖర్చు పెట్టగల తల్లికి కుమార్తె తాను!

"అయ్యగారు భోజనం చేస్తానంటే వడ్డించు ఇల్లంతా సర్ది తలుపులు వేసెయ్యి. నేనీ పార్టీతో చాలా 'టైర్డై' పోయాను.' ఇక నిద్రపోవాలి. "మీనాక్షి వంట మనిషితో చెప్తూన్న మాటలు భవనమంతా విన్పించాయి

ఊరందరినీ పిలిచి ఆర్భాటంగా విందులు ఈయగల స్త్రీకి కట్టుకున్న భర్తకు స్వహస్తాలతో భోజనం వడ్డించగల శక్తిలేదు!

సుందరి మెల్లగా లేచి వచ్చింది తన గది నుండి తండ్రి గదిలోనికి వెళ్ళి చూచింది వాలు కుర్చీలో, కనులకు చేయి అడ్డుగా పెట్టుకొని విశ్రమించి వున్నాడు శివరావు అతడి మానసిక స్థితిని అంచనా వేసుకొన గలిగింది సుందరి కొలది క్షణాలు అలాగే ఆవేదనతో తండ్రిదెస చూస్తూ మౌనంగా నిలబడిపోయింది అలసివచ్చే అతడికి ఆ ఇంట ఏనాడూ అనురాగం అందదు అర్ధాంగి వుండీ, లేని దౌర్భాగ్యుడు!

"డాడీ!" సమీపంగా అడుగులు వేస్తూ మందస్వరాన సంబోధించింది

కనులనుండి చేయి తొలగించి మెల్లగా కనులు విప్పి చూచాడు శివరావు

"భోజనానికి రండి డాడీ "

" "

"ఇంకా నేనూ తినలేదు ఇద్దరం తిందాం రండి డాడీ "

ఆ ఇంట తన ఆలన పాలనలు కనుక్కొనే ఆ ఒక్క ప్రాణి దెస ఆప్యాయత ఉట్టిపడేట్లు చూచాడతడు

"పదమ్మా వస్తాను "

"అన్నీ టేబుల్‌పై పెట్టి నువ్వు వెళ్ళు " వంట మనిషికి ఆదేశించాడు శివరావు

"చిత్తం,"

"అమ్మగార్ని ఓసారిలా రమ్మను "

అదిరిపడి చూచాడు వంట మనిషి మీనాక్షిని తనకై తానుగా పిలవడం, ఆదేశించడం అలవాటు లేని పని శివరావుకు

"అమ్మగారు పడుకున్నారు బాబూ 'డిస్టర్బ్' చేయవద్దన్నారు "అన్నాడు చేతులు నులుపుకొంటూ

"సాంబం!" తీవ్రంగా చూచాడు శివరావు, "నేను పిలుస్తున్నానని చెప్పు "

తండ్రిలోని ఈ క్రొత్త ధోరణికి సుందరి కూడ ఒక్కసారి తలెత్తి ఆశ్చర్యంగా చూచింది

సాంబం మేడ మీదికి వెళ్ళి మీనాక్షిగది తలుపు తట్టడం, మీనాక్షి కోపంగా సాంబాన్ని కసరడం, సాంబం ఏదో గొణగడం, భళ్ళున తలుపులు తెఱచిన శబ్దం, సాంబంపై దూషణా పరంపర—అన్నీ వినవస్తూనే వున్నాయి క్రిందివారికి

"ఎందుకటా? ఏం కొంప లంటుకున్నాయి ఈ అర్ధ రాత్రి వేళ?"

విసుగ్గా అరుస్తూ, మేడ మెట్లు దిగి వస్తూన్న తల్లిని చూస్తూ భోజనం చేయడం విస్మరించి భయంతో బిగుసుకు పోయింది సుందరి (సశేషం)

మూడు మనసులు



మెల్లి మెల్లిగా రాత్రి అంతరిస్తోంది పశ్చిమ దిక్కున చంద్రుడు క్షీణిస్తూ కన్పించాడు చుక్కలు వెలా తెలా బోతు న్నాయి

పార్థసారథి బస్‌స్టాండ్ వైపు నడుస్తు న్నాడు అతని చేతిలో చిన్న సూట్‌కేస్, చేతితోపాటు ముందుకు వెనక్కి ఊయ లలా ఊగుతోంది అతని కాళ్ళ బూట్లు లయ బద్ధంగా శబ్దం చేస్తున్నాయి

వెనక నుంచి వస్తున్న బూటు చప్పుడు విని ముందు నడుస్తున్న ఒక యువతి, యువకుడు ఆగారు

"హల్లో, సారధీ, ఎక్కడికి ప్రయాణం?"

"హైదరాబాద్ వెళ్తున్నాను విజయ్."

అన్నాడు సారధి హుషారుగా

విజయ్ చిరునవ్వు నవ్వాడు "ఏమిటి విశేషం?"

"అక్కడొక పెద్ద కంపెనీలో ఉద్యోగా లున్నాయని తెలిసింది ప్రయత్నించు దామని "

"విష్‌యూ, బెస్ట్ ఆఫ్ లక్!" అని షేక్ హాండ్ ఇచ్చాడు విజయ్

"థాంక్స్," చెప్పాడు సారధి

ఆ అమ్మాయి వారి మాటలు వింటూ నేల చూపులు చూస్తోంది

ముగ్గురూ కదిలారు

తూర్పు నలుపు నుంచి కెంపు వర్ణానికి మారిపోతోంది ఆపైన ఆకాశంలో తెల్లటి మేఘాలు ఒకదానిపైన ఒకటి నిల్చుని మంచుకొండల్లా కన్పిస్తున్నాయి ఇంతలో కళ్ళు నులుముకుంటూ లేచాడు సూర్యుడు

బస్టాండ్‌లో సిమెంట్ బెంచీ మీద కూర్చున్నారు విజయ్, అతని భార్య

పార్థసారధి ఏదో మొఖమాటానికి రెండు మాటలు మాట్లాడాడు కాని విజయ్ అంటే అంతులేని అసహ్యం

'పైకి మేడిపండులా కన్పిస్తాడు వెధవ లోపలన్నీ పురుగులే లుక లుక మంటూ' అనుకున్నాడు సారధి

క్యాంటీన్‌లోకి వెళ్ళి టీ త్రాగుతూ కూర్చున్నాడు ఆలోచనలు విజయ్ మీదికి పోయాయి విజయ్ తనకి బి కామ్. లో క్లాస్‌మేట్ ఏమంత వున్నవారు కాదు వాళ్ళ నాన్న రోడ్ల గుమస్తా

ఎలా వల్లో వేసుకున్నాడో దొంగ వెధవ, ఇంటర్ చదువుతున్న కమలని' ఆమె గూడా మధ్య తరగతి కుటుంబం లోదే. కట్నాలకు భయపడి వాళ్ళ నాన్న పెళ్ళి చేయలేక చదివిస్తున్నాడు.

విజయ్, కమల పెళ్ళి చేసుకుంటారని అంతా అనుకున్నారు కమల గర్భవతి అయ్యింది విజయ్ మొఖం తప్పించాడు కమల అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకుంది

విజయ్ బి కామ్ ప్యాసయిన వెంటనే ఎవరో బాగా వున్నవారే పదివేలు కట్నం ఇచ్చి, బ్యాంక్‌లో ఉద్యోగం వేయించి, మల్లెపూవులాంటి పిల్లనిచ్చి పెళ్ళిచేశారు.

'విషప్పురుగు అయితేనేం వాడి జాతకం బాగుంది సుఖంగా వున్నాడు వెధవ' అనుకుని ఈర్ష్యపడ్డాడు సారధి

అయితే పార్థసారధికి, విజయ్‌కి వేరే మనస్పర్థలు ఏవీ లేవు కమలను మోసం చేశాడే' అనేదే అతనికి విరిగిన ముల్లులా బాధపెడుతుంది అందుకే అతనంటే అసహ్యం


'సంవత్సరాల తరబడి ప్రేమిస్తున్నానని వెంటబడడం, అమాయకురాల్ని చేసి లొంగదీసుకోవడం, తీరా కొంప మునగ బోయే సమయానికి తేలుకుట్టిన దొంగలా కిక్కురుమనకుండా వుడాయించడం ఎలా మనసు ఒప్పుతుందో? ఇటువంటి వారే సంఘంలో చీడపురుగులు తనకే గనక అధికారం వుంటే ఇటువంటి దుర్మార్గుల్ని ఏరి తుపాకీతో కాల్పించి వుందును' తనకి అధికారం లేనందుకు విచారపడ్డాడు పార్థసారధి

హైద్రాబాద్ వెళ్ళే సూపర్ డీలక్స్ బస్సు డిపోలో నుంచి ప్లాట్‌ఫారం మీదకు రావడం చూచి సారధి క్యాంటీన్‌లోనుంచి బైటకు వచ్చాడు

బస్సు కదిలింది ఊరు దాటిందాకా తాబేలు నడక నడిచింది తర్వాత కోడె కారు కుర్రాడిలా భయం లేకుండా దూకుతోంది

బస్సుతోపాటు పోటీపడి కాలం పరిగెత్తుతూంది

ఏదో పల్లెటూరు ఎడ్లబళ్ళు అడ్డంవచ్చి నట్లుంది. బస్సు ఆగింది కిటికీలోంచి



ప్రక్కకు చూశాడు

ఆ ఊరి చెరువు ప్రబంధనాయకి సిగలా తామరలు నింపుకొని వుంది అందులో నీళ్ళు సూర్యకాంతి పడి మిలమిల మెరుస్తున్నాయి ఆ నీళ్ళలో తెల్లటి బాతుల జంట స్వేచ్ఛా విహారం చేస్తున్నాయి

ఎర్రటి బట్టలతో, ముద్దమందారం లాంటి పడుచుపిల్ల, బంగారంలా మెరిసి పోతున్న బిందెను నీళ్ళలో ముంచుతున్నది

ఎవరదీ? రాధా?

కాదు. రాధలా వుండే రాధ యిక్కడెలా వుంటుంది? హైదరాబాద్ లో వుంటేను

బస్సు కదిలింది పార్థసారధి నవ్వుకున్నాడు.

'రాధ!' ఎంత మధురమైన ఆలోచన.

తదియనాటి వెన్నెల్లో, సన్నజాజి పందిరి క్రింద, ఆఖరిసారి అనురాగంగా, తడి కళ్ళతో, ఒకళ్ళ నొకళ్ళు చూసుకున్న దృశ్యం కళ్ళకు కట్టింది

వేకువ జామునే వాళ్ళ కుటుంబం హైదరాబాద్ వెళ్ళిపోతున్నారు ఆఖరిసారి వీడ్కోలు తీసుకోవడానికి వచ్చింది రాధ

తెల్లటి దుస్తుల్లో, తొలిసారి పరిమళిస్తున్న మల్లెపువ్వులా వుంది రాధ తలను కప్పుకున్న చీర చెంగు మంచు పొరలా వుంది

"నన్ను మర్చిపోవుగా?" నీళ్లు నిండిన కళ్ళతో చూసింది

"నువ్వంటే నాకు ఎంత ఇష్టమో? ఎలా

చెప్పను రాధా?" అన్నాడు సారధి

"మనం మనం " ఏదో చెప్పాలని ఆత్రుత, ఏమీ చెప్పలేని బేలతనం

సారధి గ్రహించాడు "దిగులుపడకు రాధా! బ్రతికుంటే మాత్రం నిన్నే పెళ్ళి చేసుకుంటాను" ఉద్వేగంగా అన్నాడు

"అవేం మాటలు " అని, రాబోతున్న దుఃఖాన్ని పెదవులతోనే ఆపుకుని, వణుకుతున్న చేతులతో అతని నోటిని మూసింది

ఆమె అరచేతిని ముద్దుపెట్టుకున్నాడు

ఇంతలో ఎక్కడో అలికిడి అయ్యింది రాధ కంగారుగా, భయంగా తడబడుతున్న అడుగులతో వెళ్ళిపోయింది

కృష్ణమూర్తి, సారధి ఒకే కాలేజీలో చదివారు అతని చెల్లెలే రాధ

కృష్ణమూర్తి తండ్రి రైతు టౌన్‌కు ప్రక్కనున్న పల్లెలో పొలాలున్నాయి పిల్లల చదువు గురించి ఇక్కడే ఇల్లు తీసుకుని వుంటున్నది తల్లి

ప్రక్క, ప్రక్కన ఇళ్ళు అవడంవలన బంధువుల్లా కలిసిపోయారు రాధ స్కూల్ ఫైనల్‌తో చదువు మానేసింది మరుసటి సంవత్సరమే వాళ్ళు హైదరాబాద్ వెళ్ళిపోయారు

చాలా సాంప్రదాయం గల కుటుంబం వాళ్ళది చాలా మంచి మనుషులు అని ఆ వీధిలో పేరు తెచ్చుకున్నారు వాళ్ళు వెళ్ళిపోతుంటే ఆ వీధి వీధంతా కళ్ళ నీళ్ళు పెట్టుకున్నారు ఆ వీధిలో వాళ్ళంతా ఎప్పుడో ఒకప్పుడు వాళ్ళవల్ల ఉపకారం పొందినవాళ్ళే.

పార్ధసారధి వాళ్ళ కుటుంబం మంచితనపు తాలూకు ఛాయ ఒకటి ఎన్నటికీ మర్చిపోలేదు

ఇంటర్ ప్యాసయ్యాడు బి కామ్. చదవడానికి శక్తిలేదు తమకి చదువు మానేసి ఉద్యోగం వెతుక్కోమంటున్నాడు తండ్రి అమ్మడానికైనా ఇంకా ఏం మిగిలాయి? అనుకుంటున్నది తల్లి ఆ పూట ముగ్గురూ గంభీరంగా వున్నారు

ఎందుకో అటువచ్చింది కృష్ణమూర్తి తల్లి ఇంట్లో ముగ్గురూ మౌనంగా, విచారంగా వుండడం గమనించి "ఏమిటి?" అని అడిగింది

'సారధి చదువు గురించి' అని అంతా చెప్పింది అమ్మ విని వెళ్ళిపోయింది ఆమె

"అందరూ అడిగే వాళ్ళే ఆర్చే వాళ్ళా?" అంది అమ్మ

నాన్న కోపంగా చూశాడు

ఇంతలో ఆమె వచ్చింది మొదటి టరమ్ ఫీజుకి, పుస్తకాలకి సరిపడా డబ్బు తెచ్చి తన చేతిలో పెట్టి 'నువ్వు దిగులుపడకురా అబ్బాయ్! ఇంటి గొడవలు పట్టించుకోకు, శ్రద్ధగా చదువుకో!" అంది ఆమె

ఆ క్షణంలో ఆమె ఆపదలో ఆదుకున్న ఆదిదేవతలా కన్పించింది. తన కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి అవి రాలకుండా బలవంతంగా ఆపుతున్నాడు అది సంతోషమో, దుఃఖమో తనకి అర్ధం కాలేదు

"నీ ఋణం ఎలా తీర్చుకోము వదినా?" అంది అమ్మ

"ఇంతమాత్రానికే అంత పెద్ద మాటలెందుకు వదినా! నాకు ఒక కొడుకు,



కూతురు వున్నారు వీడిని మాలో కలుపుకుంటాం" మహాలక్ష్మిలా నవ్వింది.

ఆ రెండేళ్ళూ వాళ్ళ సహాయం అందుతూనే వుంది

"మనవాడి చదువుకు సాయపడుతున్నారు గదా' రాధ నివ్వాలనుకుంటున్నారేమో'" అంది అమ్మ ఒకసారి నాన్నతో

"ఆశలు వుండవచ్చునుగాని దురాశ వుండగూడదు వాళ్ళు స్థితిమంతులు తూగలేం" అన్నాడు నాన్న

"ఏమో' అలా అనిపించింది నాకు" అంది అమ్మ ఉత్సాహం జారిపోతుండగా

కాని రాధ తనను మనస్ఫూర్తిగా ప్రేమించి తననే హృదయం నిండా నింపుకొన్నదని తనకు తెలుసు

ప్రేమ గురించి నోటితో మాట్లాడుకోకపోయినా, కళ్ళతో పలకరించుకొనేవారు హృదయాలతో ముచ్చటించుకొనేవారు

రాధను చూడడానికే కళ్ళున్నాయి.

రాధను తలుచుకోడానికే మనసుంది.

రాధను ఆరాధించడానికే హృదయం వుంది

రాధను పెళ్ళి చేసుకోడానికే తను పుట్టాడు.

ఎంత తృప్తిగా వుండేది రాధ కనిపిస్తుంటే.

రాధ వెళ్ళిపోయింది ఆ క్రొత్తల్లో ఎంత దిగులుగా వుండేది? లెటర్ రాద్దామనుకునేవాడు. కాని వాళ్లేమనుకుంటారు? చనువిచ్చామని నెత్తి నెక్కాడనుకోరూ? అసలు వాళ్ళకు ఆ ఉద్దేశ్యం వుందో లేదో? అనేక అనుమానాలు వచ్చి వూరుకొనేవాడు.

ఎలాగయితేనేం మంచి రోజులు రాబోతున్నాయి. దేవుడి దయవల్ల ఈ ఉద్యోగం

వచ్చిందంటే, తను వాళ్ళింట్లోనే వుండి పోతాడు తనకొక ఆధారం ఏర్పడుతుంది గనుక పెళ్ళి గురించి కృష్ణమూర్తిని కదిలించవచ్చు

"సారధీ! భోజనం చెయ్యవూ?" అంటున్నాడు విజయ్

సారధి ఆలోచనల తీగ తెగిపోయింది

బస్సు ఆగి వుంది టైమ్ పన్నెండు న్నర అయ్యింది తనింతసేపూ ఊహా లోకంలోనే వున్నాడన్న మాట తనలో తను నవ్వుకుని సీటులోంచి పైకి లేచాడు సారధి.

భోజనాలు పూర్తయ్యాక బయలు దేరింది బస్సు

* * *

పది నిముషాలు ఆలస్యంగా వెళ్ళి వుంటే కృష్ణమూర్తి ఆఫీసునుంచి ఇంటికి వెళ్ళిపోయి వుండేవాడు

కృష్ణమూర్తిని గుర్తుపట్టలేదు సారధి చాలా మారిపోయాడు. ముసలి ఏనుగులా చిక్కిపోయాడు కళ్ళు గుంటలు పడి వున్నాయి

పార్ధసారధిని చూసి చాలా సంతోషించాడు కృష్ణమూర్తి

"ఏమిటోయ్ అలా చిక్కిపోయావ్?" అన్నాడు సారధి

నవ్వి వూరుకున్నాడు కృష్ణమూర్తి

తను వచ్చిన పని చెప్పాడు సారధి.

కృష్ణమూర్తి 'వూఁ' కొట్టాడు.

ఇద్దరూ ఇంటికి బయల్దేరారు

కృష్ణమూర్తి నెమ్మదిగా మాట్లాడుతున్నాడు

గంభీరంగా, హుందాగా మాట్లాడే కృష్ణమూర్తే నాఁ నెమ్మదిగా తూచి, తూచి మాట్లాడుతున్నాడు కోడెదూడలా ఎప్పుడూ చలాకీగా వుండేవాడేనా భారంగా అడుగులు వేస్తున్నాడు!

నాలుగేళ్ళనాటి కృష్ణమూర్తికీ, ఇప్పటి కృష్ణమూర్తికీ ఎంతో తేడా కనిపించింది. అతన్ని చూచి చలించిపోయాడు సారధి

"ఇల్లు చాలా దూరం" అని రిక్షా మాట్లాడాడు కృష్ణమూర్తి

పార్ధసారధి రిక్షాలో కూర్చున్నాడు

వెనక సైకిల్ మీద బయలుదేరాడు కృష్ణమూర్తి

సీతారామ్‌బాగ్‌లో ఆగింది రిక్షా

పాడుబడిన దేవాలయం చింతచెట్ల తోపు ఎప్పటివో పాత యిళ్ళు రోడ్లు మురికిగా వున్నాయి హైదరాబాద్ వచ్చానా? లేక హంపీ వచ్చానా? అనుకున్నాడు సారధి

ఆ వాతావరణం చూసి సిటీ వచ్చానన్న అతని ఆనందం ఆవిరిలా మాయమైంది

కృష్ణమూర్తి వుంటున్న అద్దెకొంప చూసి నల్లమబ్బులతో మూసుకుపోయిన ఆకాశంలా అయ్యింది అతని ముఖం

ఎప్పటిదో పాత యిల్లు అందులో మూడు భాగాలున్నాయి వుండేవాళ్ళంతా దరిద్రులే. పిల్లాజెల్లాతో రణగొణ ధ్వనిగా వుంది

కృష్ణమూర్తి సైకిల్ ప్రహరీ గోడకు ఆనించి "రా" అన్నాడు పార్ధసారధిని

"అమ్మా! మన సారధి వచ్చాడు" అంటూ ఇంట్లోకి వెళ్లాడు కృష్ణమూర్తి.

"ఎవరూ? " అంటూ ఆమె బైట్కి



సినిమా పేరైతే 'అదృష్టవంతురాలు' గానీ అంత అదృష్టం కలిగినదానిలా కన్పించని ప్రభను వీక్షిస్తున్నారు చలం, దేవదాస్

వచ్చింది.

కృష్ణమూర్తి తల్లిని చూసి మరింత ఆశ్చర్యపోయాడు సారథి మేత లేక ఎండిపోయిన ఆవులా కన్పించింది ఆమె

"రా, సారథీ అమ్మా నాన్న బావున్నారా" అంటూ యింట్లోకి ఆహ్వానించింది

ఇల్లా అది, పావురాళ్ళుండే గూళ్ళు నయం అవి కాస్త అటూ యిటూ కదలడానికయినా వీలుంటుంది

రెండే గదులు

ముందు గదిలో చెక్క కుర్చీలో కూర్చున్నాడు సారథి

ఎవరీ క్రొత్త మనిషి, అన్నట్లు కిర్రుమని మూలిగిందది విరుగుతుందో ఏమోనని ఒదిగి కూర్చున్నాడు

ఆ కుర్చీ ప్రక్కనే నుక్కిమంచంలో శవంలా ఒక ముసలాయన పడుకొని వున్నాడు అస్థిపంజరానికి తోలు కుట్టి ప్రాణం పోసినట్లున్నాడు దేవుడు గడ్డం పెరిగిపోయి వుంది కాళ్ళు చేతులు పుల్లల్లా వున్నాయి గాజు గుడ్లు పెద్దవి చేసి చూశాడు

"ఆయనకి పక్షవాతం వచ్చింది" అంది ఆమె సారథి వంక చూస్తూ

కృష్ణమూర్తి తండ్రా?

ఎవరో అతని కడుపులో చెయ్యిపెట్టి దేవినట్లయింది

"కాఫీ."

కాలెత్తి చూశాడు సారథి.

రాధ కాఫీ గ్లాసు పట్టుకుని నిల్చుంది. అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. ఆ

నీళ్ళు లైటు కాంతికి తళతళ మెరుస్తు న్నాయి తల త్రిప్పుకుని తుడుచుకున్నాడు

ఆమె రాధ కాదు అనిపించింది వడిలిపోయిన లేత తమలపాకులా వుంది శరీరం నల్లకప్పు వేసి పోయింది ముఖంలో కళ లేదు చింపిరి జుట్టు, చిరిగిన చీర, గాజుల్లేని మొండి చేతులు అన్నం పెట్టకుండా జైల్లో వుంచిన మని షిలా వుంది

ఎంత బాగా బ్రతికిన కుటుంబం ఎలా అయిపోయింది?

అన్నం తినబుద్ధికాలేదు కాని ఏమను కుంటారో అని కొంచెం తిని అయిందని పించాడు

పట్టు పరుపు మీద పవ్వళించాలని వచ్చిన వాడికి కటిక నేల ఎదురయినట్లు మధురమైన పాయసం త్రాగాలని ఆరాట పడివస్తే ఉప్పు నీళ్ళు త్రాగవలసి వచ్చి నట్లు, కమ్మటి కలలు కందామని నిద్ర పోతే పీడకలలు కన్నట్లు అయ్యింది

కృష్ణమూర్తి తల్లి ఇంటి విషయాలు ఏవేవో అడుగుతుంటే మ్రొక్కు తీర్చు కున్నట్లు సమాధానం చెప్పాడు

ఆ రాత్రి—

వరండాలో మంచం వేశారు పడు కున్నాడన్న మాటేగాని నిద్ర పట్టడం లేదు సారధికి

లోపల నుంచి నెమ్మదిగా మాటలు వినిపిస్తున్నాయి

"ఆ ఉద్యోగం ఏదో అయ్యేటట్లు చూడు మన రాధని యిచ్చి చేద్దాం ఏదో ఒక ఎకరం మిగిలిందిగా అది అమ్మేస్తే ఇది ఒకింటిది అవుతుంది " కృష్ణ మూర్తి తల్లి అంటూ వుంది.

"పిల్ల పెళ్ళి చూస్తానో లేదో?" మంచ ములో ముసలాయన గొణుక్కున్నాడు.

"ఉద్యోగం ఎలా వస్తుందమ్మా! డబ్బుగాని, రికమండేషన్‌గాని వుండాలి మనకి ఆ రెండూ లేవు" అన్నాడు కృష్ణ మూర్తి

చేదుమాత్ర మింగినవాడిలా వంకర తిరిగి కడుపులో కాళ్ళు పెట్టుకొని పడుకు న్నాడు సారధి

* * *

రాధకు నిద్ర పట్టడం లేదు

తేనె బొట్టుల్లాంటి ఆలోచనలు మంచు తెరల మధ్య అస్పష్టంగా అతని రూపం సముద్రంలోని అల్లా కళ్ళల్లోనే కలలు—

ఎన్నాళ్ళయింది సారధిని చూసి?

అతని అనురాగపు పలకరింపు కోసం ప్రేమగా చూసే అతని కళ్ళ కోసం ఆమె ఆత్రుత పడసాగింది

కాని నిజంగా తనను సారధి పెళ్ళి చేసుకుంటాడా?

ఏమో?

"నువ్వంటే నాకు ఎంత ఇష్టమో! ఎలా చెప్పను రాధా?" అన్నవాడేనా కనీసం పలకరించనైనా లేదు మొఖం వంక చూడ్డానికే వెరుస్తున్నాడేం?

అర్ధరాత్రి అయ్యింది అందరూ నిద్ర పోతున్నారు రాధ లేచి వరండాలోకి వచ్చింది

రాధ చెయ్యి తగిలి కళ్లు తెరిచాడు సారధి.

గోడకు బెడ్‌లైటు వెలుగుతోంది

అతను ఆశ్చర్యాన్ని కళ్ళల్లోనూ,

పెదవుల్లోనూ ప్రదర్శించాడు.

ఆమె ముఖంలో కాంతి తగ్గినా, కళ్లల్లో ఆత్మీయత, అనురాగం తొణికిసలాడుతున్నాయి

ఆమె చూపులు అతన్ని తడుముతూ వున్నాయి

కళ్ళు పలకవు కాబట్టి ఆమె నోరు విప్పింది ఎంతకాలంగానో అణగిపోయి వున్న ప్రేమానురాగాలు ఒక్కసారిగా పొంగి పొర్లుతున్నట్లుగా ఆమె పెదవులు కదిలాయి

"నన్ను మర్చిపోయావా సారధీ?" ఆ మాటల్లో ఆశ, నిరాశ, అనురాగం ఆవేదన మిశితమై ప్రస్ఫుటమయ్యాయి.

ఆమె చూపుల్లోని జేలతనం, అతని గుండెల్లో గుచ్చుకొంది

లేచి కూర్చున్నాడు

ఆకాశంలో చీకటి అలుముకుంటున్నట్లు, నిరాశ అతని హృదయాన్ని చీకటి చేసింది

"చూస్తూ చూస్తూ బురదలో ఎలా కాలువెయ్యడం దరిద్రం అది బురద గూడా కాదు ఊబి పోనీ తనైనా వున్నవాడా అంటే వుహూఁ సన్యాసీ సన్యాసీ రాచుకుంటే బూడిద రాలుతుంది పుట్టిన దగ్గర్నుంచీ అన్నీ కష్టాలే కాస్త కలిగిన వాళ్ళ ఇంటికి అల్లుడైతే సుఖపడవచ్చనుకున్నాడు ఆ ఆశా నిరాశయింది"

సారధి కళ్ళల్లో అసంతృప్తి, ముఖంలో విషాదం, పెదవుల్లో శోకభారం

తను వెదుకుతున్నదేదీ అతనిలో కనిపించలేదు రాధకి

"ఎలా మర్చిపోగలను రాధా!" అని ఆమె తలమీద చెయ్యివేశాడు ఒక క్షణం ఆగి మళ్ళీ, "మీరంతా నన్ను మర్చిపోయారుగా ఈ నాలుగేళ్ళూ ఎదురు చూసి, ఎదురు చూసి కళ్ళు కాయలు కాచాయి మనం అడిగితే చులకనైపోతాం అంది మా అమ్మ. మీ అమ్మ, నాన్న కబురు చేస్తారేమో అంటే అదీ లేదు చివరకి వేరే సంబంధం కుదిరింది రాధా!" అన్నాడు సారధి

నెత్తిన పిడుగు పడిన చెట్టులా వణికిపోయింది రాధ

అతని మాటలు వాడి బాణాల్లా ఆమె హృదయానికి గుచ్చుకొన్నాయి

కన్నీళ్ళ పొరల మధ్య నీటిలో నీడలాగా అస్పష్టంగా కన్పించాడు సారధి

ఆమె గుండెల్లో గుబాళించిన గులాబులు నేల రాలాయి

తియ్యటి కలలన్నీ పీడకలలయ్యాయి

అమృతంలో గరళం ఒలికింది

రాధ మొఖాన్ని చేతులతో కప్పుకొని వెళ్ళిపోయింది

* * *

తెల్లవారింది

సారధి స్నానం చేసేసరికి, కృష్ణమూర్తి హోటల్ నుంచి టిఫిన్ తెచ్చి పెట్టాడు.

కృష్ణమూర్తి తల్లి కాఫీ ఇచ్చింది

"రాధకు వంట్లో బాగాలేదురా! వచ్చేటప్పుడు రొట్టె పట్టుకురా!" అంటోంది కృష్ణమూర్తి తల్లి

కృష్ణమూర్తి 'వూఁ' కొట్టాడు.

సారధి లోపలకు చూశాడు మంచం

మీద రాధ కళ్ళు మూసుకుని పడుకుని వుంది

రాధ కళ్ళు తెరిచింది ఎదురుగుండా డేట్ క్యాలెండర్ కన్పించింది ఆ రోజు 31 వ తారీఖు నెలలో ఆఖరు రోజు రొట్టె తేవడానికి కూడా అన్నయ్య దగ్గర డబ్బులుండవు

సారధి సూట్ కేస్ సర్దుకుంటున్నాడు 'రెండు రోజులు వుండవూ' అంటోంది అమ్మ

వెళ్ళిపోతున్నాడు

గుండెల్ని పెకలించి, మనసుని కదిలించిన వ్యక్తి ఏమీ ఎరగనట్లు వెళ్ళిపోతున్నాడు

గాలివానలో మొక్కలా కంపించిపోతోంది రాధ

ఎన్ని కలలు, ఎన్ని జ్ఞాపకాలు, మనోహర హర్మ్యాలు కూలిపోతున్నాయ్ ఆశ హారతి కర్పూరంలా హరించుకుపోతోంది

గాలివానప్పుడు మేఘాలు ఘూర్ణిల్లుతాయి పిడుగులు పడినప్పుడు చెట్లు ఫెళ, ఫెళా రవంతో కూలిపోతోంది కసాయివాడు కత్తి ఎత్తినప్పుడు మేక దీనంగా అరుస్తుంది కాని తన గుండెలు పగిలిపోతున్నా కంట తడిపెట్టగూడదు మనసు ముక్కలవుతున్నా మూలగకూడదు శరీరం మంటల్లో కాలిపోతున్నా నోరు మెదపగూడదు.

పార్థసారధి సూట్ కేస్ చేత్తో పట్టుకుని వెళ్ళొస్తానని అందరికీ చెప్పాడు

రాధ దగ్గరికి వచ్చాడు సారధి

రాధ లేచి కూర్చోబోయింది

"ఫరవాలేదు పడుకో! ఎలా వుంది వంట్లో?"

రాధ మాట్లాడలేదు

"నే వెళ్ళొస్తా రాధా?"

రాధ పిచ్చిదానిలా నవ్వింది

హృదయంలో రగిలిన అగ్ని దహించుతున్నా పైకి పొగగూడా కనిపించకుండా దిగమ్రింగింది

శరీరంలో లావా ప్రవహిస్తున్నా, పైకి ప్రశాంతంగా వున్న కోనేరులా కన్పించింది

"నీ పెళ్ళికి మమ్మల్ని పిలుస్తావుగదూ?" అంది

కూతురి వంక విస్తుపోయి చూసింది తల్లి

తడబడే కాళ్ళతో తుపాన్‌లా దూసుకుని బైటకు వచ్చాడు

* * *

ఇంటర్వ్యూ అయిపోయింది.

ఆ ఉద్యోగం వచ్చే ఆశ ఏమీ లేదు. కృష్ణమూర్తి అన్నట్లు తమ వద్ద డబ్బు లేదు రికమండేషన్ లేదు ఎలా వస్తుంది ఉద్యోగం?

సాయంత్రం ఆరింటికి బస్సు వుంది.

కృష్ణమూర్తి బస్ స్టాండులో వుంటానని చెప్పాడు అనుకుంటూ రిక్షా వేసుకుని బస్ డిపోకి బయల్దేరాడు సారధి

సాయంత్రం ఐదున్నరయింది

కోటీ సెంటర్లో జనం సముద్ర కెరటాల్లా వున్నారు బస్సుల కోసం బడిపిల్లలు, ఉద్యోగులు బారులు తీర్చి నిల్చున్నారు స్టేజీల దగ్గర టాక్సీలు, ఆటో రిక్షాలు పిల్చినా పలకకుండా వెళ్ళిపోతున్నాయి. వచ్చిన బస్సులు నిండి, ఫుట్



బోర్డు మీద వ్రేలాడుతున్నారు జనం

రోడ్ మీద యాక్సిడెంట్ జరిగింది ఎవరో టాక్సీక్రింద పడ్డారు జనం గుంపులుగా జేరారు ట్రాఫిక్ ఆగి పోయింది

సారధి ఎక్కిన రిక్షా కూడా ఆగి పోయింది అతను రిక్షా దిగి గుంపులోకి జొరబడ్డాడు

నెత్తుటి మడుగులో టాక్సీ క్రింద శవంలా పడి వున్నాడు కృష్ణమూర్తి అతని డొక్కు సైకిలు తుక్కు తుక్కయి పోయి వుంది

సారధికి క్షణంసేపు కాలం స్తంభించి నట్లయింది కృష్ణమూర్తివంక చూస్తుంటే భయం వేసింది

అతను తన కోసం బస్ డిపోకు వస్తూ ప్రమాదానికి గురయ్యాడన్నమాట'

"చచ్చినట్లే వున్నాడు పాపం'"

ఎవరో అంటున్నారు

సారధి గుండెలు భయంగా కొట్టుకు న్నాయి

కాళ్ళల్లో వణుకు పుట్టింది

గొంతు రుద్ధమయింది

జీవితం నీటి బుగ్గలాగ దుర్బలంగా కన్పించింది

గాలికి అల్లల్లాడేదే మనిషి బ్రతుకు అనుకున్నాడు

కృష్ణమూర్తి చనిపోయాడా'

ఎంత బాధగా వుంది తనకి' మనసున్న వాడికే ఆ బాధ'

తనింక కృష్ణమూర్తి మొఖం చూడ లేడు. ఆ బాధ భరించడం తన వల్ల కాదు గుండెరాయి చేసుకున్న వాళ్ళు తప్ప తనలాటి దుర్బలులు ఇటువంటి

క్లిష్టపరిస్థితుల్ని ఎదుర్కోలేరు

ఇప్పుడా శవాన్ని పోలీసులు హాస్పటల్‌కి పంపుతారు వాళ్ళు పోస్టుమార్టం చేస్తారు శవాన్ని బంధువుల కిచ్చివేస్తారు. ఆఫీసులో తోటి ఉద్యోగులు సానుభూతి చూపిస్తారు తలా కాస్త వేసుకుని ఎలాగో శవ సంస్కారాలు ముగిస్తారు.

తను వుండి చేసేది ఏముంది? చేసేది లేకపోగా చేతి చమురు గూడా పడ వచ్చును

సారధి గుంపులోంచి తప్పుకుని వచ్చి రిక్షా ఎక్కి కూర్చున్నాడు

"ఎవరు సార్?" అన్నాడు రిక్షావాలా

"ఏమో ఎవరో? ఎలా తెలుస్తుంది? అరె రె అప్పుడే అయిదూ ముప్పావు అయ్యిందే తొందరగా పోనీ బస్సు పై మయ్యింది" అంటూ తొందర చేశాడు సారధి

రోడ్డు ప్రక్క నుంచి ఎలాగో వీలు చూసుకొని రిక్షా లాగించాడు రిక్షావాలా

* * *

కథ అంతటితో అయిపోలేదు.

మరొక నాలుగేళ్ళకు పొడిగింది

హైదరాబాద్ ఆబిడ్ సెంటర్ జన సమర్దంగా వున్న సాయంకాల సమయం ఒక టాక్సీ ఒక వ్యక్తి వెనక సడన్ బ్రేక్‌తో ఆగింది

ఆ వ్యక్తి తూలి పడబోయి తమాయించుకున్నాడు

"ఏరా! ఇంటి దగ్గర చెప్పి వచ్చావా?" అన్నాడు డ్రైవర్ కోపంగా

"చెప్పే వచ్చాను" అన్నాడా వ్యక్తి

టాక్సీలో కూర్చున్న యువతి కుతూహలంగా అతన్ని చూసింది అతని గడ్డం మాసి వుంది, బట్టలు నలిగి, మురికి పట్టి వున్నాయి నిరాశా, నిస్పృహ అతని కళ్ళల్లో తాండవిస్తున్నాయి

అంతలో అతని కళ్ళు పాల నురగల్లా తెల్లబడ్డాయి మొఖంలోకి జీవకళ వచ్చింది,

టాక్సీ డోర్ దగ్గరగా వచ్చి "రాధా!" అన్నాడు

రాధ అతన్ని పరీక్షగా చూపి "సారధీ, నువ్వా?" అంటూ టాక్సీ తలుపు తీసి "ఎక్కు" అంది

సారధి మారు మాట్లాడకుండా ఎక్కి కూర్చున్నాడు

రాధలో చాలా మార్పు వచ్చింది ఆమె చూపుల్లో కాంతి కన్పిస్తోంది శరీరం మేలిమి బంగారంలా మెరుస్తూంది ముట్టుకుంటే మాసిపోయే మల్లెపూల్లా వున్నాయి ఆమె చెక్కిళ్ళు బిగుతుగా తొడుక్కున్న జాకెట్టు, పల్చటి చీరలో కళ్ళు త్రిప్పుకోలేనంత అందంగా కన్పించింది చూస్తుంటే మనసు అదుపు తప్పేంత ఆకర్షణీయంగా వుంది


ఆమె ఎడమ చేతికి రిస్టు వాచీ వుంది కుడిచేతికి నాలుగు బంగారు గాజులున్నాయి మెడలో సన్నటి గొలుసు వుంది చేతిలో వ్యానిటీ బ్యాగ్ వుంది

సారధి ఆశ్చర్యంలో మునిగిపోతున్నాడు

"ఇప్పుడు చెప్పు ఇక్కడున్నావేం?" అంది రాధ

సారధి తన కథ చెప్పాడు.

ఉద్యోగం ఇప్పించే షరతుమీద పెళ్ళి



చేసుకున్నాడు ఇక్కడే ఒక కంపెనీలో ఉద్యోగం వేయించాడు మామగారు

సారధి తండ్రి స్కూల్ మాష్టర్‌గా రిటైర్ అయ్యాడు కాని క్షయవ్యాధి వచ్చింది తల్లికి ఆరోగ్యం బాగా లేదు వచ్చిన జీతం తండ్రికి వచ్చే పింఛనూ అంతా టానిక్‌లకు పాలకి పళ్ళకి చాలడం లేదు అప్పులు పెరిగిపోయాయి

తప్పనిసరి అయిన పరిస్థితుల్లో అవి నీతికి పాల్పడ్డాడు

ఫలితంగా సస్పెండ్ చేశారు వారం రోజులయ్యింది

ఈ దరిద్రం బాధ తట్టుకోలేక యీ రోజు చావాలనే బయల్దేరాడు

అంతా విని రాధ నవ్వింది

ఎంత కాలం కష్టపడను అంటూ కన్నీళ్ళు పెట్టుకున్నాడు సారధి

అసలు మనిషి పుట్టడమే కష్టాల కోసం అంది రాధ

సారధి మాట్లాడలేదు

నువ్వేమీ దిగులుపడకు సారధీ ఎల్లుండి మామూలుగా కంపెనీ కెళ్ళు నీ ఉద్యోగం నీకు రెడీగా వుంటుంది అంది రాధ

నమ్మలేనట్టు చూశాడు సారధి

ఏం నమ్మకం లేదా? సారధీ ఆ కంపెనీ మా బంధువులదే అంది రాధ

జారిపోతున్న జీవితాన్ని చేతిలో పెట్టి నట్లయింది

చీకట్లో మునిగిపోయిన వాడు వెలుగు లోకి వచ్చినట్లయింది

భయంకరంగా ఘీంకరిస్తూ తనని త్రొక్కడానికి వస్తున్న మదించిన ఏనుగు ఏ దివ్యశక్తికో లొంగిపోయి అతి విన

యంగా వంగిపోయి తన మెడలో పూల హారం వేసినట్లయింది.

ఏదో అడగాలని అతను నోరు తెరిచాడు కాని అడగలేకపోయాడు. బాధపడే కళ్ళతో చూశాడు.

"నా గురించి తెలుసుకోవాలనుకుంటున్నావు కదూ!" అని నవ్వి "మరొకసారి చెప్తాను" అంది రాధ.

"అంతా బాగున్నారా రాధా?"

"బాగున్నారు. నాన్న మంచంలో వున్నారు. అన్నయ్య కాళ్ళు విరగ్గొట్టుకుని చక్రాల బండిలో కూర్చుని వున్నాడు. అమ్మ మాత్రం లేదు. నాకు పెళ్ళికాలేదని దిగులుతో పోయింది."

ఆమె మొఖం చూశాక ఇంకేవీ అడగాలనిపించలేదు సారథికి.

ఇంటి దగ్గర దింపింది సారథిని. ఇంట్లోకి రమ్మంటే రాలేదు. మరొకసారి వస్తానని వెళ్ళిపోయింది.

*　　*　　*

సస్పెండయిన సారథి తిరిగి పనిలో చేరాడు.

ఒక నెల తిరక్కుండానే ప్రమోషన్ గూడా వచ్చింది.

గాలివాన వచ్చినట్లుగా ఒక ఆదివారం చిన్న కార్లో వచ్చి దిగింది రాధ.

దివినుంచి భువికి దిగివచ్చిన దేవతలా మెరిసిపోతున్నది.

"చూశావా! మీ ఇల్లు గుర్తుపట్టేశాను" అంది గర్వంగా.

సారథి చాలా సంతోషించాడు.

అతని తల్లి, తండ్రి చాలా ఆదరంగా చూశారు.

"నీ భార్యని చూపించలేదేం?" అంది రాధ.

సారథి తల్లి బావురుమంది.

సారథి బెడ్ రూమ్‌లోకి వెళ్ళిపోయాడు.

అతని వెనకనే వెళ్ళి భుజంమీద చెయ్యి వేసింది.

"అదిపోయి సంవత్సరం అయ్యింది" అన్నాడు బాధగా.

రాధ విచారపడింది. చాలా సానుభూతి చూపించింది. కొంచెంసేపు కూర్చుని "వస్తాను సారథీ" అని లేవబోయింది..

సారథి ఆమె చెయ్యి పట్టుకున్నాడు అకస్మాత్తుగా.

"రాధా!" అన్నాడు. అతని గొంతు ఎందుకో వణుకుతున్నది.

రాధ విచిత్రంగా చూసింది.

"నిన్ను పెళ్ళిచేసుకుంటాను" అన్నాడు ఆవేశంగా.

రాధ పక, పకా నవ్వింది. పిచ్చి, పిచ్చిగా నవ్వింది. విరగబడి నవ్వింది.

"పిచ్చి సారథీ!.... ఎంగిలి కూడు తింటావా?...." అని పిచ్చిగా నవ్వింది. కన్నీళ్ళు తుడుచుకుంటూ ఎలా వచ్చిందో అలాగే వెళ్ళిపోయింది రాధ.

గుండెల్లో రోకలి పోటు తగిలింది సారథికి.

ఎవరో తన గోళ్ళల్లో గుండుసూదులు గుచ్చుతున్నట్లూ, బతికుండగానే చర్మాన్ని వలుస్తున్నట్లు విలవిల్లాడిపోయాడు.

చీకటి భయంకరంగా చేతులు చాచుకుని ప్రపంచాన్ని కౌగలించుకుంది.

కిటికీలోంచి వచ్చిన గాలి అతన్ని ఓదార్చడానికా అన్నట్లు చల్లగా తగిలింది.

★

సీరియల్

స్నేహమంగళ

ఎ. శ్యామలారాణి

జరిగిన కథ: చిన్నతనంలోనే తల్లి దండ్రుల్ని పోగొట్టుకున్న మంగళకు అండగా నిలిచి ఆమె ఆస్తిపాస్తుల్ని సంరక్షించి ఆదరించాడు చౌదరి. రామం కుటుంబంలో దాదాపు ఒక మనిషిగా మసలేది మంగళ. రామం భార్య గౌరి అంటే ఎంతో అభిమానం. రామం తమ్ముడు రాజంటే ఎంతో అనురాగం ఆమెకు. రాజు చదువుకు డబ్బు సాయం చెయ్యాడానికి తనకున్న ఒక్క ఆధారమూ అయిన యిల్లు అమ్మేసింది మంగళ. పట్నంలో పెరిగి చదువుకున్న గౌరి, మురళీబాబును ప్రేమించీ అతన్ని పొందలేక పోయిందన్న విషయం ఒక సందర్భంలో గౌరే చెప్పింది మంగళకు. ఇల్లు అమ్మిన మంగళని తన యింట్లోనే వుండమన్నాడు రామం. మురళీబాబు వచ్చి గౌరిని కలుసుకొన్నాడు. గౌరి పిన్ని ఆడిన దుర్మార్గపు నాటకం కారణంగా మురళీబాబు తనను చేసుకోలేక పోయ్యాడని తెలిసిన గౌరి కలత చెందింది. తన స్నేహితురాలు కృష్ణవేణిని పడుపువృత్తిలోకి దింప ప్రయత్నిస్తున్న ఆమె తల్లికి నచ్చచెప్పి కాపాడింది మంగళ. కృష్ణవేణిని పొందాలని చూసిన రంగనాథానికి బుద్ధి చెప్పింది మంగళ. హఠాత్తుగా రామం మరణించాడు. ఆ బాధ తట్టుకోలేని రాజు మనశ్శాంతికోసమని చెప్పి గమ్యం లేని యాత్రకు బయల్దేరాడు. రంగనాథం మంగళపై పగబట్టాడు. డబ్బు చిక్కులు ఎక్కువై సతమత మవసాగారు మంగళ, గౌరి. పరిస్థితి చక్కదిద్దేందుకు తీవ్రంగా ప్రయత్నించ సాగింది మంగళ.

10

మంగళ ఇల్లు చేరేసరికి బాగా చీకటయి పోయింది. వసారాలో దీపం మసిబారి వెలుగుతూంది. లోపల్నుంచి ఇంకెవరిదో మగగొంతు నెమ్మదిగా వినిపిస్తూంది. వీధీ మెట్లదగ్గర కొచ్చేసరికి అది రంగనాథమని



తెలిసింది. లోపలకు వెళ్ళడం మాని అక్కడే నిలబడింది మంగళ, పై పళ్ళతో క్రింద పెదవి నొక్కిపట్టి.

గౌరి కంఠమేమిటో మామూలుగా లేదు. ఆవేశంగా- ఒక్కొక్కప్పుడు ఏడుపు నాపుకుంటూన్నట్టుగా ఉంది.

"ఇదా-మీ ఆదుకోడంలో ఆంతర్యం? రంగనాధంగారూ ఆ నోట్లు తీసుకొని వెంటనే వెళ్ళండి బయటకు."

"అరె, నేనేమన్నానని గౌరీ అంత కోపం!" రంగనాధం అనునయించబోతున్నాడు.

"ఇంకేమనాలి? మాటమాట సందునా మీ ఉద్దేశ్యం నాకు తెలుస్తూనే వుంది— 'నీ ముఖాన బొట్టు లేకపోతే నే చూడలేక పోతున్నాను, నాకోసమైనా అలంకరించుకో, నా డబ్బు నీ డబ్బు కాదా? మీరు నావాళ్ళు కాదా? నేను నీ వాడిని కాదా?' ఇవేకదండీ, మర్యాదస్తులాడవలసిన మాటలు?

రంగనాధంగారూ! మీరనుకున్నలాంటి ఆడదాన్ని కాను నేను. నా కొడుకు చావు బతుకుల్లో ఉన్న అనువు చూసుకొని, ఏదో డబ్బు సహాయంచేసి, నన్ను మీ గుప్పిట్లో పెట్టుకోవాలనుకోవడంలో మీరెంతనీచంగా దిగజారారో తెలుస్తూనే ఉంది. అది జాలి, దయ, అభిమానం సానుభూతి ఏవీ కావని తెలియనంత చవటదద్దమ్మని కాను నేను. ఆయువు మూడి నా కొడుకు చస్తే ఆ దుఃఖాన్నయినా భరిస్తాను కాని, మీ పాపిష్టి డబ్బుతో వాడికి వైద్యం మాత్రం చెయించను వెళ్ళండి. ఇంకా నా ఎదుటనుండి ఆ డబ్బు తియ్యకపోతే అగ్గిపుల్లంటించేస్తాను" శక్తిలా ఊగిపోతూంది గౌరి.

పళ్ళు పటపట కొరుకుతూ, కుడిచేతి పిడికిలిని, ఎడమచేతితో గట్టిగా అదిమి పట్టుకొని, తనను తాను నిగ్రహించుకుందికి ప్రయత్నిస్తూంది మంగళ.

"వెళ్ళండి-ఇంకా ఎందుకలా నిలబడే ఉన్నారు? మీరు ఆలస్యం చేస్తున్నకొద్దీ నేను అన్నంతపనీ చేస్తానో, అంతకంటే ఎక్కువే చేస్తానో తెలియదు- నాకు శివమెత్తించకండి, దిగండి ముందు నా గుమ్మం" అరచింది గట్టిగా గౌరి.

రంగనాధం నోట్లు జేబులో కుక్కుకున్నాడు. "నువ్వు చాలా పొరపాటుపడుతున్నావు గౌరీ! మగదిక్కు లేకుండా, వంటరిగా బతకడం కష్టమని కటిక నిజం చెప్తే అనరానిమాటలంటున్నావు నన్ను- నేనన్నదాన్లో తప్పేముందో మరోమారాలోచించి చూడు" మెల్లగా కంఠస్వరం తగ్గించి బ్రతిమాలుతున్నాడు రంగనాధం.

"ముందు నా గుమ్మం దిగి మాట్లాడండి!"

గౌరి రూపం ఎలా ఉందో కాని జడుసుకొన్నవాడిలా ఒక్క ఉదుటున బైటపడ్డాడు రంగనాధం. పులిమీద పుట్రలా మంగళ ఎదురుగా దర్శనమివ్వడంతో మరింత కంగారుపడిపోయి, కప్పిపుచ్చుకొంటూ, "విన్నావే కోడలా నేనన్నదాన్లో తప్పేముంది చెప్పు—కుర్రాడు చస్తాడో. ఏమో, పోనీ డబ్బెట్టి వైద్యం చేయించమ్మా అని ఆదుకోబోతే మీ గౌరమ్మ చూశావా ఎంత



ఎస్. ఎ. మూవీస్ నిర్మిస్తున్న 'కొల్లేటి కాపురం' చిత్రం షూటింగులో, ఈ ప్రయత్నానికి ఆశీస్సు లందజేస్తూన్న గుడి గోపురం ముందు అభ్యుదయ భావాలదర్శకుడు తిలక్, సాహసికుడు కృష్ణకు సూచనలిస్తున్న దృశ్యం.

లేని మాట్లాడుతూందో నన్ను-అ(," అని మంగళ ముఖంలోకి పరికించి చూసి ఒక్క క్షణం ఆగేడు. ఆ క్షణంలో అతనికి అదృశ్యమయ్యే శక్తి ఉంటే బాగుండు ననిపించి ఉంటుంది- లేదా, ఎదటివాళ్ళని భస్మీపటలం చేసే భస్మాసురహస్తం ఉన్నా బాగుండుననిపించే ఉంటుంది. రెండూ లేవు. మంగళ మాత్రం ఎదురుగానే ఉంది. గౌరి గడపలో నుంచుని, ఏం ప్రళయం ముంచుకొస్తుందో నని గడగడలాడుతూ చూస్తూంది.

"చూడు మావయ్యా- ఆరోజు నన్న మ్మవా రన్నావు. నిజంగా కాలేకపోయాను. కాని, ఈవాళ బ్రహ్మరాక్షసినవుతానేమో నని భయంగా ఉంది." మంగళ లంఘించి మీద కురకబోతూన్న సింహప్పిల్లలా కని పించిం దతనికి.

రంగనాధం క్షణం తికమకగా చూసాడు. ఏదో అర్థమైనట్లె చరచరా నడవబోతే అడుగులే తిన్నగా పడటం లేదు.

తరువాత సంగతు లెలా వున్నా మంగళ ఎంత సాహసానికైనా సంసిద్ధు రాలని తెలుసతనికి. చూడటానికి అంద రాడపిల్లల్లా కనిపించినా, దానిలో ఏదో పిశాచముందని ముందునుంచే అసలతని కనుమానం. అయినా అక్కడతను అవ మానపడి వెళ్ళినట్టు కన్పించాలంటే మరింత అవమానంగా తోచిందా సమ యంలో.

"ఇద్దరూ తెలివి తక్కువ ఆడవాళ్ళే- నేనేం జేయను? ఆ గుంటడ్ని కాస్త గుటుక్కు మనిపించేసి మొర్రోమంటే ఎవరికి నష్టం? నాకేం!" అని ఈసడించు కుంటూ, ఎలాగో ప్రాణాలరచేత పట్టుకుని గుమ్మం దాటి బయటకు పోయాడు.



మంగళ లోపలికొచ్చి కన్న పడుకున్న మంచం మీదే ఓ వారగా కూచుంది, మౌనంగా. వెంటనే రాజు గుర్తుకొచ్చాడు. 'మగ దిక్కులేని ఆడవాళ్ళంటే లోకాని కెంత చులకన! ఆ క్షణాన రాజే ఇంట్లో వుంటే, రంగనాథం కళ్ళు నెత్తికెక్కినట్టు అలా కూయగలిగేవాడా? ఒకవేళ పొర పాటు మాటేదన్నా నోరు జారితే, సున్నంలో కెముకలు లేకుండా విరగ దంతాడు రాజు అని భయపడడూ? అసలు మూసిన కన్ను తెరవని పసివాడి కోసం తామిన్ని పాట్లుపడవలసివచ్చేదా? అప్పులు చేసుకుంటూ అందరి దగ్గరా ఒదిగీ లొదిగీ తిరగవలసిన ఖర్మ పట్టేనా?' అజాపజా లేకుండా వెళ్ళిపోయిన రాజే అన్నిటికీ కారణంగా కనిపిస్తున్నాడు మంగళకు. అందులో ఈ మధ్య కన్న మాటిమాటికి బాబాయి గురించే అడుగుతున్నాడు. "ఆ కోరిక తీరకుండానే వీడు హరీమంటా డేమో మంగళా!" అని గౌరి నోట్లో చెంగు కుక్కుకుని ఏడుస్తూంటే మంగళకు అతని మీద కోపం మరింత ఉధృతమౌతుంది.

గౌరి వాడిపోయిన ముఖంతో కన్న మంచానికి చెయ్యాన్చుకుని నేల చతికిల పడి వుంది. ఆమె కళ్ళల్లో ఆశ అంత కంతకీ తరిగిపోతూంది. అప్పటికప్పుడు జరిగిన సంఘటన, తన నిస్సహాయత తలచుకుంటూన్న కొద్దీ దుఃఖం పొంగి పొర్లుకొస్తూంది. మంగళ దగ్గరగా వచ్చి భుజాలమీద చెయ్యేసి దన్నుగా అంది.

"నువ్వేం భయపడకు గౌరీ! 'వట్టి గొడ్డుకి అరుపు లెక్కువ'ని ఏదో అరిచాడే కాని, నే నుండగా వాడేమీ చెయ్యలేడు. బహుశః అందుకే కాబోలు, నన్ను బయటకు గెంటమన్నాడు. దాని వెనుకేదో కుతంత్రం ఉండి ఉంటుందని నా కప్పుడే అనుమానం వచ్చింది—అసలీవాళ నువ్వు ఎదురుగా లేకపోతే, మంగళ చేతిలో రంగనాధం చచ్చేట్ట అన్న వార్త ఈపాటికి పాలెమంతా పాకియుండును. తరువాత నా సంగతేమయినా కానీ—"

కన్న నీరసంగా మూలిగాడు. మంగళ లేచి వెళ్ళి బార్లీ నీళ్ళు తెచ్చి కన్నను లేపి తాగించింది. తాగిన రెండు నిముషాల్లో అంతా వాంతిచేసుకుని గీదరపెట్టి ఏడుపు ప్రారంభించాడు కన్న. ఎన్నెన్ని తీపి కబుర్లు చెప్పినా వాడూరకోటం లేదు. చివరికి ఏడ్చి ఏడ్చి అలసిపోయి ఏ రాత్రికో పడుకున్నాడు. వాడు నిద్రపోతున్నాడని తెలిశాక, దగ్గరగా వచ్చి నుదురు తాకి చూసింది గౌరి. ఒళ్ళు మరిగి పోతూంది జ్వరంతో.

"మంగళా, వీడు మళ్ళీ మనుషుల్లో పడతాడంటావా?" పొడారిపోతూన్న గొంతుతో దీనంగా అడిగింది.

ఆ మాటతో మంగళకు మరింత భయం అధికమైంది. అయినా తన భయాన్ని కప్పుకుంటూ "నువ్వట్టి పిరికిదానివి గౌరీ, జ్వరం రెండు రోజుల్లో తగ్గిపోతుందిగా. రేపు కృష్ణవేణి దగ్గర్నుంచి డబ్బు తెచ్చి డాక్టర్ని పిలిపించి మంచి మందులిప్పిస్తే ఇట్టే జ్వరం గిరం ఎగిరిపోతుంది. రెండు రోజుల్లో వాడంతట వాడే లేచి తిరుగు



తాడు చూడు!" అని అతి ధైర్యంగా చెప్పింది. మంగళ తోడు, ఆమె మాటలే గౌరికి దన్ను.

* * *

అప్పుడే తెలతెలవారుతూంది. ఇంకా చిరుచీకట్లు వదలనే లేదు. కృష్ణవేణి ఇంటికి పరుగెడుతూన్న మంగళ కాళ్ళు టక్కున ఆగిపోయాయి. కళ్ళు విశాలంగా చేసి క్షణంసేపు నిశితంగా చూసింది— 'సందేహం లేదు-ఆ ఎదురొస్తున్న కారు-ఆ రోజు వచ్చిన మురళీబాబుదే - తనకు బాగా జ్ఞాపకముంది.' ఒక్కసారి మంగళ మెదడులో జిగేల్‌మంది.

తన కెదురొస్తున్నవా డొక డాక్టరు. కన్నని బ్రతికించడానికి భగవంతుడే ఈ రూపంలో వచ్చి వుండాలి - కాని, గౌరి రావద్దని నిష్కర్షగా చెప్పేసింది కదా— ఇతను వస్తాడా? రాకపోతే? మంగళ రెండు చేతులూ గట్టిగా ఊపుతూ రోడ్డుకి అడ్డంగా వచ్చి "ఆపండాపండి" అని కేకేసింది మరో ఆలోచన మాని.

కారాగింది. మురళీబాబు డోర్ తెరచి దిగివచ్చి మంగళ నెగాదిగా చూసి "ఎవర్నువ్వు?" అన్నాడు.

"మీ పేరు మురళీబాబు కదూ! మీరు డాక్టరు కాదూ!" 'డాక్టర్' అన్న మాట నోరారా పలికింది సంతోషంగా మంగళ.

"అవును - నీ కెలా తెలుసు నన్ను?" ఆశ్చర్యంగా చూశాడు మురళీబాబు.

"ఆ రోజు గౌరి - మిమ్మల్నెప్పుడూ రావద్దన్నమాట నిజమే కాని - కాని మీరు డాక్టరు కదా - ఒక రోగిని చూడ్డానికి డాక్టరుగా రాలేరా?" వేడికోలుగా మంగళ అలా ప్రాధేయపడుతూంటే, తికమకగా చూస్తూ



"అసలింతకీ నువ్వెవరో నాకు తెలియదు!" అన్నాడు. గౌరి గురించి మాట్లాడుతూంటే ఇవన్నీ ఈ పిల్లకెలా తెలుసని,మురళి గుండెలు దడ దడలాడేయి.

"మీ గురించి నాకంతా తెలుసు-నాకు గౌరి అన్నీ చెప్పింది. నా పేరు సర్వమంగళ. గౌరి నేను ఒక తల్లి పిల్లలం కాకపోయినా, అక్కచెల్లెళ్ళలాగే ఉంటాం" 'నాకంతా తెలుస'ని మంగళ ఎప్పుడందో ఇంత భీకరంగా నిల్చున్న మురళిబాబు ఒక్కసారి దీనాతిదీనంగా మారిపోయాడు.

"రాత్రి పొరుగూర్లో అర్జంటు కేసు చూడవలసొచ్చి ఇలా వచ్చాను. వద్దన్నా, పొమ్మన్నా సరే గౌరి నొకసారి చూసి పోవాలనే యిటొస్తున్నాను" అన్నాడు సంజాయిషీ చెప్పుకుంటున్నట్టుగా.

అంతలోనే మంగళ ముఖం వివర్ణమయింది. "ఈమధ్య ఏం జరిగిందో మీకు తెలియదుకదూ?" బెదురుగా అడిగింది.

"ఏం-ఏమయింది?" ఆత్రంగా అడిగాడు మురళిబాబు.

"మీరు, మీరు, గౌరిని చూడగలరానని—" కొద్దిగా ఆగింది మంగళ.

"ఏమయింది - చెప్పు?" మంగళ పెదవులకేసి భయంగా చూస్తున్నాడు మురళిబాబు.

మంగళ చెప్పవలసినదేదో చెప్పింది. అతని ముఖం మరింత ఎర్రగా అయిపోయింది. సన్నగా వణుకుతున్నాడు. గాభరాగా చేతి రుమాలుతో ముఖం అదేపనిగా రుద్దేసుకుంటున్నాడు-ఎర్రని ఆ కళ్ళల్లోంచి నీళ్ళెప్పుడు బయటకొచ్చి, ఆ చేతిగుడ్డలో ఇంకిపోతున్నాయో!

ఒకటి, రెండు, ఐదు, పది నిముషాలు మౌనంగా దొర్లిపోయాయి.

అతనొక్కసారి తల విదిలించుకుని వెనుతిరిగి కారు తలుపుమీద చెయ్యి వేసాడు.

"వెళ్ళిపోతున్నారా?" దుఃఖాన్నాపుకుంటూ అడిగింది మంగళ. జాలిగా చూసాడతను. గన్నేరుపువ్వులా ఎర్రవారి ఉంది ముఖం.

"ఏ ముఖం పెట్టుకుని వారి దగ్గరకు వెళ్ళనిక! ఏం మాట్లాడను, ఏమని ఓదార్చను, వద్దు, నే రాకపోవటమే మంచిది."

"కానీ, ఇప్పటి పరిస్థితి మీకు తెలియదు. మీరెలాగైనా ఒక్కసారి వస్తే చాలు. దేవుడే మీ రూపంలో వచ్చాడని తప్పక గౌరి సంతోషిస్తుంది. గౌరికిప్పుడీ లోకంలో 'నా' అని చెప్పుకుందికి ఆ పసివాడు తప్ప ఇంకెవరూ లేరు. వాడేమో ప్రాణాపాయస్థితిలో ఉన్నాడు. పదిరోజుల్నించి మూసిన కన్ను తెరవటంలేదు. ఇదా పల్లెటూరు. సరియైన వైద్యం చేయించగల తాహతు, అవకాశం మాకు లేవు. ఏ క్షణాన వాడు గుటుక్కుమంటాడో నని ప్రాణాలు పిడికిట్లో పెట్టుకుని ఉన్నాం. మీరొచ్చి వాడిని కాపాడకపోతే మా బతుకు లింకా చీకటయిపోతాయి. ఈ ఒక్క ఉపకారం చేస్తే జన్మజన్మలకీ మీ మేలు మరచిపోను" రెండు చేతులూ జోడించి బ్రతిమాలుకుంది మంగళ.



మురళీబాబు కళ్ళు మూసుకుని మవునంగా నిల్చున్నాడు. మంగళ ప్రతీ లిప్తనీ లెక్కించుకుంటూ ప్రతిమలా నిల్చుని అతన్నే చూస్తూంది.

"పద వెళ్దాం!" అన్నాడు మురళీబాబు. మంగళ ఆనందానికి అంతు లేకపోయింది. మురళీబాబు ముఖంలో ఇప్పుడు దీనత్వం లేదు - ఆవేదన లేదు - అలజడి లేదు. ఎవరో గొప్ప యోగిలా కనుపించాడా సమయంలో మంగళ కంటికి.

"మీ ఉపకారం " ఏదో అనబోయింది మంగళ.

"తప్పు-అలా అనకు-ఇందులో నా స్వార్ధముంది. నావల్ల గౌరికేమాత్రం మేలు కలిగి, ఆమె సంతోషించినా, పశ్చాత్తాపంతో కుళ్ళిపోతున్న నాకు మనశ్శాంతి లభిస్తుందన్న ఆశతోనే వస్తున్నాను - పద వేగం" అన్నాడు మురళీబాబు.

* * *

ఊహించని విధంగా మరోమారు ఎదుటపడిన మురళిని చూసి, కాసేపు నిర్ఘాంతపోయింది గౌరి. ఒక్కసారి భోరున ఏడుస్తూ ఏమేమో చెప్పుకుని అతనివల్ల ఊరట పొందాలనిపించింది. ఏమీ చెయ్యలేక శిలావిగ్రహంలా చూస్తూ నిలబడింది. కళ్ళు దాటిరాని కన్నీళ్ళు, పెదవులు దాటిరాని మాటలు మురళి చూడగల్గాడు, వినగలిగాడు.

అయినా అతను చలించలేదు. తెచ్చిపెట్టుకున్న బింకం ఏమాత్రం దిగజారలేదు. సన్నని - చిరునవ్వురేఖ మెరిసిందతనీ ముఖమండలంలో. ఆ నవ్వులో ఎన్ని వేదనలో - ఎన్ని కన్నీళ్ళో - ఇంకెన్నెన్ని నిట్టూర్పులో - మరింకెన్ని ఓదా



ర్పులో - ఎవరు చెప్ప గలరు? చెప్పనవసరం లేకుండా తెలుసుకోగల గౌరి మనసు తడిసి ముద్ద యింది.

మంచంలో వాడిన కలువ కాడలా ముడుచు కుని పడుకున్న బలహీన మైన చేతిని, బలిష్ఠమైన తనచేతితో సుతా రంగా పట్టుకున్నాడు మురళి. అతను నాడి చూస్తున్నా, దైవప్రార్థన చేస్తున్నట్టే తోచింది మంగళకి.

టెంపరేచరు చూసి, పూర్తిగా రోగిని పరీక్షించి, ఒక నిశ్చయానికి వచ్చి, మెడికల్ కిట్ తెరచి, సిరెంజి తీసి ఒక ఇంజక్షనిచ్చాడు మురళిబాబు. కన్న పీలగా మూలిగి మళ్ళీ పడుకున్నాడు. ఆ మూలుగు గౌరిలో మరింత భయాన్ని రేపింది. "బాబూ!" అంటూ ఆత్రంగా దగ్గర కొచ్చింది.

"భయపడకు గౌరీ-ఏమీ ఫరవాలేదు" దృఢంగా అన్నాడు మురళి.

"వాడు బ్రతుకుతా డంటావా మురళీ! ఏమో, నేను నమ్మలేకపోతున్నాను. అనవసరంగా మళ్ళీ నాలో ఆశలు పెంచకు - నేను పెట్టుకున్న ఆశలన్నీ అలాగే నీరు కారిపోయాయి మురళీ - అందుకే నేను నమ్మలేక పోతున్నాను" వణుకుతూన్న కంఠంతో గౌరి అన్నమాటలు సమ్మెట పోట్లలా తగిలా యతని హృదయానికి. కాసేపు నిస్తేజంగా అయిపోయిం దతని ముఖం. ఎలాగో తడబడుతూ కాసేపు తర్వాత అన్నాడు:

"నువ్వు నన్ను నమ్మలేకపోవచ్చు గౌరీ-కానీ-కానీ-నా వైద్యంమీద నమ్మక ముంచు చాలు" ఎలాగో తడబడుతూ అన్నాడు.

'నేను ఏడవగలుగుతున్నాను-అతను మగవాడు-అందుకే ఏడవలేక పోతున్నాడు' అనిపించిన గౌరికి ఇంకా దుఃఖం పొంగు కొచ్చింది.

మురళి బ్యాగులోంచి కొన్ని మందులు తీసి మంగళ చేతికిచ్చి ఎప్పుడెప్పు డెలా వెయ్యాలో చెప్తున్నాడు. మంగళ తలూపి శ్రద్ధగా వింటూంది. మురళిబాబు బ్యాగు మూసి లేచాడు - ఏదో చెప్పాలని గౌరికేసి తిరిగాడు. గౌరి వెక్కుతూ, పైటచెంగుతో కళ్ళు తుడుచుకుంటూంది.

"గౌరీ, నీకంతగా నా వైద్యంమీద కూడా నమ్మకం లేకపోతే మరొక మంచి డాక్టర్ని తీసుకొస్తాను. నువ్వు దేనికీ అధైర్యపడకు" అన్నాడు

గౌరి ముఖంలో క్షమాపణ కనుపించింది. "నా మనసుకి బొత్తిగా స్థిమితం లేక ఏమంటున్నానో నాకే తెలియడంలేదు మురళీ. నువ్వేమీ మనసు కష్టపెట్టుకోకు. వాడికి బతికి, బట్టకట్టే యోగమే వుంటే, నీ చేతులోనే కళ్ళు తెరవాలి వాడు."

ఆనందంతో మురళి కళ్ళు మెరిసాయి.

"భయపడవలసిన పరిస్థితి కాదు గౌరీ! నువ్వు ధైర్యంగా ఉండు - ఏమీ ఫరవాలేదు. నేను సాయంకాలం మళ్ళీ వస్తాను. స్వంతంగా నర్సింగ్ హోమ్ తెరిచాను. ఇద్దరు డాక్టర్లనికూడా అప్పాయింట్ చేసాను. వాళ్ళకి కేసులప్పగించి నేను తప్పకుండా వస్తాను. వెళ్ళొస్తా మంగళా!" అని వెళ్ళిపోయాడు.

మంగళ మురళిబాబుని కలిసిన వైన

మంతా చెప్పింది. "పిన్ని" అని కన్న హీనస్వరంతో పిలుస్తున్నాడు. కారు మబ్బులు విడి, వెలుగుకిరణాలు ప్రసరిస్తున్నట్టుగా ఇద్దరి ముఖంలోనూ ఆనందం తాండవమాడింది.

*　　　*　　　*

నిముషాలమీద మురళి వచ్చివెళ్ళిన వైనం ఊరల్లా అల్లుకుపోయింది. మంగళ దగ్గర చనువున్నవాళ్ళు ఏకంగా ఇంటి కొచ్చే వివరాలు సేకరించుకున్నారు. మంగళకి చాలా గర్వంగా ఉందావేళ - ఊరు ఊరంతటికీ సిగ్గొచ్చేలా అయిందని చాలా సంబరంగా ఉంది లోపల. ఇక తమకేమీ భయం లేదని మహాధైర్యంగా ఉంది.

"అయితే మన గౌరమ్మ కింతంత పెద్ద స్నేహాలున్నాయన్నమాట!" అని బుగ్గలు నొక్కుకుంది ఆదిలక్ష్మి.

"లేకపోతే ఏమనుకుంటున్నావు? పట్నంలో ఇంకా చాలామంది ఉన్నారు అలాంటి స్నేహితులు. గౌరి మనలాంటి పల్లెటూరి గబ్బిలాయికాదే వెర్రిముఖమా!" అని కళ్ళు తిప్పుకుంటూ చెప్పింది మంగళ.

మొత్తాని కపోక విచిత్రమైన వార్తగా పాలెమంతా అల్లుకుంది. తెలియవలసిన వాళ్ళందరికీ తెలిసింది. రంగనాథం గొంతులో ఉమ్మెత్తకాయ పడింది. అతని కిప్పుడేం చెయ్యాలో పాలుపోవడంలేదు.

సందె చీకటి పడుతూన్న వేళకి మురళి బాబు వచ్చేడు. చేతిలో బుట్ట-బుట్టనిండుగా సామాను-పళ్ళు, మందులు, హార్లిక్సు, గ్లూకోజు, ఒక్కొక్కటే తీసి బయట పెడుతూంటే "నీ ఋణం ఎలా తీర్చుకోను మురళీ!" అంది ఆర్ద్రమవుతూన్న మనసుతో, గౌరి.



నీటమునుగుతున్న వనితను రక్షించకుండా ఉండేందుకు ఏ యువకుడి 'మనస్సాక్షి' అంగీకరిస్తుంది. వాసిరెడ్డి సీతాదేవి నవల 'ప్రతీకారం' ఆధారంగా నిర్మించబడిన 'మనస్సాక్షి' చిత్రంలోనిదీ దృశ్యం.

"వద్దు గౌరీ, ఇలాంటి మాటలతో నన్ను మరింత సిగ్గుపడేలా చేయకు- నువ్వన్న మాట నిజంగా నేనవలసింది- ఎందుకులే అయినా ఇప్పుడా ఋణాల ప్రసక్తి?" అంటూ మంచం దగ్గరగా కుర్చీ లాక్కుని కెంపరేచరు చూడటంలో మునిగాడు.

"గుడ్ ఉదయంకంటే రెండు డిగ్రీలు తగ్గింది" అన్నాడు సంతోషంగా. మసక వెల్తుర్లో, మగతగా ఉన్న కన్న 'బాబాయ్' అంటూ మురళిబాబు చెయ్యిపట్టుకున్నాడు.



ఆశ్చర్యంగా చూస్తున్నాడు మురళీబాబు.

"బాబాయ్" - నువ్విక్కడే ఉండు - ఎక్కడికీ ఎళ్లొద్దు" అని మరింత గట్టిగా పట్టుకున్నాడు కన్న.

"అవునురా కన్నా - బాబాయ్ వచ్చేసాడుగా -ఇక నీ జ్వరం పూర్తిగా తగ్గిపోతుంది" అంటూ వాడి తల నిమిరింది మంగళ.

"వాళ్ళ బాబాయ్ కోసం బెంగపెట్టుకున్నాడు వాడు" అంది గౌరి మెల్లగా.

"ఇంతకీ అతనేమయ్యాడు?"

"అది తెలిస్తే ఇంకేం కావాలి?" గౌరి నిట్టూరుస్తూంటే మంగళ ముఖం చాటు చేసుకుంది.

మురళీబాబు కన్నచేత రెండుమాత్రలు మింగించాడు. మరో అరగంట తర్వాత ఇంజక్షనిచ్చాడు. మంగళ వంటింట్లో పని పాట్లు చూస్తూంది. గౌరి ఉన్నచోటే కునికి పాట్లు పడుతూంది. ఆమె కిప్పుడు ధైర్యంగా ఉంది.

"లే-గౌరీ,భోజనంచేసి పడుకో" మురళీ బాబు లేపాడు. ఉలికిపడి లేచింది గౌరి.

"మీ రిద్దరూ బాగా అలసిపోయినట్టున్నారు. విశ్రాంతి తీసుకోండి - నేను వీడిని చూసుకుంటాను. తెల్లారేక వెళ్తాను."

"నువ్వా, మురళీ! నువ్వింతవరకూ చేసిన సహాయమే నేను మాటల్లో చెప్పలేనిది. నిన్నింకా మా సేవలకు వినియోగించుకోమంటావా?"

"నాకు జబ్బు చేసినపుడు, నువ్వు పడిన ఆరాటంలో, ఆవేదనలో, చేసిన సేవలో ఏమాత్ర మిది గౌరీ? వాళ్ళ బాబాయే ఉంటే వాడిని కంటికి రెప్పలా చూసుకోడా? నన్నే బాబా యనుకుంటున్నాడు. వాడి సంతృప్తికోసమైనా వాడి దగ్గరుండనీ - రోగికి, సంతృప్తి ఎంతో బలాన్నిచ్చి, వేగం బాగమేలా చేస్తుంది" అన్నాడు మురళీబాబు.

"కాని, నీ కలహాటులేని ఈ వాతావరణం-" అంటూ ఇబ్బందిగా చుట్టూ చూసింది గౌరి.

"మనసు కల్పించుకున్నదే మంచి వాతావరణం. నా గురించి నువ్వేమీ ఆలోచించకు, వెళ్ళి భోజనం చెయ్యి."

"మరి నువ్వు?" ఎంత తప్పు మాటా దేను అన్నట్టు మొహమాటంగా, ముఖం చెల్లనట్టుగా తల దించుకుంది గౌరి.

"నీ చేత్తో భోజనం పెడతానంటే పద్దంటానా?"

అరమరిక, అభ్యంతరం లేకుండా మురళీబాబు తమతోపాటు భోజనానికి కూచోవడం మంగళకు చాలా సంతోషాన్ని కలిగించింది. ఏ తోటకూర పులుసు, వెలగ పచ్చడి వడ్డించడానికి గౌరి బిడియపడిందో ఆ పదార్థాలే మమ్మారడిగి వేయించుకుని మురళీబాబు సంతృప్తిగా తిన్నాడు.

సరిగ్గా అదే వేళప్పుడు తిండికికూచున్న రంగనాధం నోటికి ముద్దపోవడం మానేసింది అంత మనసుపడి చేయించుకున్న కోడికూరా వెగటుగా తోచింది, "ఆ వార్త రెవడో మరీ అంత ఇదిగా వస్తున్నాడంటే ఏమై ఉంటుందిరా అప్పిగా?" అన్నాడు.

"నాకేటి తెలుస్తది బాబూ!" అని కోడికూరకేసి చూసి లొట్టలేసాడు వాడు.

"హుం. తెలుస్తుంది-తెలుస్తుంది. మీ అందరికీ తెలుస్తుందుండరా! ఈ మునసబుని రలాయించిన ఒక ఆడకూతురికి ఏం గతి పడుతుందో చూస్తాండు" అని మీసం మెలేసాడు

(సశేషం)

మొక్కలాగా పుష్పించు

పూలు తెంచుతావని మొక్క
పూలు పూయడం మానదు
రాళ్లతో కొడతావని చెట్టు
పళ్లు కాయడం మానదు.
పూలు పూయడం
మొక్క ధర్మం.
తెంచినా, అట్లాగే
ఉంచినా
దానికి సంతోషం.
ఎందుకు ?
పూలతో కళకళలాడుతూ
పదుగురికి సంతోషాన్ని
పంచుతుంది నిండుగా.
తెంచితే
పరుల ఆనందానికి
తాను పనికి వచ్చానని
సంతోషిస్తుంది తృప్తిగా.
అట్లాగే చెట్టు.
అందుకని ఓ మనిషీ!
మొక్కలాగా పుష్పించు
చెట్టులాగా ఫలించు
మొక్క, చెట్టు ధ్యేయాన్ని
నీలోన ప్రతిఫలించు.

—జి. వెంకటేశ్వర్లు

వంశీ ఆర్ట్స్ హైదరాబాదు తృతీయ వార్షికోత్సవం, ఘంటసాల 53వ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన కవితల పోటీలో తృతీయ బహుమతిగా నాట్యరాణి శ్రీమతి సుమతీ కౌశల్ గారిచే రూ. 50/- నగదు బహుమతి పొందిన



కిటికీలోంచి బయటికి చూస్తున్న నందాదేవి, అలికిడికి వెనుదిరిగింది.

"హలో శ్రీధర్ రండి " ఆమె పెదాలు ఫార్మల్‌గా నవ్వుతున్నాయ్.

అది తెల్సిన శ్రీధర్ మాత్రం, ఎప్పటిలా, గమనించని వాడిలా గుమ్మంలోంచి లోపలికొస్తూ— "నేను యెప్పుడొచ్చినా మీ రా కిటికీ దగ్గరే వుంటారు. మిమ్మల్నంత ఆకర్షించే దేమిటో.. ." అన్నాడు.

"నన్ను అన్నీ ఆకర్షిస్తాయి, శ్రీధర్. ఒక్కటి తప్ప "

ఆ ఒక్కటి ఏమిటో తెల్సిన శ్రీధర్ ఆ ప్రస్తావన బహిర్గతం కావడం ఇష్టం లేక "మీరు కట్టుకున్న చీర చాలా బాగుంది" ఛటుక్కున నోటికొచ్చింది అనేశాడు.

నందా కూడా మాట మారుస్తూ—

"అన్నట్లు మర్చిపోయాను. మీరు వేస్తున్న చిత్రం పూర్తయిందా?"

"ఫినిషింగ్ టచెస్ వున్నాయింకా. మీరు మోడల్‌గా సహకరించిన 'శకుంతల నిరీక్షణ' చిత్రాన్ని మొన్న ఆర్ట్స్ ఎగ్జిబిషన్‌లో జనం తెగ మెచ్చుకున్నారు. హావభావాల ప్రదర్శన చాలా సహజంగా చిత్రీకరణ జరిగిందని, శకుంతల కేసి చూస్తుంటే యెదుట మనిషి నిలబడినట్టే వుందనీ "

"చూశారా? మీ రెంతో జీవంతో చిత్రీకరణ చేస్తారని నేనంటే యెంతో తేలిగ్గా తీసేస్తారు..." ఆమె ఎంతో ఉత్సాహంతో చెప్తుంటే శ్రీధర్ అడ్డుకున్నాడు.

"కుంచె పట్టుకున్న యెవరికి మీరు మోడల్‌గా కూర్చున్నా వేస్తారు నందా. ముఖ్య విషయం ఏమిటంటే అది నచ్చిన ఒక లక్షాధికారి ఆ చిత్రాన్ని అయిదువేలకి కొంటానన్నాడు తెల్సా?"

"మైగాడ్!?"

"నిజం నందా ... మరి దేనికోసము కాదు ఆ పెయింటింగ్‌లో శకుంతల అందం కోసం "ఆమె కళ్ళల్లోకి చూడబోయాడు కాని కనురెప్పలు తెరలు కప్పినట్లుగా వాలిపొయ్యాయి.

రెండు క్షణాల మౌనం తర్వాత కళ్లెత్తింది. అందమైన కళ్ళల్లో పల్చని నీటి తెర పర్చుకుంది.

"ఈ నా అందం అందరికీ సమ్మోహనాస్త్రం కాని, మహేష్‌గారికి మాత్రం అతిసాధారణం అందుకే ఆయన్ని కనీసం అందరి భార్యల్లాగ కూడా ఆకట్టుకోలేకపోతున్నాను."

"మీ రెప్పుడూ ఇలాగే ఆలోచిస్తుంటే మనస్సు మరీ మొద్దుబారిపోతుంది. ఆలోచనల్ని డైవర్ట్ చెయ్యడానికి ప్రయత్నించండి. మహేష్ మొదట్నుంచి కెరీర్ లైఫ్‌ని ఆశించిన మనిషి. అతని ఆలోచనలు యెప్పుడూ లా, కేసుల మీద తప్ప మిగతా వేటి మీద కేంద్రీకరించడు. ఏ రోజు యెలాంటిదో యెవరం చెప్పగలం నందా? ఈ రోజు కాకపోతే, రేపు ఆ పిచ్చి కొద్దిగా వదిలితే మీ జీవితం నందనవనం అవుతుంది ."

"కాని ఆ ఆశ రోజు గడుస్తుంటె ఆవిరై పోతోంది. నౌకర్లు, ఐశ్వర్యం వున్న ఈ యింట్లో నేనో బొమ్మనై పోయాను. నే నెవరికీ అవసరం లేకుండా వున్నాను, శ్రీధర్. ఎంత బాధగా వుందో మీకేం తెల్సు? " ఆ మాటల్లో బాధ, రోషం సమపాళ్ళల్లో రంగరించివున్నాయి.

ఆమె మాటల్ని వింటూ కూడా సమాధానం చెప్పలేక, పుస్తకం తిరగేస్తూ మౌనంగా వుండిపోయాడు శ్రీధర్.

"కట్టుకున్నవాడికి ఉపయోగపడక పోయినా కనీసం మీలాంటి కళాకారులకి ఉపయోగపడ్తున్నందుకు నాకు చాలా సంతోషంగా, గర్వంగా కూడా వున్నది శ్రీధర్."

దీనికి అతన్నుండి సమాధానం లేదు.

"మాట్లాడరేం శ్రీధర్."

"ఏం మాట్లాడను. మీ ప్రతి మాటల్లో ఆవేదన తప్ప మరోటి కన్పించడం లేదు' మీ వయస్సులో వున్న దంపతులు ఎంతో సంతోషంగా. సరదాగా కాలం గడుపు

తున్నారు .."

ఈ మాటలకి నవ్వింది నందా. "మీకింకా పెళ్ళి కాలేదు."

"ఆ విషయం మీద నాకు ధ్యాస లేదు. అయినా పెళ్ళి జరిగిందనుకోండి ఆవిడా మీలాగే అసంతృప్తితో కాలంగడుపుతే."

"అలా జరగదు శ్రీధర్. స్నేహితుడి భార్య బాధని అర్థం చేసుకోగల్గిన మీరు కట్టుకున్న భార్యని బాధపడేలా చేస్తారని యెలా అనుకుంటాను!" దాదాపు వాదిస్తున్నట్లుగా అంటుంటే నవ్వాడు.

"మీ నమ్మకాన్ని నేనెందుకు కాదనాలి? అన్నట్లు ఒక విషయం మీ కభ్యంతరం లేకపోతే "

"చెప్పండి " ఎంతో నిర్మలంగా అడిగింది.

"మీ కభ్యంతరం లేకపోతే 'స్వప్న'లో మంచి పిక్చర్ ఆడ్తోంది వస్తారా?"

ఎన్నడూ అలా ఆహ్వానించని శ్రీధర్ వైపు తెల్లబోతూ చూసింది నందా దేవి. వెంటనే ఏం సమాధానం చెప్పాలో స్ఫురించలేదు. ఆమె తటపటాయింపు చూసి—

"మీ కిష్టం లేకపోతే మొహమాట పడకండి "

"అదేం లేదు వెళ్దాం పదండి " అతనెక్కడ ఫీలౌతాడోనని చటుక్కున అనేసింది నందా.

శ్రీధర్‌తో పిక్చర్ కెళ్ళానని చెప్పమని చెప్పింది బాయ్‌తో.

పిక్చర్ చాలా బాగుంది. తిరిగి వస్తుండగా "పిక్చర్ చాలా బాగుంది శ్రీధర్. మీరే తీసుకెళ్ళకపోతే, మిస్ అయేదాన్ని" అంది నందా.

"చూశారా? పిక్చర్ చూడగలిగే అవకాశం వున్నా, వెళ్ళలేకపోయారు. ఇంత ఆనందాన్ని అనుభవించే యోగ్యత వుండీ జారవిడ్చుకోడం మూర్ఖత్వం కాదూ?"

"కాదు శ్రీధర్. దురదృష్టం."

"ఫిలాసఫీ దృష్టి అది. మీ రిప్పుడు నాతో రావడాన్ని ఆ దురదృష్టం ఎందుకు ఆపలేకపోయింది? ఆ దురదృష్టాన్ని మీ పిరికితనం వల్ల కొని తెచ్చుకుంటున్నారు. ఔనా?"

ఈసారి నందా మాట్లాడలేదు. మళ్ళీ శ్రీధర్ రెట్టించలేదు.

మరో కొద్ది నిముషాల్లో కారు మహేష్ ఇంటి పోర్టికోలో ఆగింది.

ఎవర్తోనో మాట్లాడ్తున్న మహేష్ జంటగా వస్తున్న భార్యని, స్నేహితుడ్ని చూశాడు. ఆ వచ్చిన వాళ్ళు మరో అరగంటకి కాని వెళ్ళలేదు. ఆ తర్వాత లోపలికి వెళ్తున్న మహేష్‌కి భార్య నవ్వు తెరలు తెరలుగా విన్పించింది. డిమ్‌గా వెల్గుతున్న లైట్లలో ఆ నవ్వు యెంతో మధురంగా విన్పించింది అతనికి.

డ్రాయింగ్ రూమ్ కర్టెన్‌లు తీసుకొని లోపలికి వెళ్ళాడు. శ్రీధరేదో చెప్తుంటే నవ్వుతోంది.ఆ దృశ్యం ఎందుకో మహేష్ గుండెల్లో ముద్రపడింది.

మహేష్‌ని చూసిన శ్రీధర్— "హల్లో ఫ్రెండ్ వెల్‌కమ్ ." అన్నాడు నవ్వుతూ.

"ఎలా వుంది పిక్చర్?"

"ఓహ్ చాలా బాగుంది మహేష్. అయినా నీ కిలాటి సరదాలు గిట్టవుగా.

ఈరోజు కూడా చైతన్యాన్ని
తేవడం మర్చిపోయావేమో మరి-



మురళి
రమణ

నువ్వు నీ డెడ్ ఫైల్స్ "

మన్యాలో నవ్వేశాడు మహేష్, "ఆర్టిస్టువి. నీ కన్నీ 'లైవ్‌లీ'గా కన్పించాలి. నీ కేదో దృష్టి లోపం వున్నట్టుంది డాక్టర్‌ని కన్‌సల్ట్ చెయ్యి."

"చెయ్యాల్సింది నువ్వు. నాకుంది దృష్టిలోపం మాత్రం. నీకు అసలైన బుద్ధిలోపం." గొంతు నెమ్మదిగా వున్నా మాటల్లో పదును ఎక్కువగా వుంది.

"అలా అనుకోవడం నీతెలివితక్కువ. ఈ వూళ్ళో ఏ లాయరునయినా అడుగు 'వాకె బ్రిలియెంట్ చాప్' అని అంటారు.

"జీవితం అనేది మగవాడికి రెండు భాగాలు. రెండు భాగాలకి న్యాయం చేకూర్చినవాడే నిజమైన మగవాడు. నువ్వు ఒక భాగానికే అంకితం అయిపోయి రెండో భాగం వున్నదనే మర్చిపోయి, అన్యాయం చేస్తున్నావు "

మహేష్ కనుబొమ్మలు స్వల్పంగా ముడుచుకుని విడిపోయాయి.

క్షణం నందా వైపు కళ్ళు తిప్పి మరో వైపుకి తల తిప్పేసుకున్నాడు.

మరి కాసేపుండి శ్రీధర్ వెళ్ళిపోయాడు.

భార్యాభర్తలిద్దరు మౌనంగా విడిపోయారు, యధాప్రకారంగా.

2

స్నేహితుడి మాటలే చెవుల్లో గింగురుమన్నాయి. మహేష్‌కి మరో రోజు గడిచే వరకు. ఎందుకలా అన్నాడు అని చాలా ఆలోచించాడు.

శ్రీధర్, వైజయంతి కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

"మీ రీ మధ్య సాయంత్రం పూట ఇంట్లో వుండడం లేదు. నాకు చాలా బోరుకొట్టోంది ."

"ఆరు గంటలకల్లా మా అన్నయ్య

వచ్చేస్తారు కదా? ఎటొచ్చి ఓ గంటసేపే మీకా బోరు. తర్వాత నే నవసరం లేదుగా మీకు?" అల్లరిగా వదినవైపు చూశాడు శ్రీధర్.

బిడియంగా కనురెప్పలు వాల్చేసుకుని, "మీ కెప్పుడు నన్ను వుడికించడమే పని. మీ పద్ధతి నాకేం నచ్చలేదు. అఫ్‌కోర్స్, మీ అన్నయ్య కూడా?"

"ఏ విషయంలో?" కనుబొమ్మలు స్వల్పంగా ముడిపడ్డాయి.

"మీరలా ప్రతి రోజు నందాదేవిని కలిసి ఆవిడతో చాలాసేపు గడపడం...." తల పైకెత్తి మరిది కళ్ళల్లోకి చూడడానికి ప్రయత్నించింది.

సీరియస్‌గా వదిన కళ్ళల్లోకి చూశాడు శ్రీధర్.

"అంటే....?"

"అర్థం చేసుకోలేని పసిపాప కాదు మీరు." నవ్వింది వైజయంతి.

రెండు క్షణాలు మాట్లాడలేదు శ్రీధర్.

"మీ కావిడ బాధ అర్థం చేసుకునే అవకాశంలేదు వదినా!" మెల్లగా అన్నాడు.

"విడమర్చగలరా?" సౌమ్యంగా అంది.

"ఆఫీస్ నుంచి వచ్చిన తర్వాత, యింట్లో వున్నంత సేపు అన్నయ్య మిమ్మల్ని క్షణం వదిలి వుండరు. కాని మహేష్‌కి క్షణం నందాతో గడపాలంటే గిట్టదు. ఆవి డెంత బోర్ ఫీలవడమే గాక మానసికంగా యెంత బాధపడ్తారో ఒక్కసారి ఆలోచించండి. ఒక సాటి ఆడ పిల్లగా ఆలోచించండి...."

"కాని ఆవిడ బోర్ మీరు తగ్గించ లేరు. ఆవిడ బాధని అంతకన్నా తీర్చ లేరు. అలాంటప్పుడు మీరు అనవసరంగా ఆవిడ కేదో మేలు చేస్తున్నాననుకోవడం అవివేకం. మీ సానుభూతి హర్షించతగ్గదే కాని దానివలన యెలాంటి ప్రయోజనం లేదు."

"అందుకని ఆవిడ్నలా వదిలెయ్యమంటారా?"

అతని మాట పూర్తి అయిందో లేదో పాప యేడుస్తూ వచ్చింది వైజయంతి దగ్గరకి.

"అబ్బబ్బఎప్పుడు దెబ్బలాడుకోవడమే అన్నయ్యని కొట్టి యేడుస్తున్నావా? లేక పోతే వాడు నిన్ను కొట్టాడా!"

తల అడ్డంగా తిప్పుతూ "నా బంతి అన్నయ్య తీసుకున్నాడు. ఇచ్చెయ్‌మని చెప్పు." పాప మాటలు పూర్తికాలేదు. బాబు హుషారుగా రంగురంగుల బంతిని నేలకేసి కొడ్తూ ఆడుకుంటూ వచ్చాడు గదిలోకి.

"బాబు, చెల్లాయ్ బంతి చెల్లాయ్ కిచ్చెయ్." తల్లి మాటలకి తల అడ్డంగా తిప్పుతూ, ఆడ్తూనే "నే నివ్వను....నా క్కావాలి" ఖచ్చితంగా చెప్పేస్తూ గది లోంచి బయటికి పరిగెత్తాడు.

పాప ఏడ్పు లంకించుకుంది బంతి కావాలంటూ.

"చూస్తూన్నారా శ్రీధర్ వీళ్ళ అల్లరి. పాప బంతి మూల పడేసినంతసేపు బాబు దాని వంక కూడా చూడలేదు. అది ఆడు కుంటుంటే కావల్సి వచ్చింది. ఎవరూ చేరతియ్యనప్పుడు వస్తువులో యెంత ప్రత్యేకత వున్నా అది మూలపడి వుండా ల్సిందే. అది ఇంకొకరి చేతిలో కెళ్తే

అప్పుడు కాని దాని విలువ పెరగదు. గుర్తింపబడదు. బాబుని, పాపని చూశావుగా....?"

వైజయంతి మాటలైతే పూర్తయ్యాయ్ కాని శ్రీధర్‌లో ఆలోచనలు మొదలయ్యాయ్.

ఆ రోజు సాయంత్రం నందా దగ్గరకి వెళ్ళినప్పుడు—

పది నిమిషాలు కూర్చున్న తర్వాత. "ఇంట్లో బోర్‌గా లేదా నందాదేవి? అలా పబ్లిక్ గార్డెన్స్‌కి వెళ్దామా?" అని అడిగిన శ్రీధర్ వైపు తెల్లబోతూ చూసింది.

ఇదేమిటి? ఈ మధ్య ఈయనిలా అడుగుతున్నారేమిటి?

"మీ కేమి అభ్యంతరం లేకపోతేనే ఒప్పుకోండి" శ్రీధర్ అన్నాడు.

ఏమనుకుందో ఏమోకాని ఒప్పుకుంది.

మరి కొద్ది నిమిషాల్లో ఇద్దరూ బయలుదేర్తుండగా మహేష్ కారు కారిడార్‌లో ఆగింది.

ఏదో మాట్లాడుకుంటూ జంటగా మెట్లు దిగుతున్న స్నేహితున్ని, భార్యని చూశాడు మహేష్.

అతను అంత త్వరలోనే అపోహపడే కుసంస్కారి కాదు. ఎన్నేళ్ళనుంచో స్నేహితుడుగా వుంటున్న శ్రీధర్‌ని అను

'భారత నారీ ఇదేమిటీపని?' అని ప్రశ్నించకండి. ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడిందో నన్న వివరం హేరంబ చిత్రమందిర్ వారి 'మాంగల్యానికి మరో ముడి' చిత్రం (దర్శకుడు కె. విశ్వనాథ్) చూసి తెలుసుకోండి. (అన్నట్టు యీ సందర్భంలో పాఠకులకో వార్త. ఇకముందు వచ్చే చిత్రాలలో మధుపానీయం సేవించే పాత్రలు కన్పడవు. కనీసం చేతిలో మధుపాత్రను పుచ్చుకొన్న 'పాత్ర'కూడా కన్పడగూడదని కొత్త సెన్సార్ నిబంధనలు చెబుతున్నాయి.)



మానించే మనిషి కాదు.

కాని వాళ్ళిద్దరలా కన్పించేసరికి అస హజం అన్పించింది.

అయినా మామూలుగానే స్నేహితుడ్ని చూసి విష్ చేశాడు.

"హలో ఫ్రెండ్- నీ అనుమతి లేకుం డానే నందాదేవిగార్ని గార్డెన్స్‌కి తీసుకెళ్తు న్నాను" నవ్వుతూ అన్నాడు శ్రీధర్

"బై ఆల్ మీన్స్" పైకి చాలా సహ జంగా అన్నా లోలోపల రకరకాలుగా ఆలోచించ సాగాడు. ఓ పది నిమిషాలు ఆలోచించి చిరాకేసింది మహేష్‌కి.

బట్లర్ ఇచ్చిన కాఫీ తాగి కాసేపు రిలాక్స్ అయాడు.

పుస్తకం తీసినా, ఫైల్స్‌లోకి చూసినా అతని కళ్ళకి జంటగా మెట్లు దిగుతున్న స్నేహితుడు, భార్యే కళ్ళకి కన్పించ సాగారు

'ఛ ఛ ఇదేమిటి? తన కేమయిం దివాళ?' విసురుగా ఫైల్స్ తోసేసి సిగ రెట్ వెలిగించి పక్కమీద పడుకున్నాడు.

పెళ్ళయిన తర్వాత ఈ రోజు వరకు కూడా అతనెంత మాట్లాడకపోయినా ఖాళీగా వుంటే నందా కూడా అక్కడే కూర్చునేది

ఈ రోజు భిన్నంగా జరిగేసరికి చాలా లోటుగా, వెల్తిగా అన్పించింది.

అయినా ఎప్పుడూ లేని గార్డెన్స్ ఎందుకు కావల్సివచ్చాయి? విసుక్కు న్నాడు.

మరో అరగంట గడిచిన తర్వాత కారు శబ్దం అయింది.

మంచంమీదనుండి లేచి డ్రాయింగ్ రూమ్‌లో కెళ్ళాడు మహేష్.

"హలో మహి ... యాయి?" లోపలికొస్తూ ...గాడు శ్రీధర్.

"నీకు వెల్‌కమ్ ఇద్దామని ..."

"మైగాడ్! ఉన్నట్టుండి నా ... ఇంత ప్రేమ ఎలా కల్గిందబ్బా?" ...శ్చర్యం నటించాడు.


ముగ్గురు కూర్చున్నారు ... మీద నాకు నిజంగా జెలసీగా వుంది మహి!"

"ఎందుకు?" ఇంకో సిగరెట్ కేస్ లోంచి తను తీసుకుని శ్రీధర్‌కో ఆఫర్ చేస్తూ అడిగాడు మహేష్.

"ఎందుకేమిటి? నిజంగా నీకు కళ్ళు, బుర్ర కూడా సరైన మార్గంలో వర్కు చెయ్యడంలేదు లేకపోతే ఎందుకని అడ గవు నందాదేవినలా నాతో వదిలేసి నువ్వీ అందమైన సాయంత్రాన్ని లోన్లీగా గడపవు. అందమైన నందాదేవిగారు ఆ శారీలో ఇంకా అందంగా వున్నారు చూసిన ప్రతివారు ఆవిడ మీదనుంచి దృష్టిమళ్ళించుకోలేకపోయారు. బొమ్మలా వున్న ఆవిణ్ణి చూస్తుంటే నీమీద జాలి, జెలసీ కూడా వేసింది. ఫ్రెండ్, నిజం చెప్పాలంటే ..."

తెల్లబోతూ చూశాడు మహేష్ స్నేహి తుడి వైపు

దాదాపు రెండేళ్ళనుంచి నందాని తెల్సిన శ్రీధర్ ఎప్పుడూ అలా అనలేదు. పెళ్ళిలో కూడా ఎంతోమంది అంత అంద మైన అమ్మాయిని గెల్చుకున్నావ్ అని అభినందించారు. కాని తనకి క్లోజ్ ఫ్రెండయి కూడా మాటవరసకైనా నందా చాలా అందంగా ఉందని కూడా అన



లేదే. అతని సంస్కారానికి తనెంత ముచ్చటపడ్డాడు? మరిప్పుడిలా ఇంత డెలిబరేట్‌గా ఎందుకంటున్నాడు?

"మీవల్ల ఈ సాయంత్రం చాలా సరదాగా గడిచింది శ్రీధర్?" కృతజ్ఞతా పూర్వకంగా అతనివైపు చూస్తూ అంది నందా.

ఉలిక్కిపడ్తూ భార్యవైపు చూశాడు మహేష్.

పెళ్ళయిన రెండేళ్ళకి మొదటిసారిగా భార్య అందం దృష్టిలోకి వచ్చింది. బొమ్మకి ప్రాణం వచ్చినట్లుంది అనుకున్నాడు

శ్రీధర్ పట్ల కృతజ్ఞతతో మెరిసిపోతున్నాయి కాటుక కళ్ళు.

"నేను ఇంకా థ్యాంక్స్ చెప్పుకోవాలి. ఎందుకంటే మీ మూలాన ఈ రోజు గార్డెన్స్‌లో నా విలువ చాలా పెరిగింది. ఓ.కె. సీ యు గుడ్ నైట్ "అంటూ లేచాడు.

స్నేహితుణ్ణి కారువరకు దిగబెట్టి లోపలికొచ్చాడు మహేష్. నందా లేదు డ్రాయింగ్ రూమ్‌లో.

3

వారం రోజులు గడిచిపోయాయి. వారంలో రెండుమూడుసార్లు శ్రీధర్, నందాదేవి కల్సి బయటికెళ్ళి, అదీ మహేష్ వున్నప్పుడు. ఓ గంటసేపు తర్వాత వచ్చారు.

ఆ రోజు సాయంత్రం మహేష్ కారు కారిడార్‌లో ఆగినప్పుడు కార్లోంచి దిగుతున్న అతనికి గార్డెన్ చైర్స్‌లో కూర్చుని కబుర్లు చెప్పుకుంటూ కన్పించారు.

"హలో గుడ్ ఈవ్‌నింగ్ " శ్రీధర్

విష్ చేశాడు.

"ఈవ్‌నింగ్ " ముక్తసరిగా అన్నాడు. శ్రీధర్ కుర్చీ ఆఫర్ చేస్తున్నా కూర్చోకుండా లోపలికి వెళ్ళిపోయాడు. లేవబోయిన నందాను "వస్తాడు కదా? కూర్చోండి" అంటూ ఆపేశాడు శ్రీధర్ అరగంట గడిచినా మహేష్ బయటకి రాలేదు.

నందాతో కబుర్లు చెప్పడం అలవాటు లేకపోయినా ప్రతి సాయంత్రం తనొచ్చే సరికి శ్రీధర్‌తో వుండడం ఏమాత్రం నచ్చలేదు ఎంతో లోన్లీగా ఫీలయ్యాడు మహేష్.

నందామీద కోపం వచ్చింది. స్నేహి తుడిమీద అదో విధమైన ఉదాసీనత ఏర్పడింది

అరగంట గడిచినా రాకపోవడంతో ఇప్పుడే వస్తానంటూ లోపలికి వెళ్ళింది. నందా మంచంమీద పడుకుని కన్పించాడు భర్త.

టీ తీసుకున్న చిహ్నాలేం కన్పించక పోవడంతో "టీ తీసుకోలేదా?" మంచం దగ్గిరగా నిలబడి అడిగింది.

కళ్ళు తెరిచి ఆమె మొహంలోకి చూస్తూ — "నీకీమధ్య ఎంగేజ్‌మెంట్స్ ఎక్కువయ్యాయి. ఇంటికి రాగానే కాస్త టీ మొహాన పొయ్యడం తెలియదా?"

ఆ మాటల్లో ఎన్నడూ నందా ఎదు ర్కొని తీవ్రత నిండుగా వుండడంతో ఉలిక్కిపడ్తూ చూసింది

ఏం చెప్పాలో అర్థంకాక క్షణం అక్కడే నిలబడి వెనుతిరిగింది—వంటింటి వైపు వెళ్తున్న నందా కాళ్ళకి బంధాలు పడ్డాయి

"ఈ మధ్యెన శ్రీధర్‌బాబుగోరు రోజు వస్తుందారు శంకరయ్యా ఎందుకట్టా?"



"ఆసి పిచ్చిమొగమా! పెద్దోళ్ళింటి కుమ్చట్లన్నీ ఇంతే. ఇంటో ఆలుమొగ లిద్దరు ఎడమొగం పెడమొగం సూడ్డానికి ఇద్దరు వాగున్నా అదేందో శ్రీధర్ బాబుగోరు, అమ్మగోరు సినేమాలు కూడా సూస్తున్నారు. పైకి ఏమిటి "

నందా కాళ్ళకింద భూమి కదిలి తను పడిపోతుందేమోనన్పించింది ఇంక అక్కడ నిలబడలేక గిరుక్కున వెను తిరిగి వచ్చేస్తుంటే లోపలికొస్తూ శ్రీధర్ కన్పించాడు.

"మహి ఏం చేస్తున్నాడు?" అడిగాడు.

"బె బెడ్ రూంలో వున్నారు." ఎలాగో గొంతు పెగుల్చుకుని సమాధానం ఇచ్చింది.

అసలే చిరాగ్గా వున్న మహేష్‌కి ఇంటికి రాగానే టీ తాగకపోవడంతో మరింత చిరాకేసింది.

"శ్రీధర్ పిలుస్తున్నారు " అన్న నందా మాటలకి తల తిప్పి చూశాడు.

నందా కళ్ళల్లో పల్చని నీటితెర పరుచుకుంది. ఎందుకో అర్థంకాలేదు మహేష్‌కి. మరింత విసుగేసింది.

"ఎం దు కే డ్పు? టీ అడిగాననా? శ్రీధర్ని, నిన్ను డిస్టర్బ్ చేశాననా?"

విషసమానమైన ఆ మాటలకి తట్టుకోలేకపోయింది నందా.

ఛ ఎంత నీచ లోకం చదువుకున్న ఈయనకి, చదువుకోని ఆ బట్లర్, పనిమనిషికి బేధం ఏమిటి?

"మాట్లాడ్డం చేతకాదా? అన్నేసి గంటలు శ్రీధర్‌తో కబుర్లు చెప్తావే?" ఆవేశం పట్టలేకపోతున్నాడు మహేష్.

"మహేష్ " విభ్రాంతితో అంతకంటే ఏం మాట్లాడలేకపోయింది. ఏడ్పు వుప్పెనలా వచ్చింది. దోసిట్లో మొహం వుంచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది.

"ఛట్ " విసుక్కుంటూ అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు. లాన్స్‌లోకాని, రూమ్‌లోకాని శ్రీధర్ లేడు.

ఏదో అవసరమయి మరో గంట తర్వాత ఇంకో లాయర్‌కి ఫోనుచేసి అతన్ని కల్సుకోవాలని అనుకుంటున్నట్లుగా చెప్పాడు.

"సారీ మిస్టర్ మహేష్! ఇవాళ నా భార్య పుట్టినరోజు. ఆవిడతో స్పెండ్ చెయ్యకపోతే చాలా కోపం వస్తుంది. రేపు తప్పక మీట్ ఔదాం ఓ.కె " అవతల లాయర్ స్వరం నిర్మొహమాటంగా విన్పించింది.

"ఓ.కె సారీ టు డిస్టర్బ్ యు " ఒళ్ళు మండిపోతుంటే రిసీవర్ పెట్టేశాడు మహేష్.

భార్య పుట్టినరోజయినంత మాత్రాన అవతల లాయర్ ముఖ్యమైన పనిని కూడా లెక్కపెట్టకుండా భార్యని సంతోషపెట్టటం ముఖ్యం అన్నమాట.

ఆ రాత్రి అతని ఫ్రెండ్ ఇంట్లో డిన్నర్ వుంది. ఏడుస్తున్న నందాని ఏమాత్రం పట్టించుకోలేదు, సాయంత్రం సంఘటన మూలాన.

ఎనిమిది గంటలకల్లా తయారయి బయలుదేరాడు. డిన్నర్‌కి శ్రీధర్ కూడా రావాలి. మహేష్ వెళ్ళేసరికి చాలామంది వచ్చారు.

హోస్ట్ జయరాం నవ్వుతూ ఆహ్వానించాడు. ఎవర్తోనో మాట్లాడ్తూ కన్పించాడు శ్రీధర్. అతన్ని చూడనట్లుగానే దాటి వెళ్ళిపోడానికి ప్రయత్నించాడు మహేష్.

"హలో లాయర్ " అన్న శ్రీధర్ గ్రీటింగ్‌ని రిసీవ్ చేసుకోక తప్పలేదు. అతని పక్కనున్న ఖాళీ కుర్చీలో కూర్చోక తప్పలేదు.

అయిదారు నిమిషాలు పొడిగా గడిచాయి శ్రీధర్ పక్కనున్నతను మహేష్‌కి పెద్దగా పరిచయంలేదు. దాదాపు పది నిమిషాలు గడుస్తుండగా లేస్తానికి ఉద్యుక్తుడౌతూ__

"నా భార్యకి ఇవాళ ఉదయమే ఫీవర్ నార్మల్‌కి ఫాల్ అయింది ఏం తోచడం లేదు ఒక్కర్తిని వున్నానని గొడవ పెడ్తోంది. జయరాంకి చెప్పి వెళ్దామని వచ్చాను "

"అలాగా మీ భార్య చాలా అదృష్టవంతురాలై వుండాలి. ఎందుకంటే ఇంత జాగ్రత్తగా చూసుకునే భర్త దొరికినందుకు ".

శ్రీధర్ మాటలెందుకో అసందర్భంగానే కాకుండా, అర్థరహితంగా అన్పించి ఆశ్చర్యంగా చూశాడు అవతలి వ్యక్తి.

"ఎవరి భార్యమీద ఎవరికి శ్రద్ధ వుండదు?" నవ్వుతూ అడిగాడు.

"కొంతమందికి వుండదులెండి. మూర్ఖులు వాళ్ళ పేరుప్రఖ్యాతుల గొడవ తప్ప భార్యేలా ఏడుస్తున్నా వాళ్ళు ట్రిమ్‌గా తయారయి పార్టీలకి, డిన్నర్లకి వెళ్తారు."

చెంపమీద ఛెళ్ళున కమ్చీలతో కొట్టినట్లయింది మహేష్‌కి. ఆ మాటలు ప్రత్యేకంగా తన్ని వుద్దేశించి అన్నవని గ్రహించిన అతని మొహం ఎఱ్ఱబారింది అవమానంతో. ఎంత ధైర్యం శ్రీధర్‌కి!

అవతలి వ్యక్తికి శ్రీధర్ మాటలీసారి



రాజబాబూ, రోజారమణే కాదు, పైన కన్పిం చిత్రంలో వారు నటించే పాత్రలూ కొత్త కావు మీకు. జ్యోతిలో మీరు చదివిన ప్రేమాయణ ఆధారంగా అదే పేరుతో నిర్మించబడే చిత్ర లోనిదీ దృశ్యం. ముప్పలనేని శేషగిరిరావు నిర్మిం చిత్ర మిది.

ఆశ్చర్యాన్ని కాక విసుగుని కల్గించాయి.

ఇదెక్కడి మనిషి? అర్థం లేకుండా అసందర్భంగా వాగుతున్నాడు.

మరో నిమిషం తర్వాత వెళ్ళిపోతా నంటూ లేచాడు.

అతగాడు కనుమరుగయి అవగానే ఒళ్ళు మండిపోతున్న మహేష్ శ్రీధర్ వైపు తిరిగి "శ్రీధర్‌, ఎంత ధైర్యం నీకు?"

"దేనికి?" ఎంతో కూల్‌గా, తొణక్కుండా అడుగుతున్న స్నేహితుణ్ణి చంపేశాలా చూశాడు.

"దేనికా?" అతని దగ్గరలా కామెంట్ చెయ్యడం నన్ను అవమానించడమేగా?"

"అవమానించినా నీకు బుద్ధిరాదు మహీ! ఇంత డబ్బు, తెలివి, పేరు ప్రఖ్యాతులుండి నల్గురిలో పెద్దమనిషినని పించుకుంటున్న నువ్వు ఇంట్లో భార్యని సంతోషపెట్టలేకపోతున్నావు. నువ్వో ఒక మనిషివేనా?"

"శ్రీధర్. "

"ష్ మెల్లిగా నల్గురు వింటే నవ్వుకుంటారు. ఏడుస్తున్న భార్యని ఇంట్లో వదిలేసి డిన్నర్‌కెలా రాగల్గావు?" శ్రీధర్ కళ్ళు కత్తి చివర్లలాగ మెరుస్తున్నాయి.

"ఆవిడ ఏడుస్తోందని నీకు ఎలా తెల్సు?" ఘాటుగా వచ్చాయి మాటలు.

"నిన్న సాయంత్రం నువ్వన్న వెధవ మాటలు నేను విన్నాను. వినగానే వచ్చి నీ రెండు చెంపలు పగలకొట్దాం అనుకున్నాను. కాని ఆ మాటలు విన్నాక నందాదేవి మొహం చూడలేక గిరుక్కున వెనుతిరిగి వచ్చేశాను. నీ మాటలు విన్నాక అభిమానం గల ఏ ఆడపిల్లా ఏడ్వకుండా వుండలేదు. నిజానికి నేను కావాలని ప్రతి రోజూ వస్తున్నాను. నీలో ఈర్ష్య రేకెత్తించాలని మేమిద్దరం అలా ప్రతి రోజూ నీ కళ్ళెదుట జంటగా నవ్వుకుంటూ కబుర్లు చెప్పుకుంటుంటే, ఇద్దరం కల్సి తిరుగుతుంటే నీలో ఎప్పటికైనా,

కొద్దిగానైనా చలనం వస్తుందని ఆశించి వస్తున్నాను. అందుకే నీ ముందు ఆవిడ అందాన్ని మెచ్చుకున్నాను. ఆవిడ నీ దగ్గిర లేకపోతే ఎలా ఫీలౌతావో, దాని వల్ల ఆవిడ విలువ తెల్సుకుంటావని నువ్వొచ్చే సమయానికే వస్తున్నాను. నందా లేకపోతే వుండలేకపోయావు కాబట్టే ఆవిణ్ణలా కసిరావ్. ఔనా? చూడు మహీ, నేను నీ స్నేహితుణ్ణి. ఆ ధైర్యం తోనే నువ్వు నందాదేవిగార్ని నా దగ్గిరకి మోడల్‌గా ఏ సందేహం లేకుండా పంప గల్గావు. పంపుతావు అంతటి సహృదయం గల స్నేహపాత్రుడివి నువ్వలా తప్పటడుగు వేస్తుంటే చూడలేను నా కోసమైనా ఆమెను సంతోషపెట్టు. భర్తగా నీ ధర్మాలు నిర్వర్తించడం నీ డ్యూటీ. నీ చుట్టూ, నీ మీద ఆధారపడి వున్నవాళ్ళని సంతోషపెట్టటం ఒక ఉత్తముడి ధర్మం ఆవిడకేం లేదని ఆవిణ్ణి ఎవాయిడ్ చేస్తున్నావ్? అందమా? చదువా? తెలివా? ఇందులో ఏది కాదు. నీలో జడత్వం మూలాన. మరీ కెరియర్‌ని ప్రేమించడంవల్లా? నందాదేవి నవ్వుతూ సంపూర్ణంగా, సంతోషంగా ఎప్పుడు కన్పిస్తారో అప్పటివరకు నేను పెళ్ళి కోను. నా పెళ్ళికోసం అమ్మ కళ్ళు కాయలు కాచేలా చూస్తోందని నీకు తెల్సు. నిజంగా నేను నీ స్నేహితుణ్ణయితే రేపు సాయంకాలం నందాదేవిగారు నాకు సంతోషంతో స్వాగతం నీతో కల్సి ఇవ్వడం నేను చూడాలి " అతని మాటలు పూర్తి అయి అవగానే ఎవరో శ్రీధర్ని పిల్చారు. అతను లేచి వెళ్ళిపోయాడు.

మహేష్ మరో అయిదు నిమిషాల వరకు తేరుకోలేకపోయాడు.

4

రాత్రి ఇంటికి చేరుకునేసరికి పద యింది. ఎక్కడా అలికిడి లేదు. డ్రెస్ మార్చుకుని బెడ్‌రూంలోకెళ్ళాడు మహేష్

కిటికీలోంచి బయటకి చూస్తున్న నందా అలికిడికి. వెనుతిరిగింది. తనకి కొద్ది దూరంలో నిలబడివున్న భర్తని చూసి మొదట తెల్లబోయి, తర్వాత కళ్లు వాల్చేసుకుని అతన్ని తప్పించుకొని వెళ్ళబోయింది. కాని మరో క్షణంలో నందా అతని చేతుల్లో వుంది.

బిత్తరపోతూ చూసింది. మొదటి సారిగా నందాని మరో దృష్టితో ప్రత్యేకంగా చూస్తున్న మహేష్ హృదయం ఆమెపట్ల అనురాగానికి పునాదిగా ఆకర్షిత మవసాగింది

"నందా!" అతనంత మృదువుగా పిలుస్తుంటే కలో, నిజమో అర్థం కాలేదు ఆమె మాట్లాడకుండా చూస్తుంటే నా మీద కోపం వచ్చిందా నందా?" అడిగాడు మహేష్ ఈ హఠాత్ మార్పే మిటో అర్థం అవడంలేదు ఆమెకి

కళ్ళు వాల్చుకుని—"లేదు. చదువుకున్న మీకు, చదువుకోని బట్లర్ పని మనిషికి భేదం ఏమిటో నాకర్థంకాక బాధ పడ్తున్నాను "


"అంటే " తను విన్నది చెప్పి రోషం, కోపం తొణికిసలాడ్తున్న కళ్ళతో మహేష్‌ని చూస్తూ—

"నేనేం నేరం చేశానని వాళ్ళ

దృష్టిలో నేనలా జారిపోవాలి? ఏం పాపం చేశానని మీకిలా నేను దూరంగా బతకాలి? నాలో ఏం తక్కువైందని మీరలా నన్ను దూరంగా వుంచి నన్ను వేధించాలి మహేష్? మీకంత ఇష్టం లేకపోతే చెప్పండి, నేను నేను నా దారేదో చూసుకుంటాను కాని ఇలా బ్రతకలేను మీకు కేసులు ఫైల్స్, ఫ్రెండ్స్, క్లైంట్స్, పేరుప్రఖ్యాతులు వున్నాయి. కాని నాకున్నది కేవలం మీరొక్కరే. మిమ్మల్నే సర్వస్వంగా ఎంచి ఈ రోజువరకు మీరు మారతారేమోనని వేచివున్నాను మహేష్. నాలో సహనం నశించింది ఇవాళ ఇంట్లో బట్లర్, రేపు నల్గురు అనుకుంటారు. రెండు రోజులు పోతే మీరే ఇంతకంటె నీచంగా మాట్లాడచ్చు. ఇవన్నీ సహించడానికి నేను బతకాల్సిన అవసరం లేదు "

"నందా " కంగారుగా పిల్చాడు మహేష్.

"అంత మాటనకు నందా. నన్ను క్షమించు. నిజంగా సువ్వలా నేనొచ్చేసరికి శ్రీధర్‌తో కబుర్లు చెప్తూ నన్ను పట్టించుకోకపోతే నేను యెంత లోన్లీగా ఫీలయ్యానో తెల్సా? శ్రీధర్ మంచి పని చేశాడు నందా మీ రిద్దరిలా కూర్చున్నా, జంటగా యెక్కడికైనా వెళ్తున్నా నాలో ఏదో అస్పష్టమైన కోరికలు, బాధ రేగేవి. ఇంకో రెండురోజు లాగుతే నేనే శ్రీధర్ని తరిమేసి నీతో కబుర్లు చెప్పి బయటికి తీసుకెళ్ళేవాడ్ని, కాని శ్రీధర్‌కి నీ బాధ చూసి నామీద కోపంవచ్చి చాలా తిట్టాడు. నందా. మరోలా అర్థంచేసుకోక నాలో ఈ మార్పు నిజం ఐ బెగ్ యువర్ పార్డన్ నందా ప్లీజ్ పార్డన్‌మి "



ఛీ-ఛీ నీ కెందుకమ్మా యీ శ్రమా! ఇదే పని చేసేందుకు మా ఆఫీసులో చాలా మందున్నారు!!!

పసిపాపలా తన్ని నమ్మించడానికి కంగారు పడ్తున్న మహేష్‌ని చూడగానే అప్పటి వరకు ఆమెలో గూడు కట్టుకునున్న ఆవేదన, బాధ ఆవిరై పోయాయి.

"మహేష్ నిజంగానా ?" సంతోషంగా అడిగింది.

"నిజం. నందా జరిగిపోయినదానికి, నిన్ను బాధపెట్టినందుకు థౌసెండ్ ఎపాలజీస్ నందా ఐ బెగ్ యువర్ పార్డన్" ఆమె చుట్టు చేతులేసి గుండెలకి హత్తుకుంటూన్న అతని స్వరం ఎంతో సిన్సియర్‌గా వుంది.

"ఇప్పటికైనా నా జీవనజ్యోతి కొత్త వెలుగుల్ని చిందించడానికి మొదలుపెట్టినందుకు-దానికి కారణభూతమైన శ్రీధర్‌కి నా కృతజ్ఞతలు."

"రేపు సాయంత్రం అతనొస్తాడు నందా అప్పుడు జంటగా కృతజ్ఞతలు చెప్దాం సరేనా?" మునివేళ్ళతో ఆమె గడ్డాన్ని ఎత్తి కళ్ళల్లోకి చూస్తూ అన్నాడు మహేష్.

"తప్పకుండా మహేష్ " తృప్తిగా అంటూ అతని చేతుల్లో ఇమిడిపోయింది.

★

మిస్టర్ సంపత్ ఎం.ఏ

మాదిరెడ్డి సులోచన

జరిగిన కథ

ఆదర్శాలకూ, అవసరాలకూ జరుగుతున్న పోరాటంలో అవసరాలదే పైచేయి అని భావించక తప్పని పరిస్థితులలో చిక్కుకున్నాడు సంపత్ కుమార్. ప్రేమించిన సునీతి అపార్థం చేసుకుంది. సునీతి తండ్రి శివరాజు గారి బాకీ వెంటనే కట్టవలసి వచ్చింది. తల్లి అనారోగ్యం ఆందోళన కలిగిస్తూంది. న్యాయమార్గాన సంపాదన కోసం ప్రయత్నించి పరాజితుడవుతున్నాడు సంపత్. శివరాజుగారు పక్షవాతంతో మంచాన పడ్డారు. ఆయన కుటుంబం హఠాత్తుగా సంక్షోభానికి లోనైంది. అవసరాలకు లొంగాడు సంపత్. 'మేల్ ప్రాస్టిట్యూట్'గా తయారయేందుకూ కూడా సిద్ధమై అస్తానా దగ్గర ఉద్యోగానికి చేరాడు. ఒకరోజు చాలామంది హైసొసైటీ యువతుల కోర్కె తీర్చేందుకు వారిముందు నగ్నంగా నిలబడేందుకు సిద్ధమయ్యాడు. ఆ దుస్థితినుండి సీత కాపాడింది. సంపత్ తల్లి మరణించింది. సీత అండగా నిలిచిందతనికి. సునీతికీ సంపత్‌కూ మధ్య దూరం పెరిగిపోతోంది. తన మాట కాదన్నందుకు అస్తానా సంపత్‌ను బెదిరించాడు.

"కమాన్ సంపత్! ఇట్ ఈజ్ గెటింగ్ లేట్!"

ఆమె పిలుపు విని పై సర్దుకుంటూ బయటికి వచ్చాడు.

"ఎక్కడికి?"

"వెడుతున్నాముగా" అన్నది.

"అదే అడుగుతున్నాను. వెళ్ళే చోటు గురించి క్షుణ్ణంగా తెలియపద్దా?"

"తెలివయినవారు మొదటి చూపులోనే గ్రహించవచ్చు."

సంపత్ మౌనంగా ఆమెను అనుసరించాడు. కార్లో కూర్చున్నారు. కారు వెళ్ళి ఓ పోష్ హోటల్ ముందు ఆగింది. డ్రైవరుకంటే ముందే అక్కడ నిలబడిన నేవీ బ్లూ సూట్‌వాలా పరుగెత్తుకుంటూ వచ్చి డోర్ తీసి పట్టుకున్నాడు.

"గుడ్ ఈవినింగ్ మేడమ్' మీ కోసమే అంతా చూస్తున్నారు. ఇప్పుడే

ఇంటికి కూడా రింగ్ చేశాము."

"సారీ ఫార్ ద ట్రబుల్. మీట్ మిస్టర్ సంపత్. సంపత్, మేనేజర్ ఆఫ్ ద హోటల్."

"గుడ్ ఈవినింగ్" తల పంకించి సీత చేతిని పట్టుకున్నాడు. అతని పరిస్థితి దారి తప్పిన కుర్రవాడిలా వుంది. ఆమె ఆప్యాయంగా ఆ చేతిని నిమిరింది. ఇద్దరూ లోపలికి అడుగుపెట్టారు. నీలంకాంతి హాలంతా పరుచుకునివుంది నేలమీద మెత్తని తివాచీ ఎరుపురంగులో గమ్మత్తుగావుంది. హాలు స్థంభాలవద్ద అమర్చిన ఇత్తడి పూలకుండీలు మందమయిన కాంతిలో బంగారములా మెరుస్తున్నాయి. వాటిలో అమర్చిన ప్లాస్టిక్ పువ్వులు నిజమైన పువ్వుల్లాసహజంగా కనిపించాయి. అగరొత్తుల సువాసనలో, లేక అధునాతనంగా అలంకరించుకున్నవారి ఒంటిమీద చల్లుకున్న సెంట్ల సువాసనలో తెలియదుగాని, మత్తెక్కించేలా వుంది. తెల్లని యూనిఫారమ్‌లో వున్న బేరర్స్ అటు, ఇటు నిశ్శబ్దంగా తిరుగుతున్నారు. వారి బైలు, బెల్టులు ఎఱ్ఱగా వున్నాయి. అంతా ఎఱుపు తెలుపుల కలగలుపుగా వుంది.

"హల్లో సీతా!"

సంపత్ ఉలిక్కిపడి చూచాడు. అయిదారుగురు పురుషులు నిలబడి ఆమెకు స్వాగతం చెప్పారు. అందులో నిల్చున్న నాయుడు క్షణం సంపత్ వంక ముఖం చిట్లించి చూచాడు.

"హల్లో టు ఎవ్రీ బడీ " అతి సున్నితంగా జవాబు చెప్పింది.

"మిస్టర్ సంపత్ వీళ్ళంతా ఈ నగరములోని బిజినెస్ మాగ్నెట్లు జంటిల్ మెన్ మిస్టర్ సంపత్, ఎం.ఏ., మేనేజింగ్ పార్టనర్ ఆఫ్ సంపత్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ కంపెనీ "పరిచయం చేస్తుంటే అక్కడివారేకాక సంపత్ కూడా తెల్లమొహము వేశాడు. సీత అతని చేతిమీద గిల్లింది. అతను తేరుకుని అందరితో కరచాలనము చేశాడు.

"మిమ్మల్ని ఇలా కలుసుకోవటం చాలా సంతోషం " అన్నాడు.

అన్ని జతల కళ్ళు తననే చూడటం ఇబ్బందిగా వుంది.

"మీకు కూడా " ఒకతను జవాబు ఇచ్చాడు.

"రండి. పార్టీకి సిద్ధంగా వున్నాయి" ఒకతను దారితీయగా, అతడిని అనుసరించారు.

"వీడెవడూ కొత్త పిట్ట. ఎక్కడో చూచినట్టుంది" నాయుడు మెల్లగా పక్కవాడితో గొణిగాడు.

"ఇంపోర్ట్, ఎక్స్‌పోర్ట్ అంటుందిగా."

"కాసేపట్లో తెలిసిపోతుంది."

వారంతా ఒకరికి వినరానంత మెల్లగా మాట్లాడుకుంటున్నారు.

"సంపత్! అలా బిగుసుకుపోయావేం? ఈ సరుకంతా దర్జీవాడి చేతిలో నాగరికులయిన సరకు."

"అలాగా!" అన్నాడు వారిని అంచనా వెయ్యటానికి ప్రయత్నిస్తూ. హాల్లో ఆడ, మొగా స్వేచ్ఛగా కబుర్లు చెప్పుకుంటు న్నారు. వీరిని చూచి అందరూ నిశ్శబ్దంగా మారిపోయారు.

"నమస్తే" సీత తన ప్రత్యేక ధోరణిలో సున్నితంగా చేతులు జోడించింది. మరోసారి పరిచయాలు అయ్యాయి. అంతవరకు అక్కడి ఏర్పాట్లు చూస్తున్న గుప్త, అస్తానా కళ్ళు వెళ్ళబెట్టారు సీత కళ్ళు చికిలించి చిలిపిగా నవ్వింది.

"షాక్ అనుకుంటాను" అస్తానా దగ్గరగా వెళ్ళి అడిగింది.

"ఆఁ"

"హావిట్" అక్కడున్న మగ్గు లోకి బీర్ ఒంపి అస్తానాకిచ్చింది. లిమ్కా తను తీసుకుంది.

"టు ద హెల్త్ ఆఫ్ మిస్టర్ సంపత్!" తన గ్లాసు అతడి గ్లాసుకు తాకించింది. అంతవరకు నిలబడినవారంతా కీ ఇచ్చినట్టు కదలి డ్రింకులమీద దండయాత్ర సాగించారు.

మెల్లగా డయాస్ దగ్గర వాయిస్తున్న వారు స్థాయి హెచ్చించారు.

"లేడీస్ అండ్ జంటిల్‌మెన్! డ్రీమ్ క్వీన్ సోఫియా మీ వీనులవిందుగా గానం చేస్తారు" అన్నాడు ఒక యువకుడు. మాక్సీ వేసుకున్న అందమైన యువతి మైకు ముందుకు వచ్చి, అతి వినయంగా పెదవులు కదల్చీ కదల్చనట్టు నమస్కరిస్తూ చిన్నగా నవ్వింది ఆమె పింక్ కలర్ మాక్సీ ఆమె శరీరము రంగుతో పోటీపడుతున్నా అందరి కళ్ళు సీతమీదే వున్నాయి. మరూన్ దుస్తులనుండి బంగారు రంగు శరీరము వింతగాను, ఉన్మత్తులను చేసేదిగా వుంది. ఆమె పాట అందుకోగానే బలవంతంగా అందరూ అటు తిరిగారు సంపత్ చికాకుగా సీత వంక చూచాడు. చిన్నగా నవ్వింది

"ఏమిటిదంతా?"

"ఉష్! అమ్మాయిలా ఏమిటా గాభరా: అబ్బాయిలా ప్రవర్తించు" ముందుకు వెళ్ళింది.

"సీతా. లెట్ అస్ డాన్స్!" ఒక వ్యాపారి ముందుకు వచ్చాడు.

"నో. థాంక్స్" లెక్కచేయక మరో వైపు వెళ్ళింది.

"సీతా! ఏమిటిది? బిజినెస్ మాగ్నెట్ యెవరో వస్తున్నారంటే గొప్ప వ్యక్తి అనుకొన్నాను" గుప్త భార్యను నిలేసి అడిగాడు

"నీలాగనా?" కిల కిల నవ్వింది

"సీతా!"

"భయ్యా" ఒకరి నొకరు చూసుకు న్నారు.

"ఇంట్లో గుసగుసలు సరిపోలేదా? కమాన్ బ్యూటీ, వి షల్ డాన్స్" మరొక తను పిలిచాడు.

"ఓ మిస్టర్ రావ్ మీకు సరియైన జోడీ మిసెస్ వర్మ" సీతా మాటలకు అక్కడివారంతా పక్కున నవ్వారు. అతని ముఖం చిన్నబోయింది

"నేను డాన్స్ చేయలేననేగా సీతా నీ మిడిసిపాటు? హోస్టుగా వుండి అవమానిస్తున్నావు" మిసెస్ వర్మ కోపంగా

"మిసెస్ వర్మ, మిమ్మల్ని డాన్స్ చెయ్యొద్దని అనలేదు.స్పోర్టివ్‌గా ముందుకి రండి. స్లిమ్ కాకపోయినా యాక్టివ్‌గా అవుతావు"

"ఊఁ" ఆవిడ దీర్ఘం తీసింది.

వాయిద్యం స్టైలు మారింది. అందరూ తమకు దగ్గరగా ఉన్నవారితో డాన్స్ మొదలు పెట్టారు. ఆ చివర సంపత్, ఈ చివర సీత మిగిలిపోయారు.

"కమాన్" సోఫియా వచ్చి సంపత్‌ను లాక్కుపోయింది.

కాలేజీలో తమాషాకు నేర్చుకున్న గంతులు యిలా పనికివస్తాయని ఏనాడు ఊహించలేదు.

"యు ఆర్ లుకింగ్ మార్వలెస్ ఇందిస్ సూట్" అతని నడుము చుట్టూ ఓ చేయి, మెడపై మరో చేయి వేసింది.

"యు యు ఆర్ నైస్" అన్నాడు అన్నాడు చివరకు.


"ఓబ్బాయ్" ఆమె కిల, కిల నవ్వింది

"మీకన్నా, మీ పాటకన్నా, మీ డాన్స్ కన్నా మీ మ్యానర్స్ బావున్నాయి" అన్నాడు సోఫియా మరోసారి నవ్వింది.

"ఇలాంటి పార్టీలకు రావటం క్రొత్తా!"

"ఊఁ" అన్నాడు. పాట, వాయిద్యాలు ఆగిపోయాయి. అందరూ అలసటగా దొరికిన కుర్చీలలో కూర్చున్నారు. బేరర్స్ మరోసారి అందరికి పానీయాలు అందించాడు.

"మైడియర్ కొకకోలా! ఈ క్లబ్బు



ఈ మధ్య ఆఫీసులో సీట్లో చాలా సేపు ఉండాల్సి వస్తోంది గురూ!!!

కొత్తకదూ?" ఒక యువతి వచ్చి సంపత్ జుట్టు చెరిపింది. ఆమె చేతిలో విస్కీ ఉంది.

"మై డియర్ విస్కీ! పాత రోత కదూ!" సంపత్ అన్నాడు.

అలాంటి మాటలు ఆశించని ఆమె తెల్లబోయింది. ఆమె అక్కడున్న మైకా వ్యాపారి రావ్ కూతురు.

"మేడమ్ డిన్నర్ రడీ" మైక్ దగ్గర అనౌన్స్ చేసిన యువకుడు వచ్చి అతి నమ్రతగా చెప్పాడు. అందరూ డైనింగ్ హాల్లోకి వెళ్లారు. యెవరయినా చూస్తుంటే, మూడు మెతుకులు కరిచి లేచే మొగవారు, ఆకలిగొన్న జంతువుల్లా యెగబడ్డారు.

"జీవితమోరేస్ మిస్టర్ సంపత్! నిలబడితే లాభం లేదు" ఒక వనిత అతని భుజానికి ఢీ కొట్టింది

"రేసులో గెలుపు ఓటమీ ఉంటాయి మేడమ్! మాలాంటివారు వాటికి అతీతులు"

"ఐ పిటీ యువర్ కాన్ఫిడెన్స్"

"ఐ పిటీ యువర్ ఇంటర్

ఫియరెన్స్."

ఆమె చుర చుర చూస్తూ వెళ్ళిపో యింది. అక్కడ అందరిలో ప్రతి విష యములో ప్రత్యేకంగా కనిపించే సంపత్‌ని గూర్చి గుస గుసలు ప్రారంభమయ్యాయి. సీతను ప్రశ్నించే ధైర్యం లేక చెవులు కొరుక్కోసాగేరు. ఆమె స్వభావము తెలుసు. వ్యాపారము పెరగడానికి ఆమె సామర్థ్యము తప్ప గుప్తది ఏం లేదని కూడా తెలుసు.

"ఏమయినా అందమయినవాడినే పట్టింది" మిసెస్‌వర్మ ఈర్ష్యగా చూసింది. ఆమె వారిద్దరి చూపుల్లోని భావము గ్రహించలేదు. కొందరికి నోటి దురుసు యెక్కువ జిజ్ఞాస తక్కువ. టపీమని అనేస్తారేదో ఒకటి. సందర్భం వచ్చి తమ ప్రత్యేకత చెప్పుకోలేని వారిని గూడా రంగములోకి ఈడుస్తారు. అలాంటి వారందరికి సీతంటే భయం. అందుకే కుతూహలాన్ని అణచుకున్నారు. మిసెస్ వర్మ సంపత్‌తో తనకు వచ్చిన అవ కాశము పదే పదే తలుచుకుంటుందో తీయని కలలా.

21

గుప్త హౌస్ కోటునాడాలు ముడివేసు కుని, సీత గదిలోకి వచ్చాడు, ఖాళీ పడక అతడిని వెక్కిరించింది. అతని పిడికిలి బిగుసుకుంది. రాత్రి సంపత్ తమతో వచ్చాడు పార్టీనుండి. తన ఇంటికి వెడతా నంటే సీత వెళ్ళనీయక గెస్ట్ రూమ్‌లో అతనికి పక్క వేయించటం తెలుసు. యెంత నిర్భయంగా, అతనితో కులుకు తుందన్న మాట! ఆ సంగతి ఏమో తేల్చాలి. సమయము చూచాడు ఏడు గంటలయింది. పనివారు చూస్తే పరువు వుంటుందా? విసురుగా గెస్ట్ రూమ్‌కు వెళ్లాడు. సంపత్ స్నానం కూడా ముగించి నట్టుంది. తాపీగా వార్తా పత్రిక చదువుతు న్నాడు.

"గుడ్‌మార్నింగ్ మిస్టర్ గుప్తా!"

"అప్పుడే లేచారే!"


"పది ఏళ్ళున్నప్పుడు అయిన అల వాటు మరి" అన్నాడు నవ్వుతూ.

గుప్త ఊహించి దుష్టత్వంగాని, దుర్మార్గత్వంగాని కనిపించ లేదు అతని కళ్ళు పచ్చి పాలవలె స్వచ్ఛంగా కనిపిం చాయి.

"ఏమిటండీ అలా చూస్తారు?"

"ఏం లేదు" అతను వెనక్కు తిరిగి పిల్లల గదిలోకి వెళ్ళాడు. అక్కడ సీతను చూచాడు. ఇద్దరి బిడ్డల నడుమ హాయిగా నిదురపోతుంది. ఆమె చేయి కూతురుపై ఉంది. కొడుకు చెయ్యి ఆమెపైన ఉంది. అది చూడటానికి యెంతో కమనీయంగా కనిపించింది. చాలాసేపు గుమ్మములో నిల్చున్నాడు. సీత కదిలి కళ్ళు విప్పింది. యెదురుగా గుప్తా కనిపించాడు.

"గుడ్‌మార్నింగ్ భయ్యా " మళ్ళీ కొడుకు వైపు తిరిగి పడుకుంది. అతను నిట్టూర్చి వెనక్కు తిరిగి వచ్చి హాల్లో కూర్చున్నాడు. మనిషి యెంత స్వార్థ పరుడు, యెంత దుష్టుడు! అనవసరంగా పరువు కోసం, తన పురుషత్వం చాటు కోవటం కోసం ఒక అందమైనపుష్పాన్ని నలిపి నాశనము చేశాడు. అంత చేసిన వాడు ఆ పరువు కోసం ఇంకేమయినా



మీరు సూర్య నమస్కారాలు చెయ్యడం మానేయాలి సార్!!

చేస్తాడు అది తప్పని తెలిసినా తనేం చెయ్యలేదు. త్రాగుడు, జూదము, రేసుల్లాగే పరువు ప్రతిష్టల వెంట పరుగెత్తడం కూడా ఒక వ్యసనమే.

"గుప్తాగారూ! మిసెస్ సీత లేస్తే నేను వెళ్లానని చెప్పండి. నా స్నేహితుడు ఒకడు చిక్కుల్లో ఉన్నాడు."

"ఓ కే" మళ్ళీ రానవసరము లేదు అనబోయాడు కాని నోరు పెగల్లేదు. అతను స్నానము చేయాలన్న సంగతి కూడా మరిచిపోయి కూర్చున్నాడు

హాల్లో గడియారం యెనిమిదిసార్లు మోగింది బీబీ వెళ్ళి నిశ్శబ్దంగా పిల్లల్ని ద్దర్ని తెచ్చి తయారు చేసింది.

"బై బై డాడీ!" పిల్లలు వెడుతూ చేయి ఊపితే యెప్పటిలా చేయూపలేకపోయాడు వాళ్ళు వెళ్ళిపోయారు. బీబీ టీ తీసుకుని వెళ్ళి సీతను లేపింది.

"సంపత్ లేచాడా?"

"లేచినట్టు ఉన్నారు. స్నానము కూడా చేశారు"

"లేచినట్టు అంటావేం? అతనికి కాఫీ, పాలు ఏమయినా ఇచ్చావా?" ఈసారి సీత మాటలు పదునుగా వున్నాయి.

"కాఫీ ఇచ్చాను."

"త్వరగా ఫలహారము చెయ్యటానికి ఏర్పాట్లు చెయ్యి" అన్నది దూరంగా వున్న హౌస్‌కోటు అందుకుంటూ రాత్రి బలవంతంగా అతడిని పార్టీకి తీసుకుపోయిందిగాని అతను ఏమీ తినలేదని గ్రహించింది. అందుకే బలవంతం చెయ్యలేదు. ఉదయము త్వరగా లేవాలనుకుంది. ప్రతిరోజూ అలా అనుకుంటూనే ఉంది. ఒక్క రోజయినా యెనిమిదికి ముందు మెలుకువ రాదు.

"ఇంకా ఇక్కడే నిల్చున్నావేం? వెళ్ళి ఫలహారము తయారు చెయ్యి."

"అది కాదండి "

"ఏదికాదు? ఏమిటా నస?" విసురుగా లేచింది.

"సంపత్ అయ్య వెళ్ళిపోయాడు" చివర కెలాగో చెప్పింది.

"ఆఁ నువ్వేం చేశావు! నన్ను లేపకూడదా?" నిప్పులు కురిపించినట్టు అడిగింది

"మీరు మంచి నిదురలో వున్నారు" భయపడుతూ చెప్పింది. ఇదివరకు నిదుర లేపినందుకు మీరు అరిచిన సంగతి గుర్తుకు వచ్చింది.

"సరేలే " ఆమె లేచి బాత్ రూమ్‌లోకి వెళ్ళిపోయింది. స్నానం ముగించి. తెల్లని బార్డరు ప్రింటున్న చీర కట్టుకుంది. అప్పుడే విచ్చిన తెల్ల గులాబీలా ఉన్నది. ఆమె హాల్లోకి వచ్చేసరికి యింకా నైటు డ్రస్సులోనే కూర్చున్నాడు గుప్త.

"ఏమిటీ దేవదాసు పోజు?" హాస్యంగా

అడిగింది సీత అతను పరీక్షగా ఆమె వంక చూచి తల దించుకున్నాడు.

"నాకు ఆకలి వేస్తుంది" లేచి స్నానం చెయ్యి అనలేక, ఆకలి వేస్తుందని చెప్పింది.

"రాత్రి సంపత్ తినలేదని నువ్వూ తినలేదుగా!"

"ఓ! నన్నే చూస్తున్నావా భయ్యా, ఎంత ప్రేమ నేనంటే!" పక పక నవ్వింది.

"అలా నవ్వకు!"

"ఎలా నవ్వను?"

"సీతా! నా ఓర్పును పరీక్ష చేస్తున్నావ్ సంపత్ ఎవరు?"

"మనిషి."

"తెలుసు! మన ఇంట్లో పాతిక రూపాయలకు పని చేసిన అనామకుడు ఎక్స్ పోర్ట్ ఇంపోర్టుకు మేనేజర్ అయ్యాడా?"

"ప్చా ప్చా! అకవుంట్స్ కూడా సరిగ్గా చూసుకోలేవా భయ్యా! అతనికి వందరూపాయలు ఇచ్చేదాన్ని సంపత్ అన్న చక్కని పేరుంటే అనామకుడు ఎందుకయ్యాడు?"

"సీత ప్రాపకముంటే అనామకు డెందు కవుతాడు నా పిచ్చిగాని" వెటకారం చేశాడు.

"అరిగిపోయిన రికార్డులా ఆ అరుపు లెందుకు?"

"పరువు కోసం."

"ఏమిటి ఏమిటి? ఏదో వినరాని మాట విన్నట్టు దగ్గరకు వచ్చింది. అతని భుజాల మీద చేతులు వేసింది.

"పరువా అదెట్లా ఉంటుంది భయ్యా! శ్రీపతిలాగానా! లేదు అతను చనిపోయాడుగా! గుప్తగారూ, పరువు నాయుడిలా ఉంటుంది కదూ?"

"సీతా!" చేతులు విదిలించి లేచాడు. నా బలహీనతను ఆధారం చేసుకొని ఆటలు ఆడుతున్నావ్. దానికి ఓ హద్దు వుందని చెబుతున్నాను."

"నా అసహాయతను ఆధారం చేసుకొని నా జీవితంతో ఆడుకోవడంమాత్రం లక్షణమయిన పనా? అందం ఆధారంగా ఆర్జించటం పరువయిన పని కాదోయ్ ఈ ఇంట్లో ప్రతి వస్తువు మీద నాకు అధికారముంది. నువ్వు సంపాదించిన ప్రతి పైసాలో నాకు భాగం ఉంది."

"లేదని నేను అనలేదు స్నేహము చేసేటప్పుడు అర్హత చూడమంటున్నాను"

"ఏమా అర్హత? నాకు సంపత్ గుణము నచ్చింది. అతను జీవితాలతో ఆడుకోవటం తెలియనివాడు అతను డబ్బు సంపాదించినా నాలాంటివారిని ఓడవారిని ఆదుకుంటాడన్న నమ్మకం నాకుంది."

"నాకు లేదు."

"అది నీ ఖర్మ! దానికెవరేం చేస్తారు?" విసురుగా వెళ్ళి ఒక్కర్తే ఉపహారము చెయ్యటానికి కూర్చుంది తినాలనిపించ లేదు. సూరిని పిలిచి కారుపంపి సంపత్‌ను వెంటనే పిలిపించమని చెప్పింది పండ్లు పట పట కొరికాడు అతను రెండు నిముషాలు ఆలోచించి తల పంకించాడు. మెల్లగా వచ్చి ఆమె ప్రక్కన కూర్చున్నాడు.

"నన్ను క్షమించు సీతా! యు ఆర్ రైట్. నేను హృదయపూర్వకంగా స్వాగతము చెబుతాను సంపత్‌కి" అన్నాడు చిరునవ్వుతో. ఆమె రెప్పలు తాటించింది.

వాహిని



బాపు దర్శకత్వంలో కథానాయకుడు కృష్ణంరాజు సమర్పించే 'భక్త కన్నప్ప'గా కృష్ణంరాజు. అత్యధిక భాగం అవుట్ డోర్లో నిర్మించబడిన ఈ చిత్రానికి కావలసిన భారీ సెట్టింగులు కూడా అవుట్ డోర్ లోనే నిర్మించి చిత్రీకరించబడటం విశేషం. ఈ రంగుల చిత్రంలో కథానాయిక వాణిశ్రీ.

"నమ్మకం కలగటం లేదా? నీమీద ఒట్టు" ఆప్యాయంగా ఆమె భుజాలు నిమిరాడు.

గంట తరువాత సంపత్ వచ్చాడు. అతని ముఖం యెందుకో పాలిపోయినట్టుంది. అతను దేనికో ఆదుర్దా పడుతున్నట్టుంది వాలకం.

"పిలిచారా సీతా?"

"ఫలహారం చెయ్యటానికి తీరికలేని పనులు ఏం చేస్తున్నావ్? దా, మొదట ఫలహారము చెయ్యి" ఆజ్ఞాపిస్తున్నట్టు అన్నా, ఆమె కళ్ళల్లోని ఆప్యాయతకు కరిగిపోయాడు. మెల్ల మెల్లగా అతని దృష్టి పథమునుండి సీత మాయమైంది. ఆ స్థానములో చిరునవ్వులు చిందిస్తున్న 'సంగీతలక్ష్మి'లా కూర్చున్న అనసూయమ్మ ప్రత్యక్షం అయింది. ఆమె తనకిష్టమైన పాట 'సావిరహే' పాడుతుంది. అతని కళ్ళు ఆనందంగా విచ్చుకున్నాయి.

"అమ్మా' " అస్పష్టంగా గొణిగాడు.

"సంపత్!" పాట ఆగిపోయింది.

"పాట ఆపకమ్మా" అర్థించాడు.

"పాట ఆపింది నేను కాదయ్యా బాబూ " సీత ఎకపక నవ్వింది. అదిరి పడ్డట్టు చూచాడు అనసూయమ్మ లేదు. సీత వుంది.

"ఏమిటలా చూస్తున్నావ్?"

"సీతా! స్త్రీలో ఎంత దాచుకున్నా బయటపడే మాతృహృదయము వుంది. దాన్ని ఛిన్నాభిన్నము చేసి ఆడుకోవాలని చూస్తారు ఎందుకు? ప్రతి స్త్రీ మనకు

ప్రియురాలు కాలేదన్న విషయము గ్రహించక రాక్షసుల్లా ప్రవర్తిస్తారెందుకు?"

"మనసుల్లో కరుడుకట్టిన రాక్షసత్వం వల్ల. సంపత్! మన పురాణాల్లో వర్ణించిన రాక్షసులు ఎవరంటావు? ఈ మానవత్వం మరిచిపోయిన మనుషులు. అఫ్‌కోర్స్ మన సినిమావాళ్ళు భయంకరంగా కనిపించాలని కోరలు, రంగు పూశారు "

"అది నిజమే "

"నీ సందేహాలకు సమాధానము తరువాత చెబుతాను. మొదట ఫలహారము చెయ్యి." ఇద్దరూ ఫలహారమునకు ఉపక్రమించారు. అతను వద్దంటున్నా వినకుండా పదార్థాలు వేసింది

"వద్దు సీతా " చెయ్యి అడ్డం పెట్టాడు.

"ఇదిగో అబ్బాయ్ నేను చెప్పినట్టు వినకపోతే మిసెస్ వర్మా దగ్గరకు పంపుతాను."

"నువ్వు చెప్పినట్టు వింటే ఆమెకు సరిజోడు అవుతాను."

అతనికి ఏం గుర్తుకు వచ్చిందో పక్కున నవ్వాడు అది హృదయపూర్వకంగా నవ్విన నవ్వు.

"అమ్మయ్య " అతని నవ్వు చూచి ఆమె నిట్టూర్చింది

"ఏమిటి?"

"మనుషుల్లో పడ్డావు."

"సీతా! రాత్రి పార్టీలో అలా అనౌన్స్ చేశావేమిటి?"

"సీతకు అవాకులు, చెవాకులు పేలే అవసరం రాలేదు ఇంతవరకు. ఇక ముందు వస్తుందేమో చెప్పలేదు."

"నాకేం అర్థం కావటంలేదు."

"వెరీ సింపుల్. రేపటినుండి టొబాకో ఎక్స్‌పోర్ట్‌కి మేము చేస్తున్న ప్రయత్నంలో నీ భాగం ఉంటుంది."

"వద్దు సీతా! నాకెక్కడయినా చిన్న ఉద్యోగం దొరికితే చాలు. నిన్న వారం దరు ఎటువంటివారో గ్రహించగల్గేను. చాలు." అన్నాడు చుట్టుప్రక్కల ఎక్కడయినా గుప్త ఉన్నాడేమోనని చూస్తూ.

"ఆయన లేరులే " అన్నది కాఫీ ఒంపుతూ.

"వాళ్ళందరిలా నన్ను కమ్మని చెబుతున్నావా!"

"లేదు సంపత్! ఈ సమాజంలో మనుషులు తమ చుట్టూ రకరకాల పరిధులు గీసుకున్నారు. ఒక పని ఒక రకం వారే చేయాలని ఎక్కడుంది. ఈ పెద్ద మనుషులంతా ప్రాణంలేని డబ్బును చూచుకుని ప్రాణం ఉన్న మనుషులతో వారి మనసులతో చెలగాటం ఆడతారు " ఆమె పిడికిలి బిగుసుకుపోయింది. ముఖం కంది పోయింది

"వారి ఆటలు కట్టించాలి. ఇన్ని కుతంత్రాలు లేకుండా తెలివి ఉపయోగించి డబ్బు సంపాదించవచ్చునన్న సత్యం వారికి తెలియజేయాలి "

"సీతా! ఎందుకు అంత పట్టుదల "

"పట్టుదలే. నీ విషయములో కాదు. లేవలేనంతగా కూరుకుపోయిన నా పరిస్థితులు పట్ల నీలాంటి యువకులను నిర్వీర్యులను చేస్తున్న సమాజ ధోరణి పట్ల, దాన్ని ఏలుతున్న ధనికవర్గం పట్ల నాకు కసిగా ఉంది సంపత్ "

"సీతా! " ఆమె ముఖం చూస్తే

చేస్తాడు. అది తప్పని తెలిసినా తనేం చెయ్యలేదు. త్రాగుడు, జూదము, రేసుల్లాగే పరువు ప్రతిష్టల వెంట పరుగెత్తడం కూడా ఒక వ్యసనమే.

"గుప్తాగారూ, మిసెస్ సీత లేస్తే నేను వెళ్లానని చెప్పండి. నా స్నేహితుడు ఒకడు చిక్కుల్లో ఉన్నాడు."

"ఓ కే" మళ్ళీ రానవసరము లేదు అనబోయాడు కాని నోరు పెగల్లేదు. అతను స్నానము చేయాలన్న సంగతి కూడా మరిచిపోయి కూర్చున్నాడు.

హాల్లో గడియారం యెనిమిదిసార్లు మోగింది బీబీ వెళ్ళి నిశ్శబ్దంగా పిల్లల్ని ద్దర్శి తెచ్చి తయారు చేసింది.

"బై బై డాడీ!" పిల్లలు వెడుతూ చేయి ఊపితే యెప్పటిలా చేయూపలేక పోయాడు వాళ్ళు వెళ్ళిపోయారు. బీబీ టీ తీసుకుని వెళ్ళి సీతను లేపింది.


"సంపత్ లేచాడా?"

"లేచినట్టు ఉన్నారు స్నానము కూడా చేశారు."

"లేచినట్టు అంటావేం? అతనికి కాఫీ, పాలు ఏమయినా ఇచ్చావా?" ఈసారి సీత మాటలు పదునుగా వున్నాయి.

"కాఫీ ఇచ్చాను."

"త్వరగా ఫలహారము చెయ్యటానికి ఏర్పాట్లు చెయ్యి" అన్నది దూరంగా వున్న హౌస్‌కోటు అందుకుంటూ. రాత్రి బలవంతంగా అతడిని పార్టీకి తీసుకుపోయిందిగాని అతను ఏమీ తినలేదని గ్రహించింది. అందుకే బలవంతం చెయ్యలేదు. ఉదయము త్వరగా లేవాలనుకుంది. ప్రతిరోజూ అలా అనుకుంటూనే



మీరు సూర్య నమస్కారాలు చెయ్యడం మా నేయాలి సార్!!

ఉంది. ఒక్క రోజయినా యెనిమిదికి ముందు మెలుకువ రాదు

"ఇంకా ఇక్కడే నిల్చున్నావేం? వెళ్ళి ఫలహారము తయారు చెయ్యి"

"అది కాదండి "

"ఏదికాదు? ఏమిటా నస?" విసురుగా లేచింది.

"సంపత్ అయ్య వెళ్ళిపోయాడు" చివర కెలాగో చెప్పింది.

"ఆఁ నువ్వేం చేశావు! నన్ను లేపకూడదా?" నిప్పులు కురిపించినట్టు అడిగింది

"మీరు మంచి నిదురలో వున్నారు" భయపడుతూ చెప్పింది. ఇదివరకు నిదుర లేపినందుకు మీరు అరిచిన సంగతి గుర్తుకు వచ్చింది

"సరేలే " ఆమె లేచి బాత్ రూమ్‌లోకి వెళ్ళిపోయింది. స్నానం ముగించి. తెల్లని బార్డరు ప్రింటున్న చీర కట్టుకుంది. అప్పుడే విచ్చిన తెల్ల గులాబీలా ఉన్నది. ఆమె హాల్లోకి వచ్చేసరికి యింకా నైటు డ్రస్సులోనే కూర్చున్నాడు గుప్త.

"ఏమిటీ దేవదాసు పోజు?" హాస్యంగా

అడిగింది సీత. అతను పరీక్షగా ఆమె వంక చూచి తల దించుకున్నాడు.

"నాకు ఆకలి వేస్తుంది" లేచి స్నానం చెయ్యి . అనలేక, ఆకలి వేస్తుందని చెప్పింది

"రాత్రి సంపత్ తినలేదని నువ్వూ తినలేదుగా!"

"ఓ! నన్నే చూస్తున్నావా భయ్యా, యెంత ప్రేమ నేనంటే!" పక పక నవ్వింది.

"అలా నవ్వకు!"

"యెలా నవ్వను?"

"సీతా! నా ఓర్పును పరీక్ష చేస్తున్నావ్ సంపత్ యెవరు?"

"మనిషి."

"తెలుసు! మన ఇంట్లో పాతిక రూపాయలకు పని చేసిన అనామకుడు ఎక్స్ పోర్ట్ ఇంపోర్టుకు మేనేజర్ అయ్యాడా?"

"ప్చ్ ప్చ్! అకవుంట్స్ కూడా సరిగ్గా చూసుకోలేవా భయ్యా! అతనికి వందరూపాయలు ఇచ్చేదాన్ని సంపత్ అన్న చక్కని పేరుంటే అనామకుడు యెందుకయ్యాడు?"

"సీత ప్రాపకముంటే అనామకు డెందు కవుతాడు నా పిచ్చిగాని " వెటకారం చేశాడు.

"అరిగిపోయిన రికార్డులా ఆ అరుపు లెందుకు?"

"పరువు కోసం."

"ఏమిటి ఏమిటి? ఏదో వినరాని మాట విన్నట్టు దగ్గరకు వచ్చింది. అతని భుజాల మీద చేతులు వేసింది.

"పరువా అదెట్లా ఉంటుంది భయ్యా! శ్రీపతిలాగానా! లేదు అతను చనిపోయాడుగా! గుప్తగారూ, పరువు నాయుడిలా ఉంటుంది కదూ?"

"సీతా!" చేతులు విదిలించి లేచాడు నా బలహీనతను ఆధారం చేసుకొని ఆటలు ఆడుతున్నావ్ దానికి ఓ హద్దు వుందని చెబుతున్నాను "

"నా అసహాయతను ఆధారం చేసుకొని నా జీవితంతో ఆడుకోవడంమాత్రం లక్షణమయిన పనా? అందం ఆధారంగా ఆర్జించటం పరువయిన పని కాదోయ్ ఈ ఇంట్లో ప్రతి వస్తువు మీద నాకు అధికారముంది నువ్వు సంపాదించిన ప్రతి పైసాలో నాకు భాగం ఉంది."

"లేదని నేను అనలేదు స్నేహము చేసేటప్పుడు అర్హత చూడమంటున్నాను"

"ఏమా అర్హత? నాకు సంపత్ గుణము నచ్చింది అతను జీవితాలతో ఆడుకోవటం తెలియనివాడు అలాను డబ్బు సంపాదించినా నాలాంటివారిని పేదవారిని ఆదుకుంటాడన్న నమ్మకం నాకుంది "

"నాకు లేదు."

"అది నీ ఖర్మ! దానికెవరేం చేస్తారు?" విసురుగా వెళ్ళి ఒక్కర్తే ఉపహారము చెయ్యటానికి కూర్చుంది. తినాలనిపించ లేదు. సూరిని పిలిచి కారుపంపి సంపత్‌ను వెంటనే పిలిపించమని చెప్పింది. పండ్లు పట పట కొరికాడు. అతను రెండు నిముషాలు ఆలోచించి తల పంకించాడు మెల్లగా వచ్చి ఆమె ప్రక్కన కూర్చున్నాడు.

"నన్ను క్షమించు సీతా! యు ఆర్ రైట్. నేను హృదయపూర్వకంగా స్వాగతము చెబుతాను సంపత్‌కి" అన్నాడు చిరునవ్వుతో.ఆమె రెప్పలు తాటించింది.

భయం వేసింది.

"అందుకు ఎవరో ఏమో చెయ్యాలని కాదు మనమే చేసి నిరూపించాలి. డబ్బు సంపాదించాలి. మనలాగ ఈ ధనికవర్గపు విషకోరలకు బలి అయ్యే అమాయకులను రక్షించుకోవాలి."

"సితా! ఆవేశపడుతున్నావు మన మొక్కరము ఏం చేయగలము చెప్పు."

"ఏదో ఒకటి చేయాలి! ఒకరు ప్రారంభిస్తే నల్గురు చేయూత నిస్తారు. సమాజాన్ని వ్యక్తులు, వ్యక్తిని సమాజం దూషిస్తూ కూర్చుంటే ఏ పని కాదు. నా మాట విను నువ్వు వెనుకంజ వేయకు. వ్యభిచారంకంటే హీనమయింది కాదు"

"సీతా!"

"అవును సంపత్! నువ్వు నా మాట వినకపోతే బలవంతంగా చేయించాల్సి వస్తుంది."

అతను ఆలోచిస్తూ కూర్చుండిపోయాడు అవును, కాదు అని అనలేదు. అతనికి ఆలోచించటానికి సమయమిచ్చి ఆమె లోపలికి వెళ్ళింది చూపుడు వేలుతో గడ్డం రాసుకుంటూ చాలాసేపు కూర్చుండిపోయాడు సంపత్

22

బాబుకు పిచ్చి పట్టినట్టుంది చదువు వద్దు పనిచేస్తానంటే చదువో అంటూ గోల పెట్టిన తండ్రి లేడు, చదువు లేదు. ఆయన సంపాదించిన ఆస్తిలేదు. యూత్ ప్రోగ్రసివ్ పార్టీలో చేరి తాను సాధించిందేమిటి? కొన్ని స్లోగన్స్ వంటపట్టాయి పిడివాదం కొంత అబ్బింది. ఉన్న ఆస్థి పోయింది, ఆత్మీయులు లేరు ఆరు నెలలు జైల్లో వుండి వచ్చేసరికి యెన్ని మార్పులు జరిగాయి. అదీ సంపత్ కలుగ చేసుకున్నాడని వదిలారు. లేకపోతే కేసు పెద్దదే అయి వుండును. ఒకే ఒక ఆశ మిగిలింది సంపత్‌ను కలుసుకోవాలని. అతను చిన్న సహాయము చేస్తే తన బ్రతుకేదో తాను బ్రతుకుతాడు. మెరిసేదంతా మేలిమి కాదు ఎన్నో విషయాలు హృదయము కదిలించేలా చెప్పేవారు. ఉపన్యాసాలవరకే వ్యక్తికి, వ్యక్తి మాటలాడే మాటలకు సంబంధం లేదట. 'అబ్బ పోర్సిబుల్ స్పీచ్' అంటూ మురిసి పోవటానికే నీతి. ప్రోగ్రస్ అంటే యెదుటివారికి చెప్పటమేనట. ఎంత అందంగా వుంది సమర్ధింపు! సీత ఇల్లు గుర్తించి ఆగిపోయాడు. బెల్ కొట్టాడు. బీబీ వచ్చింది తలుపు తీసుకుని.

"సీతగారున్నారా?"

"లేరు"

"సంపత్ ఉన్నాడా?"

"లేరు."

"సీతగారు యెక్కడికి వెళ్ళారు?"

"తెలియదు"

"ఎప్పుడొస్తారో తెలుసా?"

"తెలియదు."

"ఏం తెలుసు?" విసుగ్గా అడిగాడు

"వండి పెట్టడం" చురుకుగా జవాబు చెప్పింది. ఆమెను యెంత అడిగినా లాభం లేదని మెల్లగా సునీతి ఇంటివైపు వెళ్లాడు అతను ముందు గదిలో పిల్లలకు ట్యూషన్ చెబుతున్న సునీతిని చూచి ఆశ్చర్యపోయాడు.

"నమస్తే!"

"నమస్తే రండి" ఆహ్వానించింది. అతను వెళ్ళికూర్చున్నాడు.

"చూడండి అమ్మాయిలు ఈ లెక్కలు చేస్తూండండి" లోపలికి వెడుతూ రమ్మన్నట్టు చూచింది. అతను ఆమెను అనుసరించాడు ఇద్దరూ లోపలి గదిలో కూర్చున్నారు. ఇంట్లో చాలా వస్తువులు కనిపించలేదు. ఖరీదయిన సోఫా స్థానములో కేన్ చేర్స్ ఉన్నాయి. టెలిఫోన్ కనిపించలేదు.

"కాఫీ తీసుకుంటారా"

"అక్కరలేదు మీకు మీకు "

"ఏమిటండీ? నేను ఏమీ అనుకోను. అడగండి."

"సంపత్' విషయము ఏదయినా తెలుసా?"

ఆమె ముఖంలో రంగులు మారిపోయాయి. క్రింద పెదవి పళ్ళక్రింద నొక్కిపట్టింది.

"అతను ఎక్కడికి వెళ్లాడో తెలుసుకుందామని "

"ఆ సీతను అడగలేకపోయారా"

పదునుగా ఉంది మాట.

"ఆమె లేదు."

"ఇంకేం ఇద్దరూ కలిసి ఏ కాశ్మీర్‌కో వెళ్ళివుంటారు."

"సునీతిగారూ!"

"కోపమెందుకు అలా వెళ్ళి అడగండి." ఆమె మాటల్లోనే కాలింగ్ బెల్ మ్రోగింది. వెళ్ళి తలుపు తీసింది పండ్లవాడు నిల్చున్నాడు.

"ఒక్క నిముషం ఉండు చరితా!" అక్కడ కూర్చున్న అమ్మాయిని పిలిచింది. కరెంటు బిల్‌కని దాచిన డబ్బులు పండ్లవాడి కిచ్చింది.

"ఎం టీచర్!"

"అదిగో ఆ ఎదురింటి మేడమీద మా ఇంట్లో అద్దెకుండిపోయిన వారున్నారమ్మా. లైటు బిల్లు నలభై మూడు రూపాయలు ఇవ్వాలి అడిగి తీసుకురా." చరిత నోటుపుస్తకం క్రింద పెట్టి వెళ్ళింది. సునీతి తిరిగి వచ్చింది బాబు తమ ఇంటి పరిస్థితి వివరించాడు.

"నాన్నగారు వేళాలుపట్టి పోయారండీ. ఆస్తి అంతా ఆదర్శాలకు తగలేశాను. ఆవేశంలో చెయ్యి చేసుకున్నందుకు జైలు శిక్షకూడా అనుభవించాను."

"బావుంది. మోసగాడని నమ్మకుని తలొక రకంగా మోసపోయాము"

"ఏమిటి మీరంటున్నది సంపత్ గురించేనా"

"ఆఁ అతని గురించే. అతని పేరెత్తడము కూడా ఇష్టంలేదు నాకు." ఆమె ఏహ్యత ముఖంలో స్పష్టమయింది.

"సునీతి గారూ! మీ రేమన్నా వింటానుకాని సంపత్‌ను ఒక్కమాటన్నా భరించలేను. ఈనాడు కాస్త ప్రపంచ జ్ఞానముతో మనిషిగా మిగిలానంటే వాడి చలువేనని నమ్మకంగా చెప్పగలను."

"ఉహుఁ! మూఢ నమ్మకము పెంచుకున్నాము ఈనాడు బికారుల్లామిగిలామంటే అతని చలవే " ఆమె మాట పూర్తి కాక పూర్వమే చరిత పరుగెత్తుకుంటూ వచ్చింది.

"ఇదిగో టీచర్ వాళ్లు వాళ్లు నానా మాటలంటున్నారు. యెక్కడెక్కడి

బిల్స్ తెచ్చి మాముఖాన కొడతారా అంటూ చివరకు అతనేమో 'బల్బ్‌కు రూపాయి లెక్కన ఈ యెనిమిది రూపాయలు తీసుకు పో' అన్నాడండీ." యెనిమిది రూపాయలు బల్లమీద పెట్టింది. ఒగరుస్తూ సావిత్రమ్మ బయటికి వచ్చింది.

"వీడమ్మ కడుపు కాలిపోనూ' రేడియో ఫ్యాన్లు, గ్రైండర్లు ఉపయోగించారు. అవి యెవరు కడతా రనుకున్నారో " మండి పడింది.

"అమ్మా' అందుకే నేను మొత్తుకుంటాను వేషం చూచి సంస్కారవంతులు అనుకోరాదని " సునీతి కళ్లు నీటితో నిండాయి. ఒక్క రోజే గడువుంది. ఈ ఒక్క రోజు కట్టకపోతే వైరు కోస్తారు. కనెక్షన్ తీస్తారు. తాము కట్టే సగండబ్బు నానా అవస్తలు పడి దాచింది.


"ఇప్పుడెలాగే అమ్మాయి?"

"బాబూ! ఒక్క పని చేసి పెడతావా? తాకట్టు పెట్టి, తిరిగి విడిపించుకునే స్థితి లేదు. ఈ గాజులు తీసుకుని అమ్మి పెడతావా? నాన్నగారికి మందులుకూడా కావాలి" అన్నది. ఆమె ముఖంలో ఏ భావము చదువలేక పోయాడు.

"గాజులు అమ్ముతావా? మరి మీకెలాగే అమ్మాయి?"

"అమ్మా' మనసున్న మనుష్యులకే నమ్మకము లేదు. ప్రాణం లేని వస్తువులే ఆదుకుంటాయి! అభిమానము అమ్ముకోకుంటే చాలు " అన్నది విరక్తిగా.

బాబుకు నోట మాట రాలేదు. తను మంచే చేశాడు. అవినీతిని బయట పెట్టబోయాడు. కాని సరియైన పద్ధతి అవలంబించలేక పోయాడు. దానివల్ల వచ్చిన



ఏవిటిది అల్లుడూ! నమ్మలేకుండా ఉన్నానే??

అనర్థం చూస్తే అతని మతి పోయింది. మెల్లగా బయటికి వెళ్ళి గాజులు అమ్ముకు వచ్చాడు. కరంటు బిల్ తనే కడతానన్నాడు.

"ఇప్పుడు ఆఫీసులు మూసేస్తారు సంపత్ సారీ బాబూ." బాబు చిన్నగా నవ్వాడు.

"ఇప్పుడు యెక్కడికి వెడతావ్?" మాట మార్చింది సునీతి.

"మొదట ఆ సచమ సంగతేమో కనుక్కుంటాను "

"చూడు బాబూ' ఒక్కమాట చెబుతాను వింటావా, వెనుకటి కొందరు రాజుల కుమారులనో, కుమార్తెలనో, రాజునే స్వయంగా ఓ ప్రమాదం నుండి రక్షించి, రాజుగారి దృష్టిలో ప్రాణదాతగా చిత్రింపబడి, ఆ తరువాత యెన్ని నేరాలు చేసినా మాఫ్ అనిపించుకునే వారట. అలాగే సచమగారు సమాజంలో ఓ పేరు తెచ్చుకున్నాడు. ప్రథమంగా ప్రగతి పథంలో నడువటానికి దారిచూపాడట. యువకులను ముందంజ వేయించే ఉత్తేజ కరమయిన కవిత్వం రాశాడు. అతని ఇప్పుడు

మీరు ఏమన్నా ఓ పిచ్చివాడి క్రింద జమ కడతారు. యికనయినా మీరు స్వశక్తిని నమ్ముకుని బ్రతుకండి."

బాబు చిత్రంగా, ఆశ్చర్యంగా ఆమె వంక చూచాడు.

"ఏమిటలా చూస్తారు?"

"ప్రతి చిన్న విషయములో ఇంత నిశితంగా ఆలోచించే మీరు, మా సంపత్ విషయములో యెలా తొందర పడ్డారా అని చూస్తున్నాను "

"కాఫీ తెస్తాను." మాట మార్చి లోపలికి వెళ్ళిందామె.

"అందుకే ప్రేమ గుడ్డిది అన్నారేమో " అనుకున్నాడు. ప్రేమ ఉన్న చోట మంచి అయినా, చెడు అయినా గుడ్డిగానే కనిపిస్తుంది. కాఫీ త్రాగి, వెళ్ళతానని బయలుదేరాడు బాబు. తన జీవితం లాగే, బోసిగా, నిర్మానుష్యంగా కనిపించాయి రోడ్లు.

అతను అలా వెళ్ళిపోగానే ఆలోచిస్తూ నిలబడింది సునీతి. ఇల్లు అద్దె మోజు తీరి పోయింది. యెన్ని విధాలుగా ఆడించాలో అన్ని విధాలుగా ఆడించారు. క్రింద ఇల్లు చూచి పైన బావుందన్నారు. దానికి సరే అంది. పైనున్న వారికి నీళ్ళు రావని పేచీ పెట్టారు. మోటారు పెట్టించమని, అది పెట్టించాక మీరే పైకి వెళ్ళండని గోల మొదలు పెట్టారు. దాంతో విసుగెత్తి పోయింది. నీటి బిల్లు ఇంత వస్తుందా రాయించుకున్నారా, ఇంటిటాక్స్ మీరుంటే యెందుకు వేస్తున్నారు? లాంటి ప్రశ్నలు చూస్తే కోపం ముంచుకు వచ్చేది. అయినా కంట్రోల్ చేసుకున్నది.

"అమ్మాయ్! పచారీ కొట్టువాడు రెండు వేలయినా చెల్లు పెట్టనిదే సామాన్లు ఇవ్వనంటున్నాడే." ·

"ఊఁ "

"ఏం చేద్దాం? రాముడిని అడగనా!"

"రాముడికి మనము లేనివాళ్ళలో జమ అమ్మా. యెందుకీ తాపత్రయము! ఇంటి మీదే మరో అయిదు వేలు తీసుకుందాం."

"తీర్చేదెలా?"

"అది తరువాత ఆలోచించుకుందాము" అన్నది.

"ఏమిటో! ఉన్నది వండుకుందామన్నా నడుము నొప్పి. కాళ్ళు తీపరం. ఒకనాడు చచ్చిందాన్ని కాదు, బ్రతికిన దాన్ని కాదు" ఆమె మూల్గుతూ లోపలికి వెళ్ళింది. తలుపు వేద్దామని వచ్చిన సునీతి అలాగే ఆగి పోయింది. యెదుటి బంగళా ముందు నిల్చున్న యువకుడు యువతికి 'టాటా' చెబుతున్నాడు. తము అలాంటి వీడ్కోలు యెన్ని సార్లు తీసుకున్నారో! సంపత్ చూపుల్లో కరిగి పోయేది. ఆ కాలము గతించింది. గతము మధురమైనదిగా తనకే మిగిలి పోయిందా, అందరికి అంతేనా!

"ఏమిటమ్మా సునీతి ఇది "ఉలిక్కిపడి చూచింది, యెదురుగా చరిత, తల్లి నిలబడి ఉన్నారు. చరిత ముఖం వాచి ఉంది, ఆ అమ్మాయి ఏడ్చినట్టు స్పష్టంగా తెలుస్తుంది.

"ఏమయిందండీ?" కంగారుగా అడిగింది.

"కష్టాల్లో వున్నావు, మర్యాదస్తుల పిల్లవని, పిల్లలను ట్యూషనుకు పంపితే, వసూళ్ళకు పంపుతావా?"

"వసూళ్ళకా! . సమయాని కింట్లో యెవరూ లేరండీ, అందుకని."

"నువ్వు వెళ్ళు, అంతే కాని నా పిల్లలను అలా తిప్పటం ఏం బావుండ లేదు. రేపటి నుండి నువ్వే మా ఇంటికి రా. ఇవ్వాళ ఇది అయింది. రేపు పని మనిషి చేసే పనులు చెబుతావు" ఆవిడ కూతుర్నీ లాక్కుని పెద్ద, పెద్ద అంగలు వేస్తూ వెళ్ళిపోయింది.

సునీతి అలాగే స్థాణువులా నిలబడి పోయింది.

"అమ్మా! సునీతీ " శివరాజు కంఠము విని లోపలకి వెళ్ళిందామె.

23


'సంపత్ ప్లాస్టిక్ ఎక్స్‌పోర్ట్', సంపత్ లీఫ్‌టొబాకో ఎక్స్‌పోర్ట్స్' 'సంపత్ స్టీల్ ఇండస్ట్రి అండ్ ఎక్స్‌పోర్ట్స్ ' అన్న లెటర్ హెడ్ ప్యాడ్స్ చూచాడు గుప్త. అతనికి చాలా అవమానకరంగా ఉంది. కొన్నేళ్ళుగా తాను సాధించలేనిది ఒక్క సంవత్సరంలో సాధించాడు. అది సంపత్ లోని చాతుర్యమా, లేక సీత సహ కారము వల్లా!

"బీబీ! అమ్మగా రెక్కడ?" గుప్త అరిచాడు.

"సంపత్ గారికి ఎక్కడో పార్టీ ఇస్తున్నారట. అక్కడికి వెళ్ళారు" బీబీ నిదానంగా చెప్పింది.

"సంపత్‌కు పార్టీ ఇస్తే ఈవిడెందు కట?"

"చప్పట్లు కొట్టడానికి. ఐమీన్ అత నేదో మాట్లాడితే చప్పట్లు కొట్టాలిగా!" నడుము బెల్టు బిగించుకొంటూ వచ్చాడు నాయుడు.



మావిడ ఒళ్ళు వంచి భలేగ పని చేస్తుందోయ్! !

"హల్లో మిస్టర్ నాయుడూ!" అన్నాడు. ఒకప్పుడు నాయుడంటే భయపడే గుప్త ఇప్పుడు నిర్లక్ష్యంగా చూస్తున్నాడు.

"ఆహ్వానము నీకు రాలేదా?"

"వచ్చే ఉంటుంది" ముఖం చిట్లించాడు.

"అహహా .మిస్టర్ గుప్తా, అబద్ధం ఆడటం కూడా ఒక ఆర్టేనోయ్. రాదు, సీత విషయము నాకు బాగా తెలుసు. తన్ను వ్యతిరేకిస్తున్నవారిని గంజిలో ఈగను తీసివేసినట్టు తీసివేస్తుంది. నిన్ను పిలవదు "

"అబ్బ! గుప్తగారు, నాయుడిగారికి యెదురుగా కూర్చోవటమా! యెంత సుదినము " అప్పుడే వచ్చిన సీత పక పక నవ్వింది. సీతను చూచి ఇద్దరూ సర్దుకున్నారు. ఆమె వచ్చి వారికి యెదురు సోఫాలో కూర్చుంది. బీబీ మంచినీళ్ళ గ్లాసు తెచ్చింది. గ్లాసు అందుకొని గడ గడ త్రాగేసింది.

"సీతా! పార్టీ గ్రైగా వుందా ఏం?" నాయుడు నవ్వుతూ అడిగాడు. ఆమె కళ్ళు చికిలించి నవ్వింది.

"అతనింకా వెట్ వరకు రాలేదు " ఆమె మాటల్లోని భావము గ్రహించిన

గుప్త ముఖం మాడిపోయింది.

"ఏమిటి భయ్యా. దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్?"

"ఏం లేదు యెక్కడికి వెళ్ళావు, యెందుకు వెళ్లావు అని అడిగే ధైర్యం అతనికి లేదు."

"సంపత్ పనులకు చప్పట్లు కొట్టి కొట్టి నీ చేతులు అలసిపోయి, నొప్పి అవుతున్నాయని అతని బాధ "

"ఓ మిస్టర్ నాయుడూ! మీరు వకాల్తా కూడా ప్రాక్టీస్ చేస్తున్నారా? ఒకప్పుడు అలసిన మనసు, శరీరము ఏకమయి రోధించాయి. మా భయ్యా బాధ పడలేదు అతనంత పిరికివాడు కాడు" సమయము చూసుకుని, లేచింది. ఇద్దరూ పళ్ళు కొరుకుతూ కూర్చుండిపోయారు.

సీత స్నానము ముగించి, పిల్లలతో ఆడుతూ గార్డెన్‌లో కాసేపు గడిపింది. అప్పటికే చుట్టూ చీకట్లు అలుముకున్నాయి. ఎరుపు రంగు ఇంపోర్టెడ్ టోయాటో కారు వచ్చి ఆగింది ఇంటి ముందు. డ్రైవర్ దిగి వచ్చి కారు డోరు తీసి పట్టుకున్నాడు. మెల్లగా కారు దిగాడు సంపత్. అతను తనను చూస్తాడు. వస్తాడనుకున్న సీతను గమనించనట్టే వెళ్ళాడు. అతను సీత ఇంటి పై భాగములో ఉంటున్నాడు. రాత్రిళ్ళు ఆలస్యంగా వచ్చినా యెవరికీ ఇబ్బంది కలుగరాదని బయటినుండి మెట్లు వేయించాడు చక చక మెట్లెక్కి పైకివెళ్లాడు. అతని వెనుకాలే డ్రైవర్ బ్రీఫ్‌కేసు, ఫైళ్లు పట్టుకుని వెళ్లాడు

పిల్లలని స్టడీ రూమ్‌లో వదలి మెల్లిగా ఆమె పైకి వెళ్ళింది బట్టలయినా మార్చకుండా బల్లముందు కూర్చుని చకచక వ్రాసుకుంటున్నాడు. అతని గదిలోఅడుగ పెట్టగానే సీత హృదయములో ఒక పవిత్రమైన భావము మెదులుతుంది తలుపుకు యెదురుగా ఉన్న అనసూయమ్మ బస్ట్‌సైజు ఫోటో సజీవ కళతో పలుకరించినట్టే ఉంటుంది. ఉదయము లేస్తూనే ఆ ఫోటో ముందు అగరొత్తులు వెలిగించి పెడతాడు. అతని పూజ అదే కాబోలు అని నవ్వుకుంటుంది

"బావుంది వరస, యెవరయినా వచ్చి ఓ ప్రక్క భుజము కోసుకుపోయినా తెలియదన్నమాట" కాస్త గట్టిగానే అడిగిందామె

"ఆఁ " పెన్ను ప్రక్కన పెట్టి ప్రక్కకు తిరిగి చూచాడు

"ఏమిటంత పరధ్యాస, ఇంటికి రాగానే టీ, కాఫీ త్రాగాలని లేదా?"

"ఊఁ నువ్వు త్రాగనిస్తావా ఏమిటి? వ్యాపారమంటే ఏమిటో రుచి చూపావు" అన్నాడు రెండు చేతులు వెనక్కి విరిచి కట్టి అలా కట్టినప్పుడు యెంతో విశ్రాంతిగా అనుభూతి చెందుతాడు

"అయితే కాఫీ రుచి తెలియదా?"

"అది కాదు సీతా, మధ్యాహ్నము వైజాగ్ నుంచి ఫోన్ వచ్చింది. షిప్పింగ్ ఏజెంట్స్ ఏదో ట్రిక్ చేస్తున్నారట అమర్ ఏజెంసీ వాళ్ళతో అంతా చెప్పాను. కమిషన్ మాట్లాడి వచ్చాను ఇప్పుడు షిప్ లేదంటున్నారట. గోడౌన్స్ చార్జెస్ బోలెడవుతాయి మనకు నమ్మకమయిన మనిషి ఒకడు అక్కడ ఉండాలి. భారీ యెత్తున వ్యాపారం చేస్తే భారీ యెత్తున తలనొప్పి వస్తుంది. బాధ్యతలు భారీగానే

ఉంటాయి "

"వ్యాపారము అన్నాక ఇలాంటివి సహజమే లేచి కాఫీ తాగు "

"అలాగేలే వ్యాపారం రెండు రకాలుంటుంది ఒకరిని ముంచి తను తేలటం ఇతరులను తేల్చి, మనము పైనే నిలబడాలనుకొంటే అనుక్షణము అతి జాగ్రత్తగా వుండాలి "

"అయితే మమ్మల్ని తేలుస్తావన్న మాట" మరోసారి కిల కిల నవ్వింది ఈసారి నవ్వు స్వచ్ఛంగా, నిర్మలంగా ఉంది

"రేపు వైజాగ్ వెళ్ళితేగాని అక్కడి విషయాలు తెలియవు" అతని మాట పూర్తి కాకముందే కాఫీట్రేతో బీబీ వచ్చింది

"అయ్యగారూ! మీ కోసం బాబుగారు వచ్చి వెళ్ళారు తను మళ్ళీ రావాలనని, నాంపల్లి ధర్మసత్రములో ఉంటానని చెప్పారు" అన్నది నిదానంగా

"ధర్మసత్రమా!" సంపత్ ముఖంలోని రంగులు మారాయి అతను కోటు తీసి పారేసినట్టు స్టాండు మీదికి విసిరి, కాఫీ రెండు గుక్కల్లో త్రాగేశాడు

"ఏమిటా తొందర! పనులన్నీ నిదానంగా చేస్తావు భోజనము దగ్గరకు వచ్చేసరికి ఎవరో తరిమినట్టు, వెంటబడినట్టు చేస్తావేం!" సీత మందలింపుగా అన్నది

"నీకు తెలియదు సీతా " అతను చక చక క్రిందికి దిగివచ్చి మళ్ళీ తన కారు తీశాడు వెనక్కు తిరిగి చూడకుండానే కారు దూసుకు పోయింది

నాంపల్లి ధర్మసత్రములో అడుగు పెట్టి క్షణం నిలబడి పోయాడు నేల ఈనినట్టుంది పరిస్థితి మనుషులకు తోడు ఈగలు. తడి నేల, ఉమ్ములు. కొన్ని విషయాలు సమాజం మీద నెడతారు జనం శుభ్రత కూడా సమాజం నేర్పాలా! తన పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలియదా! అతన్ని చూడగానే జనము టక్కున మాటలు ఆపేశారు వింతగా చూడటం మొదలు పెట్టారు

"బాబు అనే అతను ఏ గదిలో ఉన్నాడో తెలుసా!" అతని ప్రశ్న విననట్టే అతడి పర్సనాలిటిని, అతని ఖరీదైన దుస్తులను చూడసాగేరు

"ఏమిటి సెలవిస్తున్నారు!" అంగవస్త్రం దులుపుకుంటూ వచ్చాడు పూజారి, బాబు వివరాలు చెప్పాడు

"ఓ కుర్రాడు అచ్చు మీరు చెప్పినట్టే వున్నాడు గదిలో లేడు వరండాలో ముడుచుకుని పడుకున్నారు" అతను దారి తీస్తే అతని వెంట వెళ్లాడు

అపస్మారక స్థితిలో, జ్వరంతో మూల్గుతున్నాడు బాబు అతని బట్టలు, పరిస్థితి చూస్తే కళ్ళకు నీళ్ళు వచ్చాయి ఒక్కసారి రామనాథం గుర్తుకు వచ్చాడు నిట్టూర్చి బాబును రెండు చేతులపై తీసుకుని కారు వరకు తెచ్చాడు

"ఎవరూ!" కళ్ళు విప్పాడు బాబు.

"నేను రా "

"సంప త్" బావురుమన్నంత పని చేసి, మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు అతన్ని కార్లో పడుకోబెట్టాడు

"మీలో ఎవరయినా నర్సింగ్ హోమ్ వరకు సాయంగా వస్తారా!"

"నేను వస్తాను పదండి" ఓ మధ్య వయస్కుడు కారు ఎక్కాడు అతని

వాలకం చూస్తే కారు యెక్కితే చాలు అన్నట్టుంది. బాబును నర్సింగ్ హోమ్‌లో చేర్పించి, అతనికి కొంత డబ్బిచ్చి బయటకు వచ్చాడు యెలాగయినా ఒక మనిషిని చూచి, బాబు దగ్గరుంచాలి అతను సుశీలమ్మ కోసం వెళ్ళాడు అక్కడ అతనికి దారుణమైన వార్తలు తెలిశాయి గంగారావు పూర్తిగా సాంప్రదాయ సహకార సంఘానికి అంకితమయి పోయాడట అతన్ని సంఘము వారు పూర్ణకుంభముతో, మేళ తాళాలతో ఊరేగించారట అతను తన భార్యా బిడ్డలతో యెలాంటి సంబంధము లేదని చెప్పాక, రామనాథం ఇల్లు కొన్నవారు సుశీలమ్మను వెళ్ళగొట్టారట ఆమె అయ్యరు హోటల్లో పప్పు రుబ్బుతుందట మొగపిల్లలిద్దరూ అక్కడే సర్వర్లుగా పని చేస్తున్నారట ఒకతను వారుంటున్న గది చూపించాడు సంపత్ తలుపు తట్టగానే పదమూడేళ్ళ అమ్మాయి తలుపు తీసింది ఆ అమ్మాయి ముందు ఎంబ్రాయిడరీ చేస్తున్న చీర, దారాలున్నాయి ఆమె మొదట కళ్ళు తాటించింది

"బాబాయ్ మీరు మీరేనా?" ఆశ్చర్యంగా చూచింది

"లక్ష్మీ' నువ్వా " ఆ పిల్లను అంతకంటే ఆశ్చర్యంగా చూచాడు పేదరికానికి ప్రతినిధిగా ఉంది ఆ అమ్మాయి అతని చేతిలో ముఖం దాచుకుంది

"ఊర్కో లక్ష్మీ! అమ్మేది?" ఆమె జరిగి కళ్ళు ఒత్తుకొని తల్లిని పిలుచుకు వచ్చింది ఆమె అంటే అరగంటవరకు ఏడుస్తూనే ఉంది వారిని ఓదార్చాడు

"వదినా! మెడకు తాడేసి మరీ లాక్కొస్తాను అన్నయ్యను నువ్వేం దిగులు పడకు మనము బాబును రక్షించుకోవాలి "

"అంతకంటేనా? పెద్దవాడిని అక్కడే పెడదాం నా బ్రతుకేదో ఇలా గడవని సంపత్ యెక్కడయినా ఫ్రీ బోర్డింగ్ వుంటే లక్ష్మిని చేర్పించు ఈ పరిస్థితుల్లో అది పెద్దమనిషి అయింది నా గుండె చెదిరిపోయిందనుకో "

"ఇక అన్ని బాధ్యతలు నాకు వది లేయి నేను చెప్పినట్టు విను "

"అంత మాటన్నావు చాలు" అన్నది సంపత్ విషయాలు విన్నది ఆమె ఆనందం ఇంతా అంతా కాదు

"విని ఆనందించటానికి అత్తయ్య లేదు" ఆమె కళ్లు ఒత్తుకుంది

"వదినా! మీరంతా వున్నారు మీలో అమ్మ కనిపిస్తుంది అది చాలు" అన్నాడు

"నీది గొప్ప హృదయమయ్యా "

"కాదు వదినా, నీదీ గొప్ప హృదయము ఆయన వెళ్ళిపోయినా పిల్లల కోసం పిండి రుబ్బుతున్నావు" అన్నాడు "సరే ఇంకా చాలా సమయముంది మీరు బాబును చూచుకోండి నేను వైజాగ్ వెళ్ళి వచ్చాక మీతో మాట్లాడతాను ఇదిగో ఈ డబ్బు ఉంచు "

అయిదు వందల రూపాయలు ఆమె కిచ్చాడు

"ఇప్పుడెందుకు సంపత్!"

"వదినా! నన్ను పరాయివాడిగానే భావిస్తున్నావా?"

ఆమె మారు మాటాడక తీసుకుంది డబ్బు బయటికి వస్తుంటే లక్ష్మి కళ్ళు పెద్దవి చేసి చూచింది

"ఏమిటమ్మా, అలా చూస్తున్నావ్?"

"ఈ కారు మనదేనా బాబాయ్?"

"మనదే " అన్నాడు నవ్వుతూ అతని కారు కనుమరుగయ్యేవరకు అక్కడే నిలుచున్నారు తల్లి పిల్లలు (సశేషం)

మరో ప్రేమలేఖ

ప్రేమామృతమూర్తి అయిన నీకు,

మదీయ ఎదనిండా వేదనని చదును చేసిన తదీయ వద్దులే అచ్చ తెలుగు అప్పుకి వదలక ఇక్కడ వుపయోగిస్తే, నీవు దీన్ని పూర్తిగా చదవక చింపే ప్రమాదం వుంది ఇంతకీ చెప్పొచ్చేదేమిటంటే, నాకు అచ్చ తెలుగు కూడా వచ్చు అయినా నాకు చేతనైన సులభశైలిలో నా హృదయాన్ని నీ ముందు విప్పుతున్నాను ఇక్కడ శిల్పం ప్రధానం కాదు

మొన్న తెల్ల కాగితాలు కొనుక్కొస్తూ నిన్ను మా ఎదిరింట్లో చూసాను ఇంతకీ పేరేమిటో కూడా తెలుసుకోకుండా ఆ కాగితాలపైనే ఈ వుత్తరం వ్రాస్తున్నాను (ఛ, నీ వంటి తెలుపు ముందు ఈ కాగితాలు నల్లగా వున్నట్టున్నాయ్.)

నా ప్రేమ నేను వ్రాసే మినీ కథల్లా స్వల్పమయింది కాదు సీరియల్ నవల్లా అధికమైంది కాదు కాదు, అనంతమైంది దానికి 'సమాప్తం' లేనేలేదు ఎప్పుడూ సశేషమే నేనెప్పుడూ కవితలూ, గేయాలూ అల్లలేదు, కానీ నీమీది ప్రేమ నా చేత ఈ కింది గేయాన్ని అల్లించింది

ప్రేమ ప్రేమ ప్రేమ ప్రేమ
ప్రేమ ప్రెమ ప్రేమ ప్రేమ
ప్రేమ ప్రేమ ప్రేమ ప్రేమ
ప్రేమ ప్రేమ ప్రేమ ప్రేమ

నా కథలు 16 వారపత్రికల్లో, 18 మాసపత్రికల్లో, 12 దినపత్రికల్లో, 4 అనువదింపబడిన ఇతర భాషా పత్రికల్లో పరిశీలనలో వున్నాయి కాని నా ప్రేమ లేఖ అయిన ఇది నీ ఒక్కరివద్దే పరిశీలనలో వుంది ఇదే నేను మొదటిసారిగా ప్రేమించడం గనుక

"అయ్యా' మీరు పంపిన ప్రేమరేఖ అందింది పరిశీలించాము దానిని మేము అంగీకరించామని తెలియజేయడానికి ఆనందిస్తున్నాము" అని నువ్వు వ్రాసె లేఖ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్నాను దీని వెంట స్వంత చిరునామా కల స్టాంపులు అతికించిన కవరు జత చేసాను కాబట్టి సమాధానం ఇవ్వమని గట్టిగా కోరుతున్నాను ఇది నా హృదయ ఘోష అని కూడా హామీ ఇస్తున్నాను

నా హృదయం మాసపత్రికలా దళసరి అయినది కాదు నా ప్రేమని తృణీకరిస్తే, దినపత్రికలా చిరిగిపోతూంది అది దయచేసి ఈ ప్రేమ లేఖమీద 'రిజెక్టెడ్' అని ఎర్ర సిరాతో వ్రాసె సంపాదకులలా దీన్నే త్రిప్పి పంపేయద్దు దీన్ని మళ్ళీ కాపీచేసి, తిరిగి వచ్చిన కథని ఇంకో పత్రికకి పంపినట్లుగా, ఈ లేఖను మరో ప్రేమామృతమూర్తికి పంపి, నా ప్రేమను రీ డైరెక్టు చేయలేను

నిన్నెంతగా ప్రేమిస్తున్నానంటే, ఒక్క వాక్యంలో వ్రాయాలంటే సినిమా నిర్మాత ఎవరైనా నా కథని సినిమాకి తీసుకుంటానని చెప్పినా, పోసీయ్, నా ప్రియురాలు నా ప్రేమ అంగీకరించానని చెప్పినప్పుడు నాకు కలిగిన ఆనందం ముందు, నీవు చెప్పిన ఈ చిన్న వార్త ఓ వార్తేనా?' అనగలను

"ఇక మీదట మీరు వ్రాసే రచనలన్నీ నా పేరు మీదే పంపాలి" లాంటి షరతు విధించినా నేను అందుకు సంసిద్ధమే

కనకమేడల వ్రాసిన 'మహామాయ' ఇరవయి నాలుగు భాగాల కోసం ఎంత ఆతృతగా ఎదురు చూసానో, నీ జవాబు కోసం అంత ఆదుర్దాగా ఎదురు చూస్తున్నాను

మార్చి 31 న వ్రాస్తున్న ఈ వుత్తరం నిన్ను ఏప్రిల్‌ఫూల్ చేయడానికి అనుకుని భ్రమపడకు సుమా! ఎల్లుండిదాకా ఆగలేక వ్రాసేస్తున్నాను

ఇది 'ఏప్రిల్ ఫూల్' కథ కాదు. నూటికి నూరుపాళ్ళూ వుత్తరమే

నీ ప్రేమామృతాన్ని కోరే

'బిందు'

(అది నా కలం పేరు భీమారావు)

—మల్లాది వెంకటకృష్ణమూర్తి

మరో మినీ కథ

సందేహం

"నాన్నా! అదేమిటి?"

"సముద్రం"

"లోతుగా ఉంటుందెంటి?"

"ఉంటుంది"

"నేను మునిగిపోతానేమిటి?"

"మునిగిపోతావు"

"అమ్మ?"

"అమ్మ కూడ"

"నువ్వో?"

"నేను కూడ"

"ఏనుగో?"

"అది కూడ"

"మరి ఏనుగు మీద ఏనుగెక్కితే?"

"అది కూడ మునిగిపోతుంది"

"దానిమీద ఇంకో ఏనుగెక్కితే?"

"అది కూడ మునిగిపోతుంది"

"మరి కిందేనుగు ఏమవుతుంది నాన్నా?"

"చచ్చిపోతుంది"

"మీదేనుగు?"

"అదీ చచ్చిపోతుంది"

"ఉల్లదేమిటి నాన్నా?"

"షిప్"

"షిప్పు అంటే?"

"పడవ"

"అది నీట్లో మునగదా?"

"మునగదు"

"ఎందుకు మునగదు?"

"తేలుతుంది కాబట్టి"

"ఎందుకు తేలుతుంది?"

"మునగదు కాబట్టి"

"ఎందుకు మునగదు?"

"నాకు తెలీదు. మీ అమ్మనడుగు"

"ఛీ! నువ్వెప్పుడూ ఇంతే చెప్పవు అలాగయితే ఏడుస్తాను"

"వద్దు ఏడవకు చెప్తాను అదిగో కెరటాలు చూడు ఎంత బాగున్నాయో!"

"కెరటాలెందుకొస్తాయి నాన్నా?"

"అవీ అవీ సముద్రానికి కోపం వస్తుంది కాబట్టి"

"సముద్రానికి కోపం ఎందుకొస్తుంది?"

"మీ అమ్మ కెందు కొస్తుంది? అదీ అలాగే!"


"అమ్మ కెందుకు కోపం వస్తుంది?"

"నేను పెళ్ళి చేసుకొన్నానని"

"నువ్వెందుకు పెళ్ళి చేసుకొన్నావు?"


"అవును ఎందుకు చేసుకొన్నాను?"

— బి ఎస్ ఎన్ మూర్తి



గాంధీగారి రాజ్యంలో గాంధారి కొడుకులు

వచ్చే యిరవై నాలుగ్గంటల వరకూ వాతావరణం పొడిగానే వుంటుందని రేడియోవారు హామీ యిచ్చిన కారణంగా, అదరగొడ్తోంది పొద్దుణ్ణించీ వర్షం



సినిమా సీతాదేవి కన్నీటిలా— అడ్డూ ఆపూ లేకుండా కురుస్తోంది వర్షం పెదనాయుడిగారి మేడనీ, రెడ్డెమ్మగారి దానానీ, శెట్టిగారి పెంకుటింటినీ ఏమీ చెయ్యలేక ఉడుకుమోతు తనంగా కురుస్తోంది వర్షం

లక్ష్మీనారాయణ రైసు మిల్లు సాయి బాబా సినిమాహాలు రేకుల మీద సప్త స్వరాలు పలికిస్తూ సరదాగా కురుస్తోంది వర్షం

నాగుల చెఱువులోనూ, రాజుల దిగుడు బావిలోనూ, పూనల కాలవలోనూ మృదంగం వాయిస్తూ—హుషారుగా కురుస్తోంది వర్షం

మల్లికార్జునుడి గుడిమీది త్రిశూలాన్నీ కాథలిక్ చర్చిమీద శిలువనీ—మసీదు గోడల్లో పావురాళ్ళనీ పలకరిస్తూ ప్రేమగా కురుస్తోంది వర్షం

జంక్షన్లో గాంధీ గారినీ క్వారీ మెట్టుమీద ముష్టివాళ్ళనీ, పెద్ద వీధి గజ్జి కుక్కనీ నిమురుతూ, అసహాయంగా, జాలిగా కురుస్తోంది వర్షం

"యెదవ్వాన, దరిద్రగొట్టోన, దీనమ్మా—ఊరికే సంపేస్తన్నాది" అంటూ వర్షాన్ని తిట్టుకున్నాడు పెద్దోడు తొమ్మిదేళ్ళ పసివెధవ—గుడిసె మీద గోనె గుడ్డని సవరిస్తూ అసలు దాన్ని గుడిసె అనటానికి వీల్లేదు ఓ పక్క ఎప్పుడో ఉప్పు సత్యాగ్రహ కాలం—నాదు కట్టబోయిన పుగాకు బేరన్ తాలూకు గోడ, నాలుగడుగుల యెత్తు, ఐదడుగుల వెడల్పున్నది దానిమీంచి ఏటవాలుగా దించిన రెండు వెదురు కర్రలు, తుప్పు పట్టిన ఓ యినప కమ్మీ, వాటిని చుట్టుకుంటూ కొన్ని తడపలూ, గడ్డి

మోకులూ, కిత్తనార తాళ్ళూ రోగిష్టివాడి నులకమంచంలా వుంటాయి వాటిమీదుగా జేనర్ల తాలూకు ఆయిల్ పెయింటింగు గుడ్డ ముక్కలూ, ఆ బేనర్ మీద చెరిగిపోయిన 'మనదేశం' అనే అక్షరాలూ, ఆ గుడ్డని అదుపులో పెట్టడానికి బట్టతలలా నున్నగా వున్న ఫైర్‌స్టోన్ వారి రెండు బస్సు టైర్లూ, ఓ సైకిల్ టైరూ ఏక్సిడెంట్‌లో ఊచ లూడిపోయి పూర్వకాలం గుండ్రంగా వుండేదాన్నిస్మా అని చెప్పే నలుచదురం సైకిల్ చక్రం వున్నాయి

ఆ ప్రదేశంలో యిలాటివే సుమారు ముప్పై, నలభై నివాసస్థలాలున్నాయ్ వాటికి అలంకారంగా ఇరవైనాలుగ్గంటలూ జుయ్యిమనే దోమలూ, ఈగలూ, రక రకాల పురుగులూ ఎక్కడ పుట్టిందో, ఎక్కడకు ప్రవహిస్తోందో తెలియని మురికి కాలువ వున్నాయి

రాత్రి పగలూ ఆ మురుక్కాలువ నుంచి వచ్చే దుర్వాసన ముక్కుల్నే కాదు, గుండెల్ని కూడా బ్రద్దలు కొడుతుంది

అలా బ్రద్దలైపోయిన గుండెలున్న వాళ్ళే అక్కడ బ్రతుకుతున్నారు అడు క్కుంటూ బ్రతుకుతున్నారు, ముష్టి బ్రతుకుతో చస్తున్నారు

"సె, ఎదవ ముట్టి బతుకు సచ్చినా పీడపోను" అని తన్ను తాను తిట్టుకుంటూ 'స్వర్గసీమ' వాల్‌పోష్టరున్న సింహద్వారం తడికి వొత్తిగించి లోపలి కెళ్ళాడు— పెద్దోడు'

జుట్టునొక్కి నీళ్ళు పిండుకున్నాడు పెద్దోడు

"వోలే' లమ్మా' గుడీది కెళ్ళొత్తానే—పొద్దిట్నించి సంటోడు ఆకలని ఏడ్చి, ఏడ్చి పుల్లి మామ్ము గుడిసెలో తొంగున్నాడు అలా ఎల్లొత్తా ఏ దరమతల్లయినా ఇంత గెంజెయ్యకపోదు" అన్నాడు

సూళ్ళూరుపేట రైలు ఏక్సిడెంట్ మిగిల్చిన ఒంటిసేత్తో నూలుపోగులకన్నా కన్నాలే ఎక్కువున్న రంగు తెలియని తన చీరె చెంగుతో పెద్దోడి తల తుడుస్తూ మశూచికం మిగిల్చిన ఒంటికంట నీరెట్టింది ఆ మాతృమూర్తి

"సిన్న యెదవ్వి' ఈ వొయిసులో మాయదారి బగమంతుడు నీకెన్ని ఆలో సెన్లు ఇచ్చిండు" అంటూ దగ్గుతూ దగ్గులో నెత్తుటి జీర లొలికిస్తూ—

"వాలే, నువ్వేడకే' నువ్వేడి'త్తే దగ్గొత్తాది దగ్గొత్తే నెత్తురొత్తాది అసలే జొరంగా వున్నావా? యెచ్చగా తొంగో నీకు టీనీల్లు, కూడు—అట్టుకొత్తా సిటికెలో లగెత్తి, సిటికెలో వచ్చేత్తా యిమానంలాగ" అని సొట్టలు పడిపోయిన రెండు అమూల్ డబ్బాలు, చిరిగిపోయిన ఓ గోనిగుడ్డా తీసుకుని బయటికి పరుగెత్తాడు

ఆ తల్లి ఏదో అనబోయి, దగ్గు తెరరాగా నీరసంగా ఓ మూల కూలిపోయింది

భూమాత గుండెల మీద నిల్చిన ఎర్రటి కంకర నీళ్ళు—ఆ నల్లటి మురికి నీళ్ళతో కలిసిపోయి విచిత్రమైన రంగులో, వర్షపు చినుకులకి వలయాలేర్పడుతూ,



నేను ఆమెను కాను!

ఇది కొత్త తెలుగు సినిమా పేరు కాదు 'విజయభాను' పేరుగల ఓ తమిళ నటి మరణం తన మరణంగా ప్రచారమైనందుకు ప్రక్కన కన్పించే తెలుగు నటి విజయభాను ప్రకటన ఇది ఈ తార క్షేమంగా ఉంది తన నటజీవితం కొనసాగిస్తూ నేవుంది

స్త్రియ లిప్టిక్ పెయింటింగుల్లా వున్నాయి అర్థం కాకుండా

ఐదుగురు భర్తల భార్య, ద్రౌపది చీకటి కోరికలా మేఘాలు బరువుగా మత్తుగా వున్నాయి

తన తప్పుడు ఎక్స్‌పెరిమెంట్ కర్ణుడి పుట్టుక్కి కారణం కాగా హైవోల్టేజిలో షాక్ తిన్న కుంతీదేవిలా (ఈ ఎక్స్‌ప్రెషన్ నాది కాదు ఎక్కడో, ఎప్పుడో చదివాను ఆ రచయితకి కృతజ్ఞుడ్ని)

అక్కడక్కడ ఆ ముష్టివాళ్ళ గుడిసెల్లోంచి, మూడురాళ్ళ పొయ్యిల్లోంచి, పొగ భయంభయంగా లేస్తోంది

వర్షం కురుస్తూనే వుంది

చేతకానివాడూ చేత కానీ లేనివాడూ చేసిన విఘ్నేశ్వరుడి మట్టిబొమ్మలావున్న తమ్ముడు చంటివాణ్ణెత్తుకొని, వాడి తలమీద గోనె కప్పి, చినుకూ చినుకూ మధ్య నుంచి దూసుకుపోతున్నాడు పెద్దోడు, గుడివీధికి గుడిలో దేవుడే జనానికి తిండి పెడతాడని ఓ రోజు హరి కథలో విన్న నమ్మకంతో—

"తల్లే—ఆకలమ్మా, కొంచం గెంజోయ్యి తల్లీ!" అనరచాడు ఓ ఇంటి ముందు నుంచుని

ఆకలి అనేమాట వినంగానే చంటాడికి ఆకలి అనే అనుభవం జ్ఞాపకం వచ్చి, ఝాలకోడిలా ఖయ్యిన ఆకలి, ఆకలి అని ఏడవడం లంకించుకున్నాడు వాడికి అసలు సంగీత జ్ఞానం లేదు అపశృతిలో వాడి ఏడుపు అంత మనోహరంగా లేదు

అదే అభిప్రాయం ఆ ఇంటి యజమానికీ కలిగింది

ఆదివారం కనక నెలాఖరూ కనక అరపూట భోజనం చేసి, అయిదు పైసలు

ఖరీదే కనక తాంబూలం వేసుకొని, పడక్కుర్చీలో కూర్చొని, ఇంట్లో కూడా ఆఫీసు ఎక్కవుంట్లు చూసుకుంటున్న ఆయనగారికి, చంటాడి అపశృతి ఏడుపుతో ఆరు సార్లు కూడినా తప్పుగా వచ్చిన సంఖ్య, ఏడోసారి కూడా వచ్చింది దాంతో ఆయనకి సహజంగా చిర్రెక్కి "ఆ వెధవ నోర్మొక్కెయ్ ముందు, తర్వాత మవ్ తక్షణం వెళ్ళిపో, చెయ్యి వూరుకోలేదు" అన్నాడు ఏడోసారి తప్పుగా వచ్చిన సంఖ్యని, ఎనిమిదోసారి రిపేరు చెయ్యడానికి ట్రై చేస్తూ—

ఎంత నోరు నొక్కినా, చంటాడి ఏడుపు తగ్గలేదు సౌండ్ అంతకంటే తగ్గ లేదు కనుక ఇంటాయనకి సరైన కూడిక దొరకనూ లేదు, కనుక ఆయన భార్య కాస్త అన్నం తెచ్చి వెయ్యబోతుంటే కాట్లకుక్కలా ఆవిడమీదపడి అరిచాడు



"పెద్ద ధర్మాత్మురాలివి బయల్దేరావ్ ఇదేం ఇండియా అనుకున్నావా? అమెరికా అనుకున్నావా?? నేనేం నీ మొగుణ్ణనుకున్నావా? ఎమ్మెల్యేగారి బావమరది ననుకున్నావా?? గెటౌట్ టు వంటిల్లు" అని మళ్ళీ పడక్కుర్చీలో పడిపోయాడు

చంటివెధవ ఆకలి ఆకలి అంటూనే వున్నాడు


పెద్దోడు "తల్లీ—అమ్మా" అంటూ మరో ఇంటికెళ్ళదిలాడు

"తల్లీ! ఆకలేత్తన్నాది కుంచెం గెంజీకూడు ఎట్టమ్మా!"

"తల్లి—ఏదో లోనున్నట్టున్నది గెట్టిగా అరిసినా పలకలేదు"

"ఓరీ సంటోడా! ఏడకురా, తల్లి—గెంజోత్తాది ఏడకు ఆరి యెధవాని, ఏడకంటే— ఏడకురా బాబూ!— ఏడిత్తే ఆకలెక్కువై పోద్దట— అసలు ఏప్పిలు కాయ త్తిన్నా— రసగుల్లాలంట అయితిన్నా ఆకలి తీరుద్దంట— అలాగని బస్సు స్టేండులో అడుక్కునే కుంటెంకటేశు సెప్పేడు ఆడోసారి సగం కుల్లిపోయిన ఆపిల్‌కాయ తిన్నాట్ట మనకా సాన్సు ఎప్పుదొస్తాదో—ఆకలే అంటే అమ్మెప్పుడూ ఆపిలుకాయ లెట్టనేదు 'కాసేపాగు యెదవకానా! కూడుతిందువు గానీ,' అనేది కాని యెప్పుడూ కూడెట్టేది కాదు కళ్ళమ్మట నీళ్లెట్టుకునేది ఏడకేలమ్మా! మల్లెప్పుడూ ఆకలని ఏడను అంటే, ఎదవ జలమ బగమంతుడా! అని ఎక్కెక్కి మరీ ఎడిసేది కానీ సంటెదవకి ఏటి తెల్దు— మూగెదవ— అమ్మా! అమ్మా! అంటాడు నోటేప్ప యేలు సూయించి యియ్యి, యియ్యి, అంటాడు అమ్మేటిస్తది??

— — — "గుడిసేటెదవ, ఇద్దరు వొజ్జిరాల్లాటి బిడ్డల్ని కని నన్నొగ్గేసి, ముండతో పట్నం తుర్రుమన్నాడు ముండల్నెట్టి యాపారంసేసి సినేమా తీస్తున్నా డంట నానేటి సెయ్యను కూలో నాలో సేసుకుందామనుకున్నా మాయదారి బగవం తుడు వోకన్ను, కాలూ, సెయ్యా నాగేసుకున్నాడు" అని ఏడుస్తాది అమ్మగనక అలా



మేడిస్తే, అదేదోలా అయిపోయి నాక్కూడా ఏడుపొచ్చేస్తాది ఎప్పుడేనా—ఏ దరమ తల్లేనా వో గుప్పెడు గింజలిస్తే ఇంటికి లగెత్తుకు తెచ్చేస్తానా— అమ్మ పాపం ఒంటి కాలీడ్చుకుంటూ పొయ్యికాడకొస్తదా—నాకు బలే జాలేస్తది వొంటిసేత్తో గెంజి కలే పెట్టుద్ది అప్పుడు నాకు ఏడుపొచ్చేస్తది వొలే' నువు తొంగోయే నాను గంజి కాస్తానంటే, 'నా రాజు-నా బాబు నానంటే నీకెంత యిది, అని ముద్దెట్టుకుంటదా— అబ్బ నిజంగా అమ్మ, అప్పుడు ఎంత అందంగా వుంటదంటే—నా సామిరంగా, నే సెప్పలేను గెంజికాసి మూకుట్లో పోసి, వూది సల్లారబెట్టేలోగానే సంటోడు "ఇయ్యి, ఇయ్యి" అని గోల సేసేస్తాడు ఆడు సన్నగా, పుల్లలాగుంటాడా—అలాగని మరి గొంతుకో రాచ్చసి గొంతుక— ఘంటసాలోడి స్టోన్లావుంటది ఏడిసి, గోలసేసి గెంజలో మూడొంతులు ఆడే తాగేస్తాడు మిగిలిందంతా అమ్మ నా మూకుట్లో పోస్తది నా కింతొద్దే—నువ్ కొంచం తాగే అంటానా—నా కాకనేదంటది—వుత్తిదే—నేన్నమ్మ తానా—అసలు మొన్నన్నించి అమ్మ వచ్చి మంచినీళ్లేనా తాగనేదు

"వొలే లమ్మా—నా నిప్పుడే అదెవరో పెళ్ళోరి లోగిలట ఆడు కూడెట్టింద్రే-పప్పన్నం—ఇంతింత బూర్లు, అనేలోగానే సంటోడు, ఇయ్యి, ఇయ్యి అంటాడు— ఎదవకి బుర్రనేదు నాను నిజంగా తిన్నానేటి? వుత్తిదే, పెళ్ళీ లేదు, బూరుల్లేవు— అలాగంటేగాని, అమ్మ గంజి తాగదేమరి'—అనిలాగ సెప్పి ఇల్లిలా సెప్పి, సినేమా పాటలు పాడి, నవ్వించి, అమ్మచేత ఓ గుక్క గెంజి తాగిపిస్తానా—మళ్ళీ సంటెదవ ఇయ్యి ఇయ్యి అంటాడు అసలీడు మంగళగిరి పానకాల సోమంట ఏ పోలీసోడో

సేపం యెడితే మా కొంపలో పుట్టేడంట ఇల్లాగని కనకమహాల్ కాడ అడుక్కుంటాది పుల్లిమామ్మ, అది సెప్పింది అది నిజమే అయ్యుండాలి — ఎందుకంటే అది అప్పుడప్పుడు నేల క్లాసులో దొంగతనంగా— టూరింగ్‌టాకీసుల్లో బత్తి సినిమాలు సూత్తాది నాకూ్కడా యీడు బగవంతుడేనని సాలా నమ్మకం ఎందుకనంటే

వోరోజు గుడి యీదికి అడుక్కోడాని కెల్లేం అక్కడో పెద్దిల్లుంది గేటు తీసి లోన కెడితే వో పెద్దకుక్క భౌయ్ మంది లగెత్తుకు బయటికొచ్చేం—ఆ ఇంట్లో వాళ్ళ పిల్లలు కుక్కకి బిసకట్లు ఇసుర్తున్నారు బచ్చాలాటలో బెత్తు ఇసిర్నట్టు- ఆ కుక్కముండ వొక్కో బిస్కట్టు ఎగిరి లటుక్కున అందుకుంటున్నాది సంటెదవ ఆ బిసకట్లు సూయించి 'ఇయ్యి ఇయ్యి' అని ఒకటే గోల—నానేటి సెయ్యను

"బాబూ! సంటోడు ఏడుస్తుండు ఓ బిసకట్టియ్యి బాబూ!" అని గట్టిగా అరిసినా—'బిసకట్టా! నీ బాబుగాడి సొమ్మేం ఇక్కడ దాచబెట్టనేదు, లేదు, యెల్లెల్లు' అన్నాడో గుంటనాయాలు మా బాబు ఏదన్నా దానబెడితే—ఎందుకు అడుక్కుంటాం, నాకు నిజంగా కోపవొచ్చినాది సంటోణ్ణి గేటుకాడే దింపి-లోనకి లగెత్తి, ఆ గుంట నాయాలు చేతిలో బిస్కట్టు లాక్కున్నా—ఆ పిరికి యెదవ, 'బాబోయ్, ఈడు సంపేసేడు, అని, ఓటే గోల, నిజానికి నానేటి సెయ్యనేదు ఆ పిల్లనాయాళ్ళ బాబు కావోసు లోపల్నుంచే వొచ్చి నా గూబ మీద ఓటిచ్చాడు ఆ దెబ్బకి నా పేణం గింగిరా త్తిరిగిపోయి, "ఓర్నంజికొడుకో! గుడిసేటోడో, నీ సేతులిరిగిపోనా" అని తిట్లు లంకించుకున్నా ఆ నంజికొడుకు నన్ను, "దొంగ నంజికొడకా!' అని తిట్టి, సెట్టుగట్టి, సింత బరికుచ్చుకుని సెళ్ళు సెళ్ళు మని కొట్టడం మొదలెట్టేడు రిచ్చారావుడి దగ్గర నేర్సుకున్న బూతులన్నీ వొక్కటేనా వొదలకుండా తిట్టినా!— నే తిట్టేకొద్దీ, ఆ కుక్కల కొడుకు రెచ్చిపోయి, నన్ను సితగ్గొట్టేసేడు ఈ లోపున సంటెదవ ఎలా పాక్కుంటూ వొచ్చేడో, ఆ దైద్రం నంజికొడుకు దగ్గరికొచ్చి కాట్లకుక్కలా కసిక్కున, ఆడి



సీలమండ నొటితో లంకించుకున్నాడు సంటోడిది రాచ్చసపట్టు —మొసలిపట్టు—ఆడు నన్ను కొట్టడం ఒగ్గేసి 'సీయమ్మా!' అని కాలిదిలించేడు సంటోడు అల్లంతదూర వెల్లి సిమ్మెంటు కుండీమీదపడి గుక్క తిరక్క గిలగిల్లాడి పోయేడు—పీకతెగిన కోడిలా అల్లల్లాడిపోయాడు—ఆ దెబ్బకి ఆడు సచ్చిపోయాడేమో అనుకున్నాను ఈ లోపున ఆడి పెళ్ళాం కావోసు—వచ్చి—'అయ్యయ్యో! సంపేసినారు' అని నన్ను కట్లూడిపిచ్చి అన్ని తీసుకుపో అంది—ఓ రెండు బిస్కట్లు ఇచ్చింది మా తల్లి —సంటోణ్ణి తీదునా- కిందంతా రగతం తల బొక్కడిపోనాది ఆడు కొయ్యబారిపోయాడు భయమేసి నోట్లోను, సెవుల్లోనూ వూదేను అప్పుడేడ్డం లంకించుకున్నాడు నిజంగా ఆడు బగమంతుడు



పాలకొల్లులో తనకు జరిగిన మరువలేని సన్మానానికి 'అలోవలోవలో' అంటూ ప్రేక్షకుల్ని పలకరించి కృతజ్ఞతలు చెప్పుకొంటున్న గంభీరస్వర రావుగోపాలరావు (అన్నట్టు ముత్యాల ముగ్గులో కంట్రాక్టర్ మాటల్ని గ్రామఫోన్ రికార్డ్పై కెక్కించారు ఆ రికార్డు గ్రామఫోన్ రికార్డు అమ్మకపు రికార్డును బద్దలు కొట్టేస్తుందని నమ్మకమైన వార్త)

కాపోతే అక్కడే, ఆయేలే, రారున సచ్చిపోయుండేవోడు

నిజంగా ఆడు బగమంతుడే అయితే, అమ్మ కడుపున పుట్టేడు గందా - మరి అమ్మకి రెయిలు పడిపోతే కాలూ, సెయ్యీ ఎందుకు పోతయి అమ్మోరొచ్చి కన్నెందుకు తీసేసుకుంటది బాబు అమ్మనెందు కొగ్గేస్తాడు ఇయ్యన్ని అనుకుంటే ఒకేళ ఆడు బగమంతుడు కాదేమోననిపిస్తది

గుడిమీది దేవతలా,వర్షంలో తడిసిపోతూ చలిచలిగా ఆలోచిస్తున్నాడు పెద్దోడు

డబ్బున్న వాళ్ళింట్లో మధ్యాహ్నం టిఫిన్‌కు ఉల్లిపకోడీలు వేసే మూకుడులో సలసలా మరిగే నూనెలా, వాడిగా, వేడిగా ఆలోచిస్తున్నాడు వాడు

"ఏమిట్రా వెధవా' అన్నం అక్కర్లేదా? డబ్బా పట్టు" ఓ ఇల్లాలి కేకతో ఇహలోకంలోకి వచ్చాడు పెద్దోడు

"తల్లీ' ఛెమించు తల్లీ'" చెయ్యని తప్పుకు కూడా క్షమించమనడం ముష్టి ధర్మం మాత్రమే కాదు, అది వాళ్ళ జన్మహక్కు

ఓ డబ్బా నిండుగా పులుసూ అన్నం పడంది

పెద్దోడు గుండెలు తరుక్కు-పోయేలా అమ్మా! అన్నాడు

ఏం ఎంత పెట్టినా సరిపోదు వెధవలకి దురాశాపాతకులు పులుసూ అన్నం ధర్మవల్ల సంపాదించిన పుణ్యం అంతా కేన్సిలయ్యేలా తిట్టింది ఆమె

"అదికా తల్లీ!

'మరేమిటి?

కొంచం టీ నీల్లొయ్యి తల్లీ

టీ నీళ్ళా - ఏం ఓవల్టీను వద్దూ!

ఎంత మాట తల్లీ మా యమ్మకి పది రోజుల్నుంచి జొరం నెగడంలేదు దగ్గితే నోటంట నెత్తురు కారుద్ది నాల్రోజులికి ముందు ఓ దరమదాత పదిపైసలిస్తే టీ బట్టుకెళ్ళినా - మళ్ళీ ఈయాలవరకూ పచ్చినీరైనా తాగనేదు అందుకని

పెద్దోడికి నిజంగా ఏడుపొచ్చింది

జుట్టునుంచి నుదుటిమీదికి కారుతున్న నీళ్ళలో వాడి కన్నీళ్ళు కలిసిపోయాయి

వర్షంలో తడుస్తూ చంటివాణ్ణి చంకనెత్తుకుని వర్షం నీరు పడకుండా అన్నం వున్న డబ్బాని గోనెలో దాచుకుంటూ ఆ పసివెధవ తల్లికోసం పడే ఆవేదన ఆమె స్త్రీ హృదయాన్ని కదిపివేసింది

అదేమిట్రా దగ్గితే నోరంట రక్తం వస్తే అది క్షయ చాలా ప్రమాదం అది అంటువ్యాధి ధర్మాసుపత్రికి తీసికెళ్ళకపోయావా అంది

తీసికెల్లానమ్మగోరూ గేటు దగ్గరున్నోడు లోనకెల్లడానికి పావలా యిమ్మన్నాడు పావళా వుంటే ఆసుపటాల్కి ఎందుకెడతాం రాజాలాటి డాట్టర్నెట్టి అమ్మకు మందు తెచ్చీవోణ్ణి బాబూ డబ్బునేదు లోనకొగ్గే - సచ్చి నీ కడుపున పుడతా అని కాల్లట్టుకున్నా - ఆడు నీ ముష్టినా కొడకా నా కడుపున పుడతావా అని గెంటేసేడు నాకో మంచి ఆలోసెనొచ్చింది ఎలాగేనా లోనకెళ్ళి డాట్రుబాబు కాళ్ళమీనడితే ఆ బాబు దయబెడతాడని - ఎందుకనంటే నేను దొంగతనంగా సూసిన ఓ సినేమాలో డాట్రుబాబు లేవోళ్ళంటే పేమె యిచ్చేసిండు అల్లందుకని పిట్టగోడ గెంతి లోనకి లగెత్తబోయా - గేటు దగ్గరున్నోడు సూసి ఆగు దొంగ నాయాలా అని పక్కనున్న పోతకలాటి నల్ల కంకర్రాయి యిసిరిండు అని కుడి కాలి మడమ చూపించాడు

రెండంగుళాల గాయం భయంకరంగా ఎర్రగా నెత్తురోడుతూ వుంది


ఆ ఇల్లాలు ఆ భయంకరమైన గాయాన్ని దాని వెనుకనున్న అంతకంటె భయంకరమైన నిజాన్ని భరించలేక మధ్యాహ్నానికి ఫ్లాస్కు-లో పోసుకున్న టీ డబ్బాలో పోసి ఓ పదిహేను పైసల చిల్లరిచ్చి వాళ్ళబ్బాయివి చిరిగిపోయిన రెండు

చొక్కాలిచ్చింది

పెద్దోడికి గుండెల్లోంచి ఎదో బాధ దొల్చుకొచ్చింది

గుడిలోని దేవి ప్రాణంతో వచ్చి అడిగిన వరాలిచ్చినప్పటి అనుభూతి అది—

రెండు డబ్బాలతో చంకన మూడేళ్ళ చంటివెధవతో నెత్తిన తడిగోనెతో చంకలో రెండు పొడిగుడ్డలతో ఎలా వంగాడో ఎలా ఆ ఇల్లాలి పాదాలు కళ్ళకద్దుకున్నాడో ఆమెకే అర్ధంకాలేదు ఆమె రెప్ప వాల్చకుండా పెద్దోడు కనుమరుగయ్యే వరకూ చూసి భారంగా నిట్టూర్చింది వర్షంలో తడుస్తూనే—



నువ్ గెంజి కాయక్కర్నేదే పులుసూ వొణ్ణం తెచ్చా నీకు టీనీల్లట్టు కొచ్చినా—తాగే—అదేటే వొళ్ళు సల్లంగున్నాది జొరం తగ్గిపోనాదా? —అవుతే ఓ ముద్ద తినే

డబ్బాలోంచి వో ముద్దతీసి నోట్లో పెట్టాడు ఆ తల్లి పళ్ళువిడలేదు

చంటివెధవ ఇయ్యి ఇయ్యి అంటున్నాడు

మూతినిండా పులుసూ వొణ్ణం మెతుగులు అలాగే వుండిపోనాయి

అమ్మాని లేంతే లేవలేదు

వాడికి భయం వేసింది

పక్కగుడిసె పుల్లిమామ్మని ఎల్చాడు—ఆమె ఒచ్చింది—చూసింది

వారే—మీయమ్మ సచ్చిపోయిందిరా అంది

చంటివెధవ రెండు చేతులా పులుసూ అన్నం బొక్కుతున్నాడు వొంటినిండా పోసుకుంటూ—

మీ యమ్మ సచ్చిపోయింది ఎడకు అంది పుల్లిమామ్మ

నేన్నిజంగా యేడ్వం నేదు అని వాడు అమ్మ దగ్గరికి వెళ్ళి మూతిమీద వున్న మెతుకులు ఆ ధర్మతల్లి ఇచ్చిన చొక్కాతో తుడిచాడు

అమ్మ మొకం నవ్వినట్టనిపించింది

నిజంగానే అమ్మ నవ్వింది

వాడు చంటివాణ్ణెత్తుకుని అమ్మ కాళ్ళకి మొక్కి— వొలే అమ్మా మేం ఎ యీదికెళ్ళినా లడుక్కోగానే అందరూ వొణ్ణాలు పెట్టేలా ఆశీరదించే అని

సంటోడి రెండు సేతులు దగ్గరగా యెట్టి అమ్మకి దండవెట్టించి బయటికి వొచ్చేసేడు పెద్దోడు—చంకన చంటాడితో—

ఈశ్వర అల్లా తేరేనాం సబ్‌కో సన్మతి దే భగవాన్
దూరంగా పుల్లిగాడి గుడిసెలోంచి రాగం వినిపిస్తోంది ఆకలితో బాధతో

శిలువ మీది క్రీస్తునీ—
బోధివృక్షం కింది బుద్ధుణ్ణీ—తడిపిన వర్షం—
గుడిసె కంతల్లోంచి జారి పెద్దోడి తల్లినీ తడుపుతోంది
వర్షం కురుస్తూనే వుంది—
ముక్కోటి దేవతలూ అష్టదిక్పాలకులూ త్రిమూర్తులూ దేవేంద్రుడూ—
ఆకాశంలో నక్షత్రాలుగా సెటిలైపోయిన సప్తఋషులూ—
ఆంధ్రదేశంలోని అనాధుల్ని చూసి సేడిస్టిక్‌గా ఆనందబాష్పాలు కురిపించి నట్టు—
కురుస్తోంది వర్షం
జోరుగా !!
హాయిగా !

★

సామెతల కథలు

యామిజాల పద్మనాభస్వామి

అ ప్ర శి ఖ

'అప్రశిఖగాడిలా గున్నాడురా వీడెవడో గాని' అని అంటారు ఇది చాలా మందికి తెలియదు నాలుగు అక్షరాలలో ఒక కథ యిమిడి ఉంది ఇలాటి అక్షర సంకేతములో కాదుగాని క్రియాపదాలతో కథ చెప్పడం మన తెలుగులో ఉంది

'కట్టె, పట్టె, కొట్టె, తెచ్చె' - ఇది చాలామందికి తెలుసును రాముడు కథా నాయకుడు కట్టె-సముద్రముపై సేతువు కట్టె, పట్టె-వానర సైన్యముతో లంకను పట్టె నాలుగు దిక్కులా చుట్టు ముట్టెనని అర్థం కొట్టె-రావణుని చావగొట్టె తెచ్చె సీతను పట్టుకొని వచ్చె—చూశారా రామాయణానికి ముఖ్య విషయం యీ నాలుగు క్రియాపదాలలో చెప్పడమయింది వాఙ్మయములో ఇదొక చమత్కార ప్రక్రియ నేను పైన ఇచ్చిన 'అప్రశిఖ' అక్షర సంకేతముతో చెప్పవలసిన కథను చెప్తుంది అది సంస్కృతానికి చెందినది

అది భోజుడు పరిపాలన చేస్తూన్న కాలం సంస్కృత వాఙ్మయం మూడు పువ్వులూ, ఆరు కాయలుగా విలసిల్లిన పుణ్యకాలం రాజధానీ ధారానగరం ఆ నగరం కవులతో, పండితులతో కిటకిట లాడుతూ వుండేది ఇంటింటా సరస్వతీ దేవి కావ్యాలతో కథలు చెప్తున్నట్టు, నాటకాలలో నటిస్తూ ఉన్నట్టు వుండేది ఒక వీధిలో ఇరుగు పొరుగు బ్రాహ్మణులు ఇద్దరూ వేదం నేర్చుకున్న పెద్దలు వారికి ఒక్కొక్క కొడుకు ఒకని కొడుకు కుశాగ్రబుద్ధి ఒకని కొడుకు ముసలాగ్రబుద్ధి కాని యిద్దరూ ప్రాణ స్నేహితులుగా కలసి మెలసి తిరుగుతున్నారు తండ్రుల దగ్గర వేదం నేర్చుకున్నారు వారి వారి అదృష్టాన్ని పట్టి రావలసినంత వచ్చింది విశేషం ఏమిటంటే ఆ నగరంలో కవుల కున్నంత గౌరవం శాస్త్రం చదివినవారికి లేదు శాస్త్రం చదివినవారి కున్నంత గౌరవం వేద విద్వాంసులకు లేదు ఒకనాడు ఆ బాలుర తండ్రులు ఆలోచించుకుని ఆ యిద్దరి కుర్రలనూ శాస్త్రాలు బాగా చదువుకుని కవిత్వంలో శిక్షణ పొంది రండని కాశీనగరం పంపారు

ఇద్దరూ కాలి నడకన కొన్ని మజిలీలు చేసి కాశి చేరారు పన్నెండేళ్ళు అక్కడ

వుండి శాస్త్రిలు ఒకటో రెండో చదువు కున్నారు మొదటివాడు చురుకయినవాడు తెలివితేటలతో గురువుల్ని మెప్పించి పండితుడయాడు రెండవవాడు సత్రం భోజనం మరం నిద్రగా గడిపి కాలం వెళ్ళించాడు దేనికయినా యోగం వుండాలి కదా! ఏ వుపాయంతోనయినా ధనం సంపాదించవచ్చుగాని విద్య సంపాదించడం కష్టం సరస్వతీపూజ సమృద్ధిగా చేసి పుట్టాలి మొదటివాడు అదృష్ట వశాత్తు కవి కూడా అయాడు

ఒకనాడు గురువుగారు ఇద్దర్నీ పిలిచి మీ చదువు పూర్తి అయింది, ఇక ఇళ్ళకి వెళ్ళి గృహస్థులై సుఖంగా ఉండండని సెలవిచ్చారు ఇద్దరూ బయలుదేరారు మొదటివాడు రాజ సంస్థానాలలో విద్య ప్రదర్శిస్తూ బహుమతులు పొందుతు న్నాడు రెండవవాడు అవన్నీ భద్రంగా మూటకట్టి పెడుతున్నాడు కొన్ని ప్రయాణాలలో ధారానగరం సరిహద్దుకి వచ్చారు నగరానికి కూతవేటుదూరములో చిట్టడవి సూర్యాస్తమానం అయింది చీకటి కమ్మింది అది కృష్ణపక్షం పండితుడు ఇటు అటు చూసి 'తమ్ముడూ! నడచినడచి రావడం ఆయాసంగా ఉంది ఒక గడియ యీ చెట్టుకింద విశ్రాంతి తీసుకొని వెళ్లదాము అని అలాగే ఒరిగి పోయాడు వెంటనే నిద్రపట్టింది సోమరి తమ్ముడు బహుమానాల సొమ్ము కాజేదామనే దుర్బుద్ధితో ఎప్పుడో జాగ్రత్తచేసి ఉంచుకున్న కత్తితీశాడు కాలితో జుట్టు అదిమాడు ఆ యువకుడికి తెలివివచ్చింది, యమభటుడు లాగా కనిపించాడు సోమరితమ్ముడు కత్తి యెత్తాడు ఆ సమయములో ఆ యువకుడు చావు తప్పదనుకుని 'అప్రశిఖ' అని గట్టిగా అరిచాడు తల తెగనేసి ఆ నరహంస సొమ్ముమూట నెత్తిన పెట్టుకుని యింటికి వచ్చి మన రామావధాన్లు కొడుకుని అడవిలో చిరుతపులి పట్టుకొని పోయిందని తడబడుతూ చెప్పాడు వాడి తండ్రి చాలా విచారించి ఎంతో ఘోరం అయిందిరా! చిన్నప్పటి నుండీ మీ రిద్దరు రామలక్ష్మణుల్లాగా పెరిగారురా అని విచారించి పొరుగున ఉన్న రామావధా నింటికి వెళ్ళి తన కొడుకు పండితుడై వచ్చినట్టు అతని కొడుకు చిట్టడవిలో చిరుతపులివాత పడినట్టూ చావు కబురు చల్లగా చెప్పాడు ఆ తండ్రి అలోపాలోమని ఏడిచి యీ సోమరి దగ్గరకు వచ్చి "నాయనా! చచ్చిపోయే ముందు ఏమైనా అన్నాడా?"మావాడు అని అడిగాడు "అప్పుడేమంటాడు! ఏమాటా స్పష్టంగా అనలేక 'అప్రశిఖా' అనిమాత్రం అన్నాడు—"అని సోమరి చెప్పాడు

రామావధాని సరాసరి మహాకవి కాళిదాసు దగ్గరకు వెళ్ళి అంతా చెప్పాడు కాళిదాసు ఆ ముగ్గురితోపాటు ఇంకో యిద్దరిని వెంటపెట్టుకుని చిట్టడవికి వెళ్ళి సోమరిని చూసి ఏమోయ్ కత్తి ఎక్కడ పారవేశావ్! అని అడిగాడు 'కత్తేమిటి?' అని దమాయించాడు వాడు 'గాభరా పడకు వీణ్ణి గట్టిగా పట్టుకోండి ఏమి జరిగిందో వినండి చెప్తాను వీడు మీ అబ్బాయి నిద్రలో ఉండగా కాలితో జుట్టు అదిమి పట్టుకుని కత్తితో శిరస్సు తెగ నరికాడు ఏమి అంతేనా? అని సోమరినడిగాడు కాళిదాసు వాడు కోపించి 'మేము ప్రాణస్నేహితులం నేనలాటి పని చేస్తానా? పైగా

చదువుకున్న పండితుణ్ణి—అని అరిచాడు 'నువ్వు చదువుకున్న పండితుడవైతే యీ పని చెయ్యవు కథ నాదాకా రాదు నిజం చెప్పు' అని కాళిదాసు గద్దించాడు 'ఇదంతా కల్పన నేనలా చేశానని ఎవరు చెప్పారు నీకు' అని వాదరిచాడు 'ఎవరు చెప్పారా? నువ్వు చెప్పిన అక్షరాలే చెప్పాయి అని నలుగుర్నీ చూసి వినండయ్యా చెప్తాను ఆ యువకుడు తెలివైనవాడు అక్షరసంకేతముతో యీ సోమరి చేసిన దారుణపు పని చెప్పాడు

అనేన తవ పుత్రస్య
ప్రసుప్తస్య వనాంతరే
శిఖా మాక్రమ్య పాదేన
ఖడ్గేనోప హతం శిరః' అన్నాడు

నాలుగు పాదాల యీ పద్యములో మొదటి అక్షరాలు వరుసగా తీస్తే 'అప్రశిఖ' అని వస్తుంది

'అడవిలో నిద్రపోతున్న మీ కొడుకు యొక్క శిఖను కాలితో తొక్కి ఖడ్గముతో తల తెగనేయబడినది' అని అర్థం వచ్చేట్టు అక్షర సంపుటి చేర్చి అన్నాడు

దీనితో వాడు బెంబేలు పడ్డాడు నలుగురూ నాలుగు అంటించారు ఆ పొదలో పారవేశాను కత్తి—అని ఒప్పుకున్నాడు తరువాత కాళిదాసు కాళికాదేవిని ప్రార్థించి ఆ దేవి దయవల్ల ఆ యువకుణ్ణి బ్రతికించాడు

ఈలాటి మిత్ర ద్రోహు లుంటారు. అలాగున్న వాళ్ళనే 'అప్రశిఖ'గాడి లాగున్నాడురా అని కాస్త వ్యంగ్యంగా అనడం పరిపాటి

ఎలా ఉందంటారీ కథ? ★

సినిమా

చలన చిత్ర చరిత్ర

హాలీవుడ్: నాడూ నేడూ

ఫ్రెడ్ ఓట్ అనే ఒక ఊరూ పేరూలేని నటుడు 1893లో ఓ ప్రధమంగా మూవీ కేమెరా ముందు "తుమ్మాడు" అతని "తుమ్ము" మహత్యమేమో గాని చలన చిత్ర కళ ఒక అంటువ్యాధివలె యావత్ప్రపంచం వ్యాపించింది మేటి అమెరికన్ శాస్త్రవేత్త తామస్ ఎడిసన్ తెరపై స్టిల్ ఫోటోలు కదిలే ఉపాయం కనిపెట్టాడు చలనచిత్ర కళకు అదేగొప్ప శుభారంభం నాటినుంచి నేటి వరకు ప్రపంచం అంతటా కోట్లాది సినిమా ప్రేక్షకులను ఈ కళ నవ్విస్తున్నది, కవ్విస్తున్నది,ఏడిపిస్తున్నది,అరిపిస్తున్నది,ఉద్రేకపరుస్తున్నది, ఉత్తేజితుల్ని చేస్తున్నది, ఆకట్టుకొంటున్నది ఆ విధంగా సినిమాలు ఒక పరిశ్రమగా, ఒక కళగా, ఒక కలల కార్ఖానాగా-సినీ ప్రేక్షకుల జీవితంలో భాగమైనాయి అందాలతార మేరీ పికార్డ్,మేటి కమీడియన్ చాప్లిన్, నిప్పులు కురిపించే గ్రీటాగేర్బో, సాహస కృత్యాలకు పేరొందిన గ్యారీ కూపర్, హుషారు పుట్టించే డగ్లస్ ఫేర్‌బాంక్స్, శృంగార తార మెరిలిన్ మన్రోలను ఎవరు మరచిపోగలరు

1900 వరకు సినీమాలు కొత్తొక వింత గనుక, జనాన్ని ఆకట్టుకొన్నాయి కేమెరాల వైపుకు సూటిగా రైళ్లు పరుగెత్తటం అసంఖ్యాకమైన జనాలు గుంపులు గుంపులుగా పరుగులు తియ్యటం, సేనాలకవాతు, ఉత్తుంగ శిఖరాలనుంచి పడే జలపాతాలు తెరమీద కొత్తగా చూస్తున్నప్పుడు ఎవరికి మాత్రం ఒళ్ళు జలదరించదు? 1903లో ఎడ్విన్ పోర్టర్ అనే ఒక మూవీడైరెక్టర్-కేమెరామన్ చలన చిత్రం ద్వారా కధ చెప్పించాలనుకున్నాడు ఆయన, "ది గ్రేట్ ట్రెయిన్ రాబరీ" అనే కధను తొలిసారిగా తెర కెక్కించాడు పోర్టర్ తనకు వీలైన చోటెల్లా దృశ్యాలను తీసి తగు విధంగా సమకూర్పు చేసి దాన్నొక కధగా తీర్చిదిద్దాడు "ది గ్రేట్ ట్రెయిన్ రాబరీ"చిత్ర నిర్మాణానికైన ఖర్చు 350 డాలర్లు మాత్రమే ఇది అద్భుత విజయం సాధించింది తరువాతి చిత్ర నిర్మాతలు మక్కీకి మక్కీగా ఈయన్ను అనుకరించారు 1908లో డేవిడ్ గ్రిఫిత్ అనే ఒక నాటక రచయిత - నటుడు ఎడిటింగులో మరికొంత అభివృద్ధి సాధించాడు కేవలం ఎడిటింగుకోసే కాకుండా, తెరకోసంచేసే నటనకు వరవడి పెట్టాడు రంగస్థలనటన వేరు, సినీమా నటన వేరు, అని ఈయన గుర్తించాడు నటుల హావభావాలను కేమెరా ద్వారా ఈయన తెరకెక్కించాడు ఇందుకోసం న్యూయార్కు సిటీలో బయోగ్రాఫ్ అనే ఒక చిన్న స్టుడియో నిర్మించాడు తరువాత 20 సంవత్సరాల పాటు


ప్రముఖులు నటించిన చిత్రాలన్నీ దీనిలోనే నిర్మాణమైనాయి

1915లో "బర్త్ ఆఫ్ ఏ నేషన్" తెర కెక్కటంతో అమెరికాలో సినిమాలు కళా ఖండాలుగా పరిగణన పొందాయి గ్రిఫిత్ తన చిరకాల అనుభవాన్ని, ప్రయోగ ఫలితాలను, ప్రజ్ఞా పాటవాన్ని ఈ చిత్ర నిర్మాణంలో వినియోగించాడు దీని ఉన్నత ప్రమాణం, దీనిలోని అత్యద్భుత యుద్ధ దృశ్యాలు, జన సందోహం, నిర్మాణ పటుత్వం - దీన్నొక అద్వితీయ చలన చిత్ర కళాఖండంగా రూపొందించాయి ఈ చిత్రం దేశమంతటా గొప్ప సంచలనం రేపింది ఉద్వేగాలను రెచ్చగొట్టింది పత్రికలు సంపాదకీయాలు వ్రాశాయి కొన్ని నగరాలలో దొమ్మీలుకూడా జరిగాయి

అమెరికన్ ఫిల్మ్ పరిశ్రమకు రెండవ ప్రపంచ యుద్ధం ఎంతో దోహదకారి అయింది యూరపులో దేశం తరువాత దేశం ఈ యుద్ధంలో మునిగిపోవటంతో, ఆ దేశాలలోని స్టుడియోలు మూతపడ్డాయి యుద్ధంలో పోరాడే సైనికులకు, రవంతైనా వినోదం కల్పించటంకోసం అమెరికా నుంచి సినిమాలు తెప్పించుకో వలసి వచ్చింది వెంటనే కొన్ని కంపెనీలు లాస్ ఏంజలెస్ పరిసరాలలో - ముఖ్యంగా హాలీవుడ్‌లో సొంత స్టుడియోలను స్థాపించుకొన్నారు ఆ విధంగా చలన చిత్ర పరిశ్రమకు హాలీవుడ్ ప్రధానకేంద్రం అయింది శరవేగంతో సినిమా పరిశ్రమ ఒక పెద్ద వ్యాపారం అయింది యునైటెడ్ ఆర్టిస్ట్స్ అనే ఫిల్మ్ కంపెనీ స్థాపనతో ఈ రంగంలో వ్యక్తికృషి స్థానే సమిష్టి కృషి ప్రారంభమైంది. ఆనాటి ముగ్గురు అగ్రశ్రేణి నటులు - చార్లీ చాప్లిన్, డగ్లస్‌ఫేర్ బాంక్స్, మేరీ పికర్డ్-డైరెక్టర్ గ్రిఫిత్‌తో కలిసి తమ చిత్రాల పంపిణీకి ఒక సంస్థను స్థాపించారు అప్పటినుంచి ఫిల్మ్ కంపెనీల షేర్లు న్యూయార్కు స్టాక్ ఎక్ఛేంజిలో చోటు చేసుకొన్నాయి

1920లలో "స్టుడియో సిస్టమ్" లోని బంధు ప్రీతి, ఫార్ములా చిత్రాలు, వాటిలో అయ్యే వృధా, దుబారా, నటులను దోపిడీ చేయటం గురించి ఎన్నో పత్రికలు వ్రాశాయి ఇందులో చాలావరకు యదార్ధమే అయినా, ఆ రోజుల్లోనే గొప్ప చిత్రాలు నిర్మాణమైనాయి గొప్ప గొప్ప నటులు పైకివచ్చిందీ ఆకాలంలోనే ఉదాహరణకు, మెట్రో - గోల్డ్విన్ - మేయర్ (ఎం జి ఎం)సంస్థ "ఆకాశంలో ఉన్న తారలకంటె ఎక్కువ తారలు మావద్ద ఉన్నా"రని సగర్వంగా చెప్పుకొనేది ఈ కంపెనీ తారల జాబితాలో గ్రిటా గేర్బో, లిలియన్ గిష్, లాన్‌షానీ, బస్టర్ కీటన్, మేరియన్ డేవిస్, నార్మాషీరర్ వంటి ప్రఖ్యాత నటీనటులున్నారు పారమవుంట్ స్టుడియోలో క్లేరాబౌ, గ్లోరియాశ్వాన్‌సన్, రిచర్డ్‌డిక్స్, హోరన్ లాయడ్, రూడాల్ఫ్ వేలంటినో వంటి ప్రసిద్ధనటీనటులున్నారు ఫాక్స్ స్టుడియోస్, వార్నర్ బ్రదర్స్ కంపెనీలకు కూడా అలానే గొప్పతారలే ఉండేవారు 1920లలో గొప్ప గొప్ప హాస్యనటులు, కౌబోయ్స్ ఆవిర్భవించారు

ఆ విధంగా అమెరికన్ ఫిల్మ్ పరిశ్రమ మూడు పూలు, ఆరు కాయలుగా పెరుగుతున్న సమయంలో దీనికి పోటీలు



ఫిలిం పరిశ్రమ కళగా రూపొంది, సుస్థిరపడటానికి దోహదంచేసిన 'ఇన్‌టోలరెన్స్' చిత్రాన్ని డైరెక్టు చేస్తున్న డి డబ్ల్యు గ్రిఫిత్. 1916లో నిర్మాణమైన చిత్రమిది.

(రేడియో, లగ్జరీ కార్లు, గాల్ఫ్, టెనిస్ క్లబ్బులు) ఎదురైనాయి వీటితోపాటు నాటకాలు చూచేవారి సంఖ్యకూడా పెరుగుతూ వచ్చింది ఒక ఫిల్ము కంపెనీ - వార్నర్ బ్రదర్స్ - దివాళాతీసే స్థితికి వచ్చింది ఈ పతనాన్నుంచి బయట పడటానికని వార్నర్ బ్రదర్స్ సంస్థ-అంతకు ముందు కొన్నేళ్ళుగా బెల్ లేబరేటరీస్ వారు చేస్తూ ఉన్న ప్రయోగానికి పెట్టుబడి పెట్టింది టాకీ చిత్రాలు నిర్మించటానికి చేస్తున్న ప్రయోగం అది 1927 నవంబరులో వార్నర్ బ్రదర్స్ "జాజ్ సింగర్" అనే తొలిటాకీని విడుదల చేసింది (దీనిలో సగం మాత్రమే టాకీ - మిగతా సగం మూకీ) దీనిలో అల్‌జాన్సన్ అనే నటుడు తెరపై తొలిసారిగా "ఫోక్స్, యువార్ నాట్ నతింగ్ యెట్" అన్నాడు అతడు చెప్పింది నిజం "ది జాజ్ సింగర్" విజయవంతం కావటంతో రెండేళ్ళలోనే సినిమా పరిశ్రమలో పెద్ద విప్లవమే వచ్చింది 1930 నాటికి తెరపై నటునికి ప్రాముఖ్యత పెరిగింది, ఇక నటుడు తెరపై కేవలం మాట్లాడని మూగబొమ్మకాదు మాటలతో ప్రేక్షకులను నవ్వించి, కవ్వించి, ఏడ్పించే సమగ్ర నటన చూపే అవకాశం నటులకు లభించింది శబ్దం తెరపైకి ఎక్కటంతో కళ, సాంకేతిక విలువలు వగైరా వాటి కన్నిటికీ ద్వితీయస్థానం లభించింది అప్పటి ప్రేక్షకులకు కావలసింది - మాట్లాడే బొమ్మలు - టాకీలు మిగతా

విషయాలను అట్టే పట్టించుకో లేదు అంతకు ముందు మూడు దశాబ్దాల క్రితం తెరపై కదిలే బొమ్మలకోసం ఎంతగా కుతూహలపడేవారో, టాకీలు వచ్చాక— మాట్లాడే బొమ్మల కోసం ప్రేక్షకులు అంతగా తహతహలాడారు కుక్కలు మొరగటం, టెలిఫోను గంట గలగల మోగటం, రైళ్ళు భగభగమంటూ దూసుక రావటం - ఇవన్నీ ప్రేక్షకులకు ఉత్తేజం కలిగించాయి సినీమాలు చూచేవారి సంఖ్య విపరీతంగా పెరిగింది, 1927లో వారానికి 6 కోట్ల మంది సినీమాలు చూచేవారు. 1929 నాటికి వీరి సంఖ్య 11 కోట్లకు పెరిగింది

లూయిస్ మైల్‌స్టోన్, కింగ్‌వైడర్, ఎర్నెస్ట్ లుబిచ్ వంటి హాలీవుడ్ డైరెక్టర్లు కేమెరాను సౌండ్ ప్రూఫ్ బాక్సుల్లో స్థిరంగా ఉంచే విధంగా గాక, వాటికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలనుకున్నారు మైల్‌స్టోన్ తన ప్రఖ్యాత చిత్రం "ఆల్ క్వయట్ ఆన్ ది వెస్ట్రిన్ ఫ్రంట్"లో యుద్ధ దృశ్యాలు చిత్రీకరించటంలో కేమెరాలకు పగ్గాలు వదిలేశాడు ఫిరంగి మోతలు, చిల్లర ఆయుధాల రొద, యుద్ధరంగంలో చచ్చిపోతున్న వారి హాహాకారాలు కనిపించాయి, వినిపించాయి 1931లో శబ్దాన్ని ప్లేట్లమీద రికార్డు చేయటానికి బదులు ఫిల్ముమీదనే సింక్రనైజ్ చేసే కొత్త పద్ధతికి అమెరికాలో పేటెంటు లభించింది 1932 నాటికల్లా మౌలిక సాంకేతిక సమస్యలన్నిటినీ అధిగమించటం జరిగింది

ఆ దశాబ్ది అంతా సమర్థులైన రచయితలు, నటులు, డైరెక్టర్లు అమెరికన్ సినిమాను కళాత్మకంగా తీర్చి దిద్దటానికి కృషి చేశారు ఈ కృషిలో ముఖ్యంగా చెప్పదగినవారు ఆర్సన్‌వెల్స్ ఈయన నటుడు - రచయిత, అన్నిటినీ మించి గొప్ప సృజనాత్మక దర్శకుడు ఆయన 1941 ఏప్రిల్‌లో నిర్మించిన "సిటిజన్ కేన్" చిత్రం ఫిల్ము ప్రపంచంలో ఒక మలుపు అనే చెప్పాలి టాకీలు వచ్చిన తొలి దశాబ్దిలో ఈ చిత్రం వరాకష్ట' రాబోయే చిత్రాలకు మార్గదర్శివంటిది



1950 నుంచి ప్రాచుర్యం పొందాయి 'వెస్ట్రిన్'గాపిలువబడేచిత్రాలు 'దిమాన్ హు షాట్ లిబర్టీ వాలెన్స్' చిత్రంలో జాన్ వేన్, జేమ్స్ స్టూవర్ట్ పై చిత్రంలో ఉన్నారు.

అయితే, 1940లలో, 1950లలో విడుదలైన అమెరికన్ చిత్రాలన్నీ ఎస్కేపిస్టు ధోరణిలో కేవలం వినోదప్రాయంగానే ఉండిపోయాయి 1939 డిసెంబరులో విడుదలైన "గాన్ విత్ ది విండ్" ఎంత జనాదరణ పొంది, బాక్సాఫీస్ చిత్రమైందో వర్ణించ నలవికాదు అప్పటికీ, ఇప్పటికీ అది బాక్సాఫీస్ చిత్రమే ఆ రెండు దశాబ్దా



అమెరికా దేశానికే గర్వకారణమైన వాల్ట్ డిస్నీ సృష్టించిన కార్టూన్ 'మిక్కీ మౌస్' పేపర్లలోనే గాక తెర పైనా కన్పించి మురిపించింది. డిస్నీలాండ్‌లో వినోదాన్నందించే ఎన్నో విభాగాలు గల 14 అంతస్తుల భవనం మిక్కీ మౌస్ వెనుక చిన్నగా కన్పిస్తోంది!

లలో ప్రేక్షకులు స్కార్లెట్ ఓ హార్రా, అద్భుత సాహసాలు, వివిన్ లావణ్యం, క్లార్క్‌గేబుల్ నాయక లక్షణాలు చూచి ఆశ్చర్య చకితులైనారు క్లార్క్‌గేబుల్ 30-సంవత్సరాలు వెండితెరను ఏలాడు (అలాగే హంఫ్రీబోగార్డ్ కూడా) ఇన్‌గ్రిడ్ బెర్గ్‌మన్, గ్యారీ వి కూపర్‌లు ప్రేక్షకు హృదయాలలో శాశ్వత స్థానం ఏర్పరచుకొన్నారు ఫ్రెడ్ ఆస్టేర్, బ్రింగ్ క్రాన్‌బీ, బాబ్ హూప్, జూడీ గార్లెండ్, బెటి హటన్, డరోతీ లెమూర్ వంటి మహా నటులకు గొప్ప యశస్సు గడించి పెట్టిన అనేక చిత్రాలు ఈ కాలంలో విడుదలైనాయి 1940లలో గ్రెగరీపెక్, వాన్ జాన్సన్, రాబర్ట్ మిట్‌కమ్, జాన్‌వేన్

నటించిన చిత్రాలకు ప్రేక్షకులు తుప్పతెప్పలుగా వచ్చేవారు).

సినిమా తారలపై ప్రేక్షకులలో ప్రబలిన పిచ్చి అభిమానం చాలమంది డైరెక్టర్లను కేవలం నిమిత్తమాత్రుల్ని చేసివేసింది. (సిసిల్ బి. డెమిల్, ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్‌వంటి కొద్దిమంది ఇందుకు అతీతులని చెప్పాలి). అయితే 1950ల చివరలో డైరెక్టర్లు తమ వ్యక్తిత్వాలను, స్వేచ్ఛను కాపాడుకోగలిగారు. 1960 నాటికి- జాన్ హూస్టన్, స్టాన్లీక్రేమర్, జార్జి స్టీవెన్స్. ఫ్రెడ్ జిన్‌మన్ చిత్రాలలో వారి వ్యక్తిత్వాలను ప్రేక్షకులు గుర్తించగలిగారు. వారి శైలి, విలక్షణత, ఇతివృత్తాల ఎంపిక స్పష్టంగా కనపడింది.

అమెరికన్ సినిమాలు, ముఖ్యంగా 1960ల నుంచి వ్యక్తిత్వాలను నిరూపించేవిగా, మరింత అర్థభరితంగా తయారు కావటం ప్రారంభించాయి కోట్లు దాలర్లు ఖర్చయ్యే బ్రహ్మాండమైన చిత్రాలు నిర్మించటంలో ప్రయోగాలు ప్రారంభమైనాయి "మ్యూటినీ ఆన్ ది బౌంటీ", "క్లియోపాత్ర" వంటి భారీ చిత్రాలు ఇందుకు నిదర్శనం అయితే, పలువురు డైరెక్టర్లు సమకాలీన ఇతివృత్తాలపై ఎక్కువగా చిత్రాలు నిర్మించటం ప్రారంభించారు (యుద్ధ వ్యతిరేకత, ఇతర దేశాలలో జోక్యం కలిగించుకొనటంపట్ల విముఖత, వర్ణవిచక్షణ సమస్యలు వంటివి ఇందుకు ఉదాహరణ) యువతం డైరెక్టర్లు - వీరిలో ఎక్కువమంది టెలివిషన్లో శిక్షణ పొందినవారు - నేటి వేగం, వర్తమాన సమస్యలను ప్రతిబింబింపచేసే చిత్రాలను నిర్మిస్తున్నారు హాలీవుడ్ చిత్రాలు పూర్తిగా



దేవదాసు, విప్రనారాయణ, బాటసారి, మహాకవి కాళిదాసు, తెనాలి రామకృష్ణ వీరందరూ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావుచే ప్రాణం పోయబడి తెలుగు తెరపై కన్పించారు ఇప్పుడు, రాజసంతో కన్పించే పై ఛాయాచిత్రంలో కన్పిస్తున్నది అక్కినేని రూపకల్పన చేస్తున్న 'మహాకవి క్షేత్రయ్య'

చిత్రీకరించలేక పోతున్నాయంటే - అందుకు ముఖ్యకారణం హాలీవుడ్ ఆదాయంలో అంశాతం పై చిలుకు విదేశాల నుంచి రావటమే ఈ చిత్రాలలోని పాత్రలు విశ్వజనీనమూ, సెట్టింగులు భౌగోళికమూ అయినవంటే, అది యాదృచ్ఛికం కాదు హాలీవుడ్ డైరెక్టర్లలో ప్రఖ్యాతులైన మైకెలేంజలో యాంటోనియోనీ, జాక్సడెమీ, రోమన్ పోలాన్స్కీ యూరపుకి చెందినవారు

అమెరికాలో సినిమా స్వభావం మారుతున్నది చిత్రనిర్మాతలు జీవిత సత్యాలను వాస్తవికంగా చిత్రించటంలో మరింత స్వేచ్ఛ ప్రదర్శిస్తున్నారు చలనచిత్ర పరిశ్రమ యావత్తూ పునరుజ్జీవనం పొందుతున్నది చిత్ర నిర్మాణంలో యువకులు, అదునాతన భావాలు కలవారు ప్రవేశిస్తున్నారు చిత్ర విజయానికి బాక్సాఫీసు ఒక్కటే కొలతబద్ద అన్నభావం క్రమంగా తెరవెనుకకు తొలగిపోతున్నది

తెలుగు తెరకు



మురళీమోహన్

అతి తక్కువ వ్యవధిలోనే 'కొత్త నటుడి'గా పిలిపించుకోవడం మానేసిన నటుడు మురళీమోహన్. తెలుగు తెరకు తొలి పరిచయం సాహసికుడైన నిర్మాత ఎ. పూర్ణచంద్రరావు, పి. వి. సుబ్బారావుల నూతన తారల ప్రయోగం 'జగమే మాయ' చిత్రం ద్వారా. అయితే జగమే మాయ అపజయం పొందింది. మురళీ మోహన్ తిరిగీ తన పని 'విజయవాడలో వ్యాపారం' చేసుకోసాగాడు. పట్టుదలలేక కాదు. పట్టుపట్టి మద్రాసులో వుండలేకా కాదు. అతని మన స్తత్వం అది. ఈ ఫీల్డులో మనకు స్థానం లేదేమో ననుకొని నింపాదిగా తన పని చేసుకోసాగాడు. అయితే నిర్మాణ మవుతూన్న చిత్రాల సంఖ్యతో పోల్చుకొంటే నటీనటుల కొరత ఎప్పుడూ కన్పించే చిత్ర పరిశ్రమ అలా అనుకోలేదు నటుడు మురళీ మోహన్‌ను 'రా దూరంగా ఉంటావేం' అంది ఈసారి మురళీ మోహన్ 'తిరిగి నన్ను పొమ్మన కుండా చేస్తాను చూస్కో' అన్నంత ధీమాతో వచ్చాదు నిలిచాడు గెలిచాడు మూడు సంవత్సరాలు పూర్తికాలేదు తెర జీవితం ప్రారంభమై - నటించినవి గానీ, నటించబోతున్నవిగానీ చిత్రాల సంఖ్య ఇరవైకి దాటిపోయింది 'అన్నదమ్ముల అనుబంధం' చిత్రం ఫాన్ ఫాలోయింగ్ బాగాతెచ్చింది 'భారతంలో ఒకఅమ్మాయి' నటుడిగా మంచి పేరు తెచ్చింది దర్శకుడు దాసరి ప్రోత్సాహం ఎన్నటికీ మరువలే నన్న యీ నటుడు సినిమాలకు ముందు నాటకాలాడాడు ఆడించాడు విజయవాడలో నటరాజ కళామండలికి సెక్రటరీగా పని చేశాడు యిప్పుడు చలనచిత్ర నటనా శిఖరం చేరేందుకు మెట్టుపైమెట్టు అందు కుంటూ నిబ్బరంగా ముందుకు సాగుతున్నాడీ నటుడు మురళీ మోహన్

నూతన తరం!



కె విజయ

'జగమే మాయ' కాదు అవును మరి' ఆ చిత్రం తెలుగు చిత్ర పరిశ్రమకు చాలామంది తారల నందించింది జగమేమాయ ద్వారా చలనచిత్ర 'రంగ ప్రవేశం' చేసిన కె విజయ అనతికాలంలోనే నటిగా పరిశ్రమలో గుర్తింపు పొందింది పలు చిత్రాలలో నటించేసింది ప్రేక్షకుల దృష్టిలో స్థిరమైన స్థానాన్ని పొందగల 'గొప్ప పాత్ర' ఇంతవరకూ లభించని యీ తార తన కొచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని మంచి నటననే ప్రదర్శించింది విశ్వనాథ్ (అమ్మమనసు) తిలక్ (భూమికోసం) ప్రత్యగాత్మ (దీక్ష) వంటి ఉత్తమ దర్శకులవద్ద పనిచేసిన విజయ అంతగా విజయం సాధించని చిట్టెమ్మ చిలకమ్మ చిత్రంలో నాయకిగా నటించింది తెలుగుతెర నటిగా పెరుగుతూ ఇతర భాషా చిత్రాలలోకూడా నటిస్తోన్నదీ తార (మూడు తమిళచిత్రాలయిపోయాయి. రెండింటిలో నటిస్తోంది. మళయాళంలో కూడా నటించింది.) ఇరవై చిత్రాలు (పూర్తయినవీ, నిర్మాణంలో ఉన్నవీ కలిపి) వయసొచ్చిన ఈతారను చూడగానే ఇంకొంచెం వళ్ళొస్తే బాగుండు ననిపిస్తుంది. అంతేకాదు అడిగిన ప్రశ్నలలో చాలావాటికి 'అయ్యో నేనెంత దాననండీ' అంటూ సమాధానాలివ్వక తప్పుకొన్న ఈ ఇరవై (ఇది వయసు ఇటీవలే 20లో ప్రవేశించింది) సంవత్సరాల తార ఇంకొంచెం కాన్ఫిడెంట్‌గా మాట్లాడ గలగటమూ బాగుంటుంది

—ఎస్వీనారాయణ

విజ్ఞాన నిలయాలుగా విద్యాలయాలు

నేటి విద్యార్థులే - రేపటిపౌరులు

నీతి, నిజాయితీలు, క్రమశిక్షణ, పనిలో ఆసక్తి కల్గి ఉండటమే ఉత్తమ పౌరుని లక్షణ ఆ లక్షణాలు సిద్ధింప చేయటమే విద్యాలయాల కర్తవ్యం.

ఇప్పుడు క్రమశిక్షణ, ప్రశాంత వాతావరణం, విద్యాలయాలలో నెలకొన్నవి పరీక్షలలో అవినీతిని తొలగించడం వలన విద్యార్థులలో విజ్ఞాన ఆసక్తి పెరిగింది!

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం వలన విద్యాబోధన మెరుగయింది

విజ్ఞాన నిలయాలుగా విద్యాలయాలను రూపొందించడం దేశ ప్రగతికి సమాజ శ్రేయస్సుకు తోడ్పడడమే

దేశం సుభిక్షంగా వుండాలనే ప్రదాని ఇరవై సూత్రాల పదకం ప్రవేశపెట్టారు

దేశంలో అన్ని రంగాలలో ప్రగతి సాధిస్తేనే సర్వజనులకు సుఖశాంతులను కల్గించగల విద్యాలయాలు విజ్ఞాన నిలయాలుగా రూపొంది విజ్ఞానవంతులు, ప్రతిభావంతులు తయారయి వివిద రంగాలలో ప్రగతి సాధించగల్గిన నాడే ఇది సాధ్యం

క్రమశిక్షణ, పనియందు ఆసక్తి, దీక్ష కలిగిన ఆదర్శవంతులైన పౌరులను తయారుచేయడమే మనలక్ష్యం

ఈ లక్ష్య సాధనకు విద్యార్థులు, ఉపాద్యాయులు, తల్లిదండ్రులు, మేనేజిమెంట్లు సంయుక్త కృషిచేసి విద్యాలయాలను నిర్వహించటానికి తోడ్పడడమే కర్తవ్యం

విద్యాలయాల సక్రమ నిర్వహణకు పన్నెండు సూత్రాల పదకాన్ని అమలు జరిపి విద్యాప్రగతి సాధిద్దాం

మండలి వెంకట కృష్ణారావు

No 36/DIPR/75-76 ఆంధ్రప్రదేశ్ విద్యా. సాంస్కృతిక శాఖ మంత్రి

Edited and Published by V. Leelavathy Raghavaiah 40/1, Moosasait Street, Madras-600 017 and Printed by D. Hanumantha Rao, at Kranti Press, 12, Francis Joseph Street, Madras-600 001.